


www.aksharamtelugudaily.com

సుఖ **అక్షరం**

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

## అమెరికావెపే మొగ్గు

విదేశీ విద్యకు యూఎస్ బాట పడుతున్న భారత విద్యార్థులు



12లో

మంగళవారం 14 నవంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12+12 సంపుటి : 06 సంచిక : 237 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# బంగాళాఖాతంలో ధరణిని వేస్తారా..?

## కాంగ్రెస్‌పై ధ్వజమెత్తిన సీఎం కేసీఆర్





**నర్సంపేట,/ బూర్గంపాడుహైదరాబాద్, నవంబర్ 13 (అక్షరం న్యూస్)**

ధరిణి తీసి బంగాళాఖాతంలో వేస్తావా? రైతులను వేస్తావా? నీ పాలసీ ఏంది? అంటూ ఎన్నిసార్లు అడిగినా కాంగ్రెస్ నుంచి సమాధానం రావడం లేదని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ధ్వజమెత్తారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడులో భద్రాచలం, పినపాక నియోజకవర్గాల బీఆర్ఎస్ ఆశీర్వాద సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'ప్రస్తుతం జరుగుతున్న రాజకీయాలేంటని నిశితంగా గమనించాలి. ఈ జిల్లాకు చెందిన భట్టి విక్రమార్క ఆయన, రాహుల్ గాంధీ, పీసీసీ అధ్యక్షుడు కంఠోపాఠంగా చెబుతున్నరు. ధరణిని

మిగతా 2లో..

# 80 స్థానాలు పక్కా

- మళ్లీ బీఆర్ఎస్‌దే విజయం
- దక్షిణాదిలో కేసీఆర్ హ్యాట్రిక్
- హస్తం హవా గాలి బుడగే
- మాపై వ్యతిరేకత అసత్యం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కే తారకరామారావు



## 'మహా' పంచాయతీలో

# 44% గులాబీ జోష్

- గ్రామ పంచాయతీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ హవా
- 130 స్థానాల్లో 57చోట్ల గెలుపు బావుటా
- 340 వార్డు సభ్యుల స్థానాలూ బీఆర్ఎస్ ఖాతాలోనే
- తెలంగాణ మాడల్‌కు మహారాష్ట్ర ప్రజలు పట్టం
- పేరున్న నేతలు ప్రచారం చేయకున్నా అక్కున చేర్చుకున్న ప్రజలు

**హైదరాబాద్, నవంబర్ 13 (అక్షరం న్యూస్)**

తెలంగాణ మాడల్ దేశాన్ని విపరీతంగా ఆకర్షిస్తున్నదన్న విషయం మరోమారు తేటతెల్లమైంది. మహారాష్ట్రలోని పలు గ్రామ పంచాయతీలకు జరిగిన ఉప ఎన్నికల్లో గులాబీ జెండాను రెపరెపలాడించి బీఆర్ఎస్ పాలన తమకూ కావాలని నినదించారు. 130 గ్రామ పంచాయతీలకు జరిగిన ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ ఏకంగా 57 చోట్ల (44శాతం) విజయం సాధించి ప్రభంజనం సృష్టించింది. 340 వార్డులను కూడా సొంతం చేసుకుని అధికార శివసేన (ఏక్‌నాథ్‌షిండే)–బీజేపీ ప్రభుత్వానికి కోలుకోలేని షాకిచ్చింది.

తెలంగాణ సీఎం కేసీఆర్ దేశం ముందు ఉంచిన సంక్షేమ

మిగతా 2లో..



# 552.73 కోట్ల విలువైన సొత్తు స్వాధీనం

**హైదరాబాద్, నవంబర్ 13 (అక్షరం న్యూస్)**

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అక్టోబర్ 9 నుంచి నవంబర్ 13 వరకు తెలంగాణవ్యాప్తంగా రూ.552.73 కోట్ల విలువైన సొత్తును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఆదివారం నుంచి సోమవారం వరకు రూ.3.70 కోట్ల విలువైన మద్యం, డబ్బులు, బంగారం, డ్రగ్స్ పట్టుకొన్నారు. ఇప్ప టికీ రూ.188.53 కోట్ల నగదు, రూ.83.16 కోట్ల విలువైన మద్యం, రూ.31.24 కోట్ల విలువైన డ్రగ్స్, రూ.178.96 కోట్ల బంగారు ఆభరణాలు, రూ.69.68 కోట్ల విలువైన ఉచితాలను సీజ్ చేశారు.



# గువ్వలపై మళ్లీ రాళ్లదాడి

## ఆగని కాంగ్రెస్ నేతల ఆగడాలు

## అమ్రాబాద్ మండలం కుమ్మరోనిపల్లిలో 'హస్తం' దౌర్జన్యం

**అచ్చంపేట/అమ్రాబాద్, నవంబర్ 13 :**

కాంగ్రెస్ నేతల ఆగడాలు మితిమీరిపోతున్నాయి. బీఆర్ఎస్ అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజుపై మరోసారి దాడికి తెగబడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రాత్రి ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలోని కుమ్మరోనిపల్లి గ్రామానికి వెళ్లారు. ఎమ్మెల్యే రాకను గ్రామస్థులు ఘనంగా స్వాగతించారు. డ్యాన్స్‌లు, కోలాటలు, నృత్యాలు చేస్తూ ఎమ్మెల్యేపై ఉన్న అభిమానాన్ని చాటుకొన్నారు. దీనిని జీర్ణించుకోలేని కుమ్మరోనిపల్లి కాంగ్రెస్ కార్యకర్త తిరుపతయ్య ఇటుకరాయితో ఎమ్మెల్యే గువ్వలపై దాడి చేశాడు. దీంతో ఆ ఇటుకరాయి ఎమ్మెల్యే చేతిని గాయపరిచి, పక్కనే ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తకు తగిలింది. దాడికి పాల్పడిన తిరుపతయ్యను గ్రామస్థులు పోలీసులకు పట్టించారు. కాగా,

మిగతా 2లో..



## ఒకట్రెండు రోజుల్లో

# అల్పపీడనం

తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన



# రాష్ట్రంలో 72% యువ ఓటర్లే

## శేరిలింగంపల్లిలో అత్యధిక ఓటర్లు.. భద్రాచలంలో అత్యల్పం

**హైదరాబాద్, నవంబర్ 13(అక్షరం న్యూస్)**

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించిన ఓటర్ల తుది జాబితా ప్రకారం రాష్ట్రంలో 49 ఏండ్లలోపు ఓటర్లు 72 శాతం ఉన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో అత్యధికంగా కొత్త ఓటర్లు నమోదయ్యారు. కొత్త ఓటర్లు, ఓటర్ల వయస్సు, నియోజకవర్గాలవారీగా ఓటర్ల సంఖ్య తదితర వివరాలను ఎన్నికల సంఘం విడుదల చేసింది. రాష్ట్రంలో మొత్తం 3,26,02,799 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 1,62,98,418 మంది పురుషులు కాగా, మహిళలు 1,63,01,705 ఉండగా ట్రాన్స్‌జెండర్లు 2,676 మంది ఉన్నారు. ఓటర్లలో 59 ఏండ్లలోపు వారు

మిగతా 2లో..



## అపార్టుమెంటులో ఘోర అగ్నిప్రమాదం.

# తొమ్మిది మంది దుర్మరణం

**హైదరాబాద్, నవంబర్ 13(అక్షరం న్యూస్)**

నాంపల్లిలోని బజారఘాట్ ఏరియాలో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సోమవారం ఉదయం 9.30 గంటలకు ఓ అపార్టుమెంటు గ్రౌండ్ ఫ్లోర్‌లో ఒక్కసారిగా చెలరేగిన మంటలు ఐదు అంతస్తులకు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో తొమ్మిది దుర్మరణం పాలయ్యారు. వారిలో కొందరు ఊపిరాడక ప్రాణాలు కోల్పోగా.. మరికొందరు సజీవ దహనమయ్యారు. మృతుల్లో నలుగురు మహిళలు, ఒక నాలుగు రోజుల పసికందు ఉన్నారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో మరో

మిగతా 2లో..



# బంగాళాఖాతంలో ధరణిని వేస్తారా..?

తీసి బంగాళాఖాతంలో వేస్తమని చెబుతున్నరు. అవసరం లేదని చెబుతున్నరు. మళ్లీ వీఆర్వోలు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు.. మళ్లీ ఎమ్మార్వోలు.. మీ భూములపై పెత్తనం వాళ్ల చేతుల్లోకి పోతుంది' అంటూ హెచ్చరించారు.

ధరణిని తీసివేస్తే డబ్బులు ఎట్ల వస్తయ్..?

'రైతుబంధు డబ్బులు హైదరాబాద్‌లో విడుదల చేస్తే సెల్‌ఫోన్లు మోగుతున్నయ్. ఆ డబ్బులను మీ ఇష్టంగా పెట్టుబడికి వాడుకుంటున్నరు. మంచి పంటలు పండిస్తున్నరు. పంటల డబ్బులు వస్తున్నయ్. ఎవరైనా చనిపోతే బీమాడబ్బులు పైరవీలు లేకుండా వస్తున్నయ్. మరి ధరణిని తీసివేస్తే ఈ డబ్బులు ఎట్ల వస్తయ్ ? మరి డబ్బులు ఎలా వస్తయ్. ధరణి తీసి బంగాళాఖాతంలో వేస్తావా? రైతులను వేస్తావా? నీ పాలసీ ఏంది? ఎన్నిసార్లు అడిగినా సమాధానం రాదు. ధరణిని తీసి బంగాళాఖాతంలో వేస్తే ఏమతది.. ఒక రైతుకు పదెకరాల భూమి ఉంటే మళ్లీ పహాణీ నకళ్లు, అగ్రికల్చర్ ఆఫీసర్లు, రెవెన్యూ ఆఫీసర్ల చుట్టూ తిరగాలి. వాళ్లు నీకెంతున్న భూమి. సరే నీకెంత వస్తుంది రూ.లక్ష వస్తుందంటే.. నాకు రూ.30వేలు ఇవ్వని మళ్లీ చేయి చాపుతాడు. ఇవాళ రైతుల కడుపులో చల్ల కదలకుండా ఏ ఆఫీస్‌కి వెళ్లకుండా దరఖాస్తు పెట్టకుండా.. మీ అకౌంట్లు ధరణి వల్ల ప్రభుత్వం వద్ద ఉంది కాబట్టి డబ్బులు బ్యాంకు అకౌంట్లలో చేరుతున్నయ్. ఒక్క రూపాయి విడుదల చేస్తే.. ఒక్క పైసా తరుగుపోకుండా ఆ రూపాయి మీ బ్యాంకులో చేరుతున్నది' అన్నారు.

కాంగ్రెస్ నాయకులు వ్యవసాయం గురించి ఏం నాలెడ్జ్ ఉన్నదో..

'కాంగ్రెస్ నాయకులు వ్యవసాయం గురించి ఏం నాలెడ్జ్ ఉందో.. రైతుల గురించి ఏం అవగాహన ఉన్నదో తెలియదు కానీ.. తీసివేస్తమని మాట్లాడుతున్నరు. మళ్లీ దళారీల రాజ్యం.. పైరవీకారుల రాజ్యం.. లంచాల రాజ్యం మళ్లీ రావాల్నా? ఆలోచన చేయాలి. ప్రజలు కట్టే పన్నులను పని లేక రైతుబంధు ఇచ్చి దుబారా చేస్తున్నడు అని పీసీసీ మాజీ అధ్యక్షుడు మాట్లాడుతున్నడు. రైతుబంధు ఉండాలనుకుంటే రేగా కాంతారావు, తెల్లం వెంకట్రావ్ ఇద్దరూ బంపర్ మెజారిటీతో గెలవాలి. ఇద్దరిని గెలిపిస్తే రైతుబంధు మార్చి తర్వాత రూ.12వేలు అవుతుంది. ఆ తర్వాత రూ.16వేలు అవుతుంది. రైతుబాగుంటేనే గ్రామాలు చల్లగుంటేనే పది మందికి పని దొరుకుతుంది.. అందరూ బతుకతరు. ఆ ఉద్దేశంతే ధరణిని తీసుకువస్తే దాన్ని తీసి బంగాళాఖాతంలో వేయాల్నా? రైతుబంధు వేస్టా..? ఎవరు వేస్ట్ గాళ్లు? ఎవరిని బంగాళాఖాతంలో వేయాల్నో మీరు నిర్ణయం చేయాలని మాట్లాడుతున్నా'నన్నారు.

బుర్ర ఉన్నదో లేదో తెలియదు..

'ఇంకోటి చాలా తీవ్రమైన మాట కాంగ్రెస్ మాట్లాడుతున్నది. బహిరంగంగా మాట్లాడుతున్నరు. వాళ్లకు దేవుడు ఏం బుర్ర ఇచ్చిండో ఎంత బుర్ర ఉన్నదో తెలియదు కానీ.. కేసీఆర్ 24గంటల కరెంటు వేస్ట్‌గా ఇస్తున్నడని అంటున్నరు. రాహుల్ గాంధీకి ఎద్దు ఎరుకనా.. వ్యవసాయం ఎరుకనా.. ఎన్నడన్న పొలం దున్నిండా పొలం. వ్యవసాయానికి మూడు గంటల కరెంటు సరిపోతుందటా? మూడు గంటలు ఇస్తే ఒక మడి కూడా తడుస్తుందా? మూడు గంటల్లో పారాలంటే 10హెచ్‌పీ మోటర్ పెట్టుకోవాలటా.. రైతు 10హెచ్‌పీ మోటర్ పెట్టుకుంటడా? మనం పెట్టుకునేది మూడు, ఐదుహెచ్‌పీ మోటర్ వాడేది. పది హెచ్‌పీ మోటర్ కాంగ్రెసోడు కొనిస్తడా? మళ్లీ గ్యారంటీగా తప్పిపోయి గెలిస్తే గోల్‌మాల్ చేస్తామని ఓపెన్‌గా చెబుతున్నరు. మరి వాళ్లను గోల్‌మాల్ చేద్దామా? మనం అవుదామా ? ఆలోచన చేయాల్సింది మీరు అని మనవి చేస్తున్నా'నన్నారు.

ఆర్థిక పరిస్థితిని బట్టి పెన్షన్లు పెంచుకుంటున్నాం..

'వాళ్లు ఎన్నడూ ప్రజల క్షేమాన్ని కోరలేదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బట్టి పెన్షన్లు పెంచుకుంటున్నాం. రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్న కొద్దీ ట్యాక్స్ వస్తున్నయ్ సంపద పెరుగుతున్నది. పెరిగిన సంపదను రైతులు, పేదలకు, పెన్షన్లకు పెంచుకుంటూ పోతున్నాం అందురూ బాగుండాలని. ఈ పద్ధతి కాంగ్రెస్ రాజ్యం ఎన్నడూ ఆలోచన చేయాలి. ఎంత పెరిగినా వాళ్లు పంచుకొని తిన్నారు తప్పా.. ప్రజలకు పంచాలని చూడలేదు. రూ.2వేల పెన్షన్ ఇచ్చేది ఇండియాలో ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ. పక్కన ఏపీలోనూ ఇస్తున్నరు. మనం కూడా ఇస్తున్నం. కర్నాటక నుంచి ఉప ముఖ్యమంత్రి వచ్చిండు.

ఆయన ఎంత తెలికళ్లోడంటే కేసీఆర్.. మా గొప్ప తనం తెలుసా? మేం రూ.600 పెన్షన్ ఇస్తున్నాం అంటున్నడు. సన్నాసి మేం రూ.2వేలు ఇస్తున్నమని చెప్పాం. కావాలంటే కర్నాటకు వచ్చి చూడు అంటున్నడు. వ్యవసాయానికి 5గంటల కరెంటు ఇస్తున్నం తెలుసా నీకు అంటున్నడు. 24 గంటల కరెంటు ఇచ్చేకాడ.. ఐదుగంటల కరెంటు ఇస్తున్నం అంటే దేంతో నవ్వాల్నో నాకే అర్థంకావడం లేదు. వాళ్లు ఎన్నడూ పేదల గురించి ఆలోచించలేదు. మంచినీళ్లకు ఎంతో బాధ ఉండేది. కండ్ల ముందు గోదావరి.. నీళ్లకు చావాలి. భద్రాచలం, పినపాక గానీ, గూడాల్లో వర్షాకాలం వచ్చిదంటే మంచంపట్టిన మన్యం అంటూ పేపర్లలో వస్తుండే. మిషన్ భగీరథ వచ్చిన తర్వాతం మంచం పోయింది. ఏం బాధ లేదు' అన్నారు.

మంచినీళ్లు ఎందుకురాలేదు..

'నాకంటే దొడ్డుగా, ఎత్తుగున్నోళ్లు ఎందరు ముఖ్యమంత్రులు కాలేదు ? మరి మంచినీళ్లు ఎందుకు రాలేదు. ఎందుకు రాలేదు ? తెలివి లేకనా? ఆలోచన లేకనా..? ప్రజలను ప్రజల ఖర్మానికి వదిలేసా? ఆలోచన చేయాలి. నదులు లేకుండెనా? కృష్ణా, గోదావరిను కొత్తగా తీసుకువచ్చానా? రెండు నదులు ఇప్పటికే ఉండేకదా? ఉన్నకాడి కొన్ని ప్రాజెక్టులు ఉండే కదా? మరి మంచినీళ్లు ఎందుకు రాలేదు. ప్రజలపై ప్రేమ ఉంటే.. నీళ్లు రావాలంటే వచ్చి తీరాలే. ఐదు సంవత్సరాల్లో ప్రతి ఇంటికి నీళ్లు ఇవ్వకపోతే మళ్లీ ఎన్నికల్లో నిలబడం.. ఓట్లు అడగమని చెప్పాను.. ఐదేళ్లలో తెచ్చి చూపించాం. కమిట్‌మెంట్‌తో చేస్తే వచ్చాయ్. రావాలనుకున్నాం.. వెంటపడ్డాం. వచ్చాయి. మీదగ్గరి నుంచి 16 మండలాలకు దుమ్మగూడెం నుంచి.. ఇవన్నీ మీకు తెలుసు. రెండు నదులు ఉండంగ కూడా పంటలను ఎండవెట్టి.. పండవెట్టి మనల్ని కరువుకు గురి చేశారు. రాత్రిళ్లు కరెంటు పెట్టబోయి పాములు, తేళ్లు కరిచి చట్టిపోయేట్టు చేశారు' అంటూ ధ్వజమెత్తారు.

సుదర్శన్‌రెడ్డి గెలవాలా..? వైఎస్ షర్మిల డబ్బు కట్టలు గెలవాలా..? నర్సంపేట ఆలోచించు..! : సీఎం కేసీఆర్

మిషన్ భగరీథ పథకం గెలవాలా..? సుదర్శన్‌రెడ్డి గెలవాలా? వైఎస్ షర్మిల డబ్బు కట్టలు గెలవాలా? నర్సంపేట ఆలోచించాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. నర్సంపేటలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'చాలా పెద్ద ప్రమాదం రాబోతున్నది. వ్యవసాయం, రైతులు బాగుండాలని శపథం తీసుకున్నాం. ప్రతిజ్ఞ తీసుకున్నాం. పట్టుబట్టాం. రైతుబంధు భూమండలం మీద ఎక్కడ లేదు. రైతుబంధును పుట్టించిందే కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వం ఇది మీ అందరికీ తెలుసు. భారతదేశం తెలంగాణలో నీటి తీరువా లేదు. పాత నీటి తీరువా బకాయిలు రద్దు చేశాం. 24 గంటల ఫ్రీ కరెంటు ఇస్తున్నాం. రైతుబంధు ఇస్తున్నాం. రైతుబీమా అమలు చేస్తున్నాం. రైతులు పండించిన పంటలను ప్రభుత్వమే రాష్ట్రవ్యాప్తంగా 7500 కొనుగోలు కేంద్రాలను పెట్టి ప్రభుత్వమే కొనుగోలు చేస్తున్నది. రైతుల అప్పులు పోవాలని, బాధలను పోవాలని ఇవన్నీ చేస్తున్నాం. కాంగ్రెస్ నేతలు రైతుబంధు దుబారా అంటున్నారు. మేం రూ.10వేల నుంచి రూ.16వేలకు తీసుకుపోతాం అంటున్నం. మరి ఎవరు గెలవాలి.. ఎవరి వైఖరి ఏంటీ అని ఆలోచన చేయాలి. ఖచ్చితంగా నిర్ణయం తీసుకొని ఓటు వేయాలి' అని పిలుపునిచ్చారు.

రెండు సీసాలు తాగి ఓట్లు గుద్దుదామా..?

'కృష్ణా, గోదావరి నదులు ఉన్నా నీళ్లు ఇవ్వ చేతకాలేదు. ఇదే కాంగ్రెస్ 50 పరిపాలన చేయలేదు. ఎందుకివ్వ లేదు. చేనేత కార్మికులను ఎందుకు ఆదుకోలేదు. రైతులకు మద్దతు ఇవ్వలేదే ఆలోచన చేయాలి. ఏ పార్టీ వైఖరి, నడక ఏంది? ఎవరు ఎవరి గురించి ఏం ఆలోచిస్తారో ఆలోచించి ఓటువేయాలి. ఐదేళ్లకోసారి ఒకసారి వచ్చి.. ఇన్ని సీసాలు తెచ్చి.. ఇగరాబిడ్డ ఇగరా.. రెండు సిసాలు తాగు.. ఓటు గుద్దు. వాళ్లకా ఓట్లు వేసిది? సుదర్శన్‌రెడ్డి హైదరాబాద్‌కు రానేరాడు. వస్తే కూడా ఆయన కారు ఆగనే ఆగది. తెల్లారే సరికి నర్సంపేటలో వచ్చిపడుతడు. పొద్దాక మీ మధ్య ఉండి.. నర్సంపేట నియోజకవర్గాన్ని ఎట్లన్న చేసి బాగు చేసుకోవాలనే సుదర్శన్‌రెడ్డి రావాలన్నా? టూరిస్టుల్లా ఐదేళ్లకోసారి వచ్చేవాళ్లు కావాల్నా? ప్రతి జిల్లాకో మెడికల్ కాలేజీ పెట్టినం. సుదర్శన్‌రెడ్డి వచ్చి అన్న ప్రైవేటువే గర్నమెంట్‌వో వరంగల్‌లో ఉన్నయ్.. వరంగల్ కోటాలో ఉన్న మెడికల్ కాలేజీని నర్సంపేటలో పెట్టాలని మంజూరు చేసేదాక పట్టివట్టి కూసున్నడు' అన్నారు.

డబ్బులు పంచి మిమ్మల్ని ఓడిస్తామంటే ఓడిపోదామా?

'సుదర్శన్‌రెడ్డి స్థానంలో మరో ఎమ్మెల్యే ఉంటే నర్సంపేటకు మెడికల్ కాలేజీ వచ్చేదా? గోదావరి నీళ్లు వచ్చినా.. కాళేశ్వరం నీళ్లతో 270 చెరువులను నింపుకుంటున్నం. గతంలో ఈ ప్రాంతమంతై కొట్లాటలు.. హత్యలు, కల్లోలాలు ఉండే. పదేళ్ల నుంచి నర్సంపేట ప్రశాంతంగా ఉన్నది. సుదర్శన్‌రెడ్డి నాయకత్వంలో పేదల కోసం మంచి పనులు జరుగుతున్నయ్. ఈ రోజు ఇంత పెద్ద ఎత్తున సభకు వచ్చుడు కాదు. ఇదే పద్ధతిలో 30వ తారీఖున ఖచ్చితంగా బీఆర్ఎస్ పార్టీకి వేయాలి. తెలంగాణలో కొనసాగుతున్న అభివృద్ధి కొనసాగాలంటే.. మళ్లీ పెడదారిన పట్టదంటే.. పేదల సంక్షేమం ఆగవద్దంటే బీఆర్ఎస్ రావాలి. ఎవడో యాల్లకు వచ్చి ఏం అది చేస్తాం.. ఇది చేస్తాం అంటున్నరు. నర్సంపేటకో ప్రత్యేక ఉన్నది. సమైక్యవాదులు, వాళ్ల చెంచాలు రాజ్యం చేస్తామంటే ఇక్కడ నిరసన తెలిపారు. నిరసన తెలిపారని వైఎస్ షర్మిల అనేటామె పగబట్టిందట? డబ్బు కట్టలు పంపిస్తదట? మరి వైఎస్ షర్మిల డబ్బు కట్టలు గెలువాలా? మరి మిషన్ భగీరథ మంచినీళ్లు గెలవాల్నా.. 24 గంటల కరెంటు గెలవాలా?.. ఎవరు గెలవాలి ఆలోచన చేయాలి. పరాయి రాష్ట్రం వాళ్లు వచ్చి డబ్బు సంచులు పంచి మిమ్మల్ని ఓడిస్తమంటే మనం ఓడిపోదామా? దయచేసి నర్సంపేట ఆలోచించాలి' అన్నారు.

సుదర్శన్‌రెడ్డిని గెలిపిస్తేనే లాభం

'మీరు ఇవాళ సుదర్శన్‌రెడ్డిని గెలిపించి మంచి పని చేశారు. ఆరు నూరైనా పోయినసారికంటే ఎక్కువ సీట్లతో మళ్లీ బీఆర్ఎస్ గెలుస్తుంది. ఇదే అభివృద్ధి కొనసాగాలంటే సుదర్శన్‌రెడ్డిని గెలిపిస్తేనే లాభం జరుగుతుంది. సుదర్శన్‌రెడ్డి కావాలని కోరిన పనులన్నీ ఇబ్బందికరం ఏమీ కాదు. పాకాల కాలువలు, రంగయ్యచెరువు కాలువలను బాగు చేయాలనున్న గ్యారంటీగా చేద్దాం. నర్సంపేట చుట్టూ రింగ్‌రోడ్డు కావాలంటున్నడు తప్పకుండా చేద్దాం. మీ తరఫున మీ అందరి మంచికోసం కోరాడు. సుదర్శన్ రెడ్డిని గెలిస్తే ఎన్నికల తర్వాత నర్సంపేటకు వచ్చి ఒక రోజంతా మీ మధ్యనే ఉంటాను. మాకు కావాల్సిన పనులన్నీ చేసిపెడుతాను. ఎన్నికల్లో సుదర్శన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి' అని పిలుపునిచ్చారు.

# 80 స్థానాలు పక్కా

**హైదరాబాద్, నవంబర్ 13 (అక్షరం న్యూస్)**

ఎవరెన్ని కుట్రలు చేసినా, విషప్రచారం చేసినా రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే విజయమని, సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధిస్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం ఓ టీవీ చానల్ డిబేట్‌లో పాల్గొన్నారు. ఎన్నికలకు సంబంధించి పలు అంశాలపై ఆయన మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పక్కాగా 80 స్థానాలు గెలుచుకుంటుందని, మరింత కష్టపడితే గతంలో సాధించిన 88 స్థానాలను కూడా కైవసం చేసుకుంటుందని తెలిపారు.

సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధించి దక్షిణాది రాష్ట్రాల్లో చరిత్ర సృష్టిస్తారని ధీమా వ్యక్తం చేశారు. దేశంలో సకల దరిద్రాలకు కాంగ్రెస్ పార్టీనే కారణమని మండిపడ్డారు. కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వలేదని, తెలంగాణ ప్రజలు అలుపెరగని పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నారని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ హవా అనేది లేదని తేల్చిచెప్పారు. కాంగ్రెస్, బీజేపీ కేవలం రెండు స్థానాల కోసమే పోటీపడుతున్నాయని అన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ పాతరోజులే వస్తాయని, రైతులకు క్రాప్ హాలిడేలు, పరిశ్రమలకు పవర్ హాలిడేలు తప్పవని హెచ్చరించారు. కర్ణాటకలోని ప్రస్తుత పరిస్థితులే అందుకు నిదర్శనమని ఉదహరించారు. కరెంటు ఇవ్వలేకపోతున్నామని, అభివృద్ధికి నిధులు లేవని ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి డీకే శివకుమారే స్వయంగా ప్రకటిస్తున్నారని వెల్లడించారు. తెలంగాణ ప్రజానీకానికి బీఆర్ఎస్‌పై, సీఎం కేసీఆర్‌పై సంపూర్ణ విశ్వాసం ఉన్నదని తెలిపారు.

కేసీఆర్ గొప్ప అడ్మినిస్ట్రేటర్

కేసీఆర్ చాలా గొప్ప అడ్మినిస్ట్రేటర్ అని కేటీఆర్ వివరించారు. మొదటి టర్మ్‌లో ఎలా పాలన కొనసాగించారో? రెండో టర్మ్‌లోనూ అదేవిధంగా పాలన కొనసాగించారని తెలిపారు. ఎమ్మెల్యేలకు పరిమితికి మించి స్వేచ్ఛను ఇచ్చారని వెల్లడించారు. కేసీఆర్‌తో సరితూగే నాయకుడు లేరని, ఆయన కంటే మెరుగైన పాలన అందించే నాయకుడు ప్రస్తుత రాజకీయాల్లో లేరని, రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం లేదని స్పష్టం చేశారు.

బీఆర్ఎస్‌పై వ్యతిరేకత పెంచుతున్నది రాజకీయ వ్యూహకర్తలే

రాష్ట్రంలో బీఆర్ఎస్ బలంగా ఉన్నదని కేటీఆర్ తెలిపారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనపై ప్రజలు సంతోషంగా ఉన్నారని, గులాబీ పార్టీవైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్‌పై వ్యతిరేకత ఉన్నదంటూ వస్తున్న ప్రచారం పూర్తిగా అసత్యమని, ఏ ప్రాతిపదిక లేకుండానే కొందరు వ్యతిరేక ప్రచారం చేస్తున్నారని వెల్లడించారు. కాంగ్రెస్ ఎన్నికల వ్యూహకర్తలే బీఆర్ఎస్‌పై కృత్రిమ వ్యతిరేకతను సృష్టిస్తున్నారని, కావాలనే పదిమందిని పోగుచేసి బీఆర్ఎస్ అభ్యర్థులను అడ్డుకుంటూ ఆ వీడియోలను ట్రోల్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. పేపర్ లీకేజీ సంఘటనలను కూడా రాజకీయం చేశారని మండిపడ్డారు. పార్టీలో అలకలు, అసంతృప్తులు సహజమేనని, అయినప్పటికీ ఓట్లు బీఆర్ఎస్‌కు గుద్దుడు గుద్దుడేనని అన్నారు.

కాంగ్రెస్ అహంకారం వల్లే విలీనం చేయలేదు

కాంగ్రెస్ అహంకారం వల్లే బీఆర్ఎస్‌ను ఆ పార్టీలో విలీనం చేయలేదని కేటీఆర్ వెల్లడించారు. తెలంగాణ ఏర్పాటు అనంతరం బీఆర్ఎస్‌ను కాంగ్రెస్‌లో విలీనం చేయాలని ఆ రోజు అనుకున్నామని, అయితే కాంగ్రెస్ అధినేతల తీరుతోనే విలీనం చేయలేదని వివరించారు. దశాబ్దాలుగా తెలంగాణ కోసం ఉద్యమంలో పాల్గొని పోరాడిన, పనిచేసిన నాయకులు, ఉద్యమకారులు, భవిష్యత్తుకు ఎలాంటి భరోసా ఇస్తారో చెప్పాలని అనాడు కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీని, రాహుల్‌గాంధీని, దిగ్విజయ్‌సింగ్‌ను కేసీఆర్ అడిగారని తెలిపారు. అయితే కాంగ్రెస్ అగ్రనాయకత్వం ఉద్యమకారులకు, నాయకత్వానికి మాత్రం ఎలాంటి భరోసా ఇవ్వలేదని, భేషరతుగా బీఆర్ఎస్‌ను విలీనం చేయాలని పట్టుబట్టారని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలోనే పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేయలేదని వివరించారు.

గద్దర్ పాటలకు అభిమాని కేసీఆర్

బీఆర్ఎస్ పరిపాలనలో అన్ని రంగాలు అభివృద్ధి చెందాయని, పొరపాట్లను సరిదిద్దుకొంటూ ముందుకు సాగుతామని కేటీఆర్ తెలిపారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, ఉన్నంతలో నేర్చుకుంటూ, మంచి చేస్తున్నామని వెల్లడించారు. ఎన్నికల్లో చివరి వరకు తెగించి కొట్లాడాలని అన్నారు. ప్రగతిభవన్ గేటు వద్ద 3 గంటలు వేచిచూసినా గద్దర్‌ను సీఎం కేసీఆర్ కలవలేదన్నది అసత్యమని కేటీఆర్ కొట్టిపడేశారు. గద్దర్ పాటలకు కేసీఆర్ అభిమాని అని వివరించారు. ఆయన చనిపోయాక అంత్యక్రియలను సీఎం కేసీఆర్ అధికారికంగా నిర్వహించారని పేర్కొన్నారు.

కేసీఆర్‌ను మించిన ప్రజాస్వామ్యవాది లేరు

సీఎం కేసీఆర్‌ను మించిన ప్రజాస్వామ్యవాది లేరని మంత్రి కేటీఆర్ వివరించారు. రాష్ట్రంలో అనేక యూట్యూబ్ చానళ్లు, పత్రికలు నిత్యం కేసీఆర్‌ను తిడుతూ రాస్తున్నాయని, దుష్ప్రచారం చేస్తున్నాయని తెలిపారు. అయినప్పటికీ అన్నింటినీ భరిస్తూ గంభీరంగానే ఉంటున్నారని, మరో రాష్ట్రంలో సీఎంలైతే జైళ్లలో వేస్తున్నారని వెల్లడించారు. ప్రధాని మోదీ, దేశంలో ఇతర ఏ సీఎంతో పోల్చినా కేసీఆర్‌ను మించిన ప్రజాస్వామ్యవాది లేరని వివరించారు. కోపమైనా, ప్రేమనైనా బాహాటంగానే ప్రకటిస్తారని తెలిపారు. 2009లో పీఆర్పీతో పొత్తుపెట్టుకోవాలని కేసీఆర్ నిర్ణయించారని, కానీ పార్టీ నేతలంతా చెప్తే తనకు నచ్చకపోయినా టీడీపీ ఏర్పాటు చేసిన మహాకూటమిలో చేరారని గుర్తుచేశారు.

'మహా' పంచాయతీలో

# 44% గులాబీ జోష్

అజెండాకు ఎంతగా ప్రజాదరణ దక్కుతున్నదీ ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ దెబ్బతో మహారాష్ట్రలో బీఆర్ఎస్ శకం మొదలైనట్టేనని ఆ రాష్ట్ర రాజకీయ పండితులు చెబుతున్నారు. ఈ ఫలితాలను ఉటంకిస్తూ 'సర్కార్ నామా' అనే మరాఠా పత్రిక.. 'మహారాష్ట్రలో గులాబీ తుఫాన్ మొదలైంది' అని రాసింది. ఇక్కడ ఇంకో ముఖ్య విషయాన్ని కూడా చెప్పుకోవాలి. ఈ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుచుకున్న చాలా వరకు సర్పంచ్ స్థానాలు తెలంగాణ సరిహద్దుకు ఆమడ దూరంలో ఉండడం మరో విశేషం. దీనిని బట్టి తెలంగాణ మాడల్‌ను అక్కడి ప్రజలు ఎంతగా కోరుకుంటున్నదీ స్పష్టమైంది. అందుకు ఈ ఎన్నికలను నాంది పలికాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

బీఆర్ఎస్ ఎందుకంటే?

రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్తున్న సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి పథకాలతో దేశం దృష్టిని ఆకర్షించింది. రైతు బాగుంటేనే రాష్ట్రం, తద్వారా దేశం బాగుంటుందని నమ్మే సీఎం కేసీఆర్ వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్నారు. సకాలంలో ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచుతున్నారు. దీనికితోడు కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్ వంటి పథకాలు ఆడబిడ్డలకు అండగా నిలుస్తున్నాయి.

రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ ఏదో రూపంలో సంక్షేమ పథకాలు అందుతూనే ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్నో పథకాలను కేంద్రంలోని అధికార బీజేపీ కాపీకొట్టి పేర్ల మార్పుతో ప్రకటించిన విషయాన్ని స్వయంగా దేశ ప్రజలే గుర్తించారు. సంక్షేమంతోపాటు విద్య, వైద్యం, టెక్నాలజీ రంగాల్లోనూ అగ్రగామిగా నిలుపుతున్న సీఎం కేసీఆర్‌పై మహారాష్ట్ర ప్రజలకు గురి కుదిరింది. అందుకు ప్రత్యక్ష నిదర్శనమే ఈ ఫలితాలు.

'మహా' ఫలితాలు ఇలా

సోలాపూర్ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నేత భాగీరథ్ బాలే నేతృత్వంలో భండారా జిల్లాలో మొత్తం 27 గ్రామ పంచాయతీల్లో అభ్యర్థులు బరిలోకి దిగారు. వీరిలో ఏకంగా 17 మంది సర్పంచ్‌లుగా ఎన్నికయ్యారు. 90 మంది వార్డు సభ్యులుగా విజయం సాధించారు. నాగ్‌పూర్ జిల్లాలో సీనియర్ నేత చరణ్ వాగ్మారే నేతృత్వంలో తుమసర్ తాలుకాలో 55 చోట్ల బీఆర్ఎస్ అభ్యర్థులు పోటీ చేయగా 25 సర్పంచ్ పదవులు దక్కాయి. 185 మంది వార్డు సభ్యులుగా గెలుపొందారు.

నాగ్‌పూర్ జిల్లాలో డొర్నిముకణే ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ సర్పంచ్ పదవి కైవసం చేసుకోగా, నలుగురు వార్డు సభ్యులుగా విజయం సాధించారు. అష్టి గ్రామ పంచాయతీలో ఇద్దరు వార్డు మెంబర్లుగా గెలుపొందారు. నాందేడ్ జిల్లా దేగ్లూర్-బిలోలి సమన్వయకర్త రమేశ్ గూళేకర్ నేతృత్వంలో గోగులగోవింద్ తండా గ్రామపంచాయతీని బీఆర్ఎస్ క్లీన్‌స్వీప్ చేసింది. సర్పంచ్ పదవికి అమోల్‌హాన్‌తోపాటు ఏడుగురు వార్డు సభ్యులుగా గెలిచారు.

కొంకణ విభాగ సమన్వయకర్త ప్రొఫెసర్ విజయ్ మోహితె ఆధ్వర్యంలో రాయ్‌గఢ్ జిల్లా శ్రీవర్ధన్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ పదవితో పాటు 11 మంది వార్డు మెంబర్లుగా గెలిచారు. ఫేణ్‌లో నలుగురు వార్డు సభ్యులుగా ఎన్నికయ్యారు. ఫాల్ఘర్ జిల్లాలో ఛరోటి, దబోన్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు చెందిన ఇద్దరు సర్పంచ్‌లు ఏకగ్రీవంగా విజయం సాధించారు. 9 మంది వార్డు మెంబర్లుగా విజయం సాధించారు. జల్గావ్ జిల్లాలో 8 సర్పంచ్ పదవులు, అహ్మద్‌నగర్ జిల్లాలో రెండు పదవులు బీఆర్ఎస్ కైవసం చేసుకున్నది.

కర్ణాటక మాడల్‌ను ఛీకొడుతున్న ప్రజలు

మహారాష్ట్ర ప్రజలు తెలంగాణ మాడల్‌కు ఓటేస్తే.. కాంగ్రెస్ మాత్రం కర్ణాటక మాడల్ అంటూ తెలంగాణ ప్రజలను మరోమారు అంధకారంలోకి తోసేందుకు ప్రయత్నిస్తున్నది. అక్కడ మాయమాటలతో అధికారంలోకి వచ్చి ఆపై హామీలు అమలు చేయలేక చేతులెత్తేసిన హస్తం పార్టీ ఇక్కడ మాత్రం కర్ణాటక మాడల్ అంటూ ఊదరగొడుతున్నది. ఆ రాష్ట్రంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేక, ప్రజలకు సమాధానం చెప్పలేక ముఖం చాటేస్తున్న నేతలు తెలంగాణ ప్రజలకు మాత్రం అలవిగాని హామీలిస్తున్నారు. అవి విని ప్రజలు నవ్వుకుంటున్నారు. తెలంగాణ మాడల్‌కు ఇతర రాష్ట్రాలు సైతం జై కొడుతుంటే కర్ణాటక మాడల్ తమకెందుకని ప్రశ్నిస్తున్నారు. తాము బరాబర్ బీఆర్ఎస్‌తోనే ఉంటామని ముఖం మీదే చెబుతున్నారు. ముందు కర్ణాటకను చక్కబెట్టుకోవాలంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మహారాష్ట్రకు కేసీఆర్ తెలుసా?

వాస్తవానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అంటే మహారాష్ట్ర ప్రజలకు పూర్తిగా తెలియకపోవచ్చు. కానీ, ఆయన మాడల్ గురించి మాత్రం అక్కడి ప్రజలకు పూర్తిగా తెలిసింది. దాని ఫలితమే ఈ ఫలితాలని మహారాష్ట్ర బీఆర్ఎస్ సీనియర్ నేత శంకరన్న దోంగ్డే పేర్కొన్నారు. ఈ ఉప ఎన్నికల ప్రచారానికి కేసీఆర్ కానీ, మంత్రులు కానీ, పేరున్న నాయకుడు కానీ రాకపోయినా 57 గ్రామాల్లో గులాబీ జెండా ఎగరడం మాటలు కాదని, తెలంగాణ మాడలే ఇందుకు కారణమని ఆయన వివరించారు.

తెలంగాణ మాడల్ మాకు ఆశాకిరణం

తెలంగాణ మాడల్ గురించి మహారాష్ట్ర అంతటా చర్చించుకుంటున్నారు. మాకూ ఆ మాడల్ కావాలని కోరుకుంటున్నారు. అందుకు ఈ ఫలితాలే నిదర్శనం. మరాఠ్వాడా, విదర్భ సహా మహారాష్ట్రలో రోజుకు సగటున ముగ్గురు రైతులు బలవన్మరణం పాలవుతున్నారని అనేక నివేదికలు చెప్తున్నాయి. రైతుబంధు, రైతుబీమా, రైతులకు నాణ్యమైన 24 గంటల ఉచిత విద్యుత్, సకాలంలో ఎరువులు, విత్తనాలు అందుబాటులోకి ఉంచడం, పండిన ప్రతీ గింజనూ ప్రభుత్వమే కొనడం వంటివి రైతులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్ వంటి పథకాలపై మహారాష్ట్ర మహిళలు ఆసక్తి చూపుతున్నారు. మహారాష్ట్ర బతుకులను కేసీఆర్ మాత్రమే మార్చగలరు. బీఆర్ఎస్ పార్టీ మాకు ఆశాకిరణం.

# గువ్వలపై మళ్లీ రాళ్లదాడి

ఎమ్మెల్యే గువ్వలను కాంగ్రెస్ ముఠా హతమార్చడమే లక్ష్యంగా అడుగడుగునా రెక్కీ నిర్వహిస్తూ దాడులకు పాల్పడుతున్నదని బీఆర్ఎస్ వర్గాలు ఆందోళనను వ్యక్తం చేస్తున్నాయి. ఇటీవల అచ్చంపేటలో స్వయంగా కాంగ్రెస్ నేత వంశీకృష్ణ రాయితో దాడి చేసిన ఘటనలో ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు పెద్ద ప్రమాదం తప్పి, గాయాలతో బయటపడ్డారు. ఈ ఘటన మరువకముందే మరోసారి ఎమ్మెల్యేపై దాడి చేయడం ఆ పార్టీ నేతల అసలు స్వరూపాన్ని అర్థం చేసుకోవచ్చు.

కాంగ్రెస్ పార్టీ నేతల దాడులను ప్రజలు గమనిస్తున్నారు

కాంగ్రెస్ పార్టీ దాడులతో ప్రజల్లో భయాందోళన సృష్టించి ఓట్లు వేయించుకోవాలని ప్రయత్నిస్తున్నదని, ప్రజలు వీటిని గమనిస్తున్నారని, తనకు ప్రజల ఆశీర్వాదం ఉన్నంత వరకు తనను ఎవరూ ఏమీ చేయలేరని ఎమ్మెల్యే గువ్వల ఉద్వేగ ప్రసంగం చేశారు. ప్రజల మనసును గెలిచి తాను రెండుసార్లు ఎమ్మెల్యేనయ్యానని.. మరోసారి ప్రజల ఆశీర్వాదంతో ముచ్చటగా మూడోసారి విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ శ్రేణులు ప్రతిదాడులు చేయొద్దని, సంయమనం పాటించాలని.. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ప్రత్యర్థులకు బుద్ధి చెప్పేలా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ దాడుల సంస్కృతిని అచ్చంపేట ప్రజలు అర్థం చేసుకొని ఆ పార్టీ నేతలకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. అచ్చంపేట ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఇలాంటి దాడులకు భయపడేది లేదని, అచ్చంపేట ప్రజల కోసం తాను చావడానికైనా సిద్ధమేనని గువ్వల పేర్కొన్నారు

# అమెరికావెపే మొగ్గు

**హైదరాబాద్, నవంబర్ 13(అక్షరం న్యూస్)**

ఉన్నత చదువుల నిమిత్తం అమెరికాకు వెళ్తున్న భారతీయుల సంఖ్య ఏటా పెరుగుతున్నది. 2022-23లో మొత్తం 2,68,923 మంది భారతీయ విద్యార్థులు అమెరికాలో అడుగుపెట్టారని, కిందటి ఏడాదితో పోల్చుకుంటే విద్యార్థుల సంఖ్య 35 శాతం పెరిగిందని 'ఓపెన్ డోర్స్' నివేదిక వెల్లడించింది. ప్రస్తుతం అమెరికాలోని విద్యా సంస్థల్లో దాదాపు 10లక్షల మందికిపైగా అంతర్జాతీయ విద్యార్థులు వివిధ కోర్సులు చదువుతున్నారు.

ఇందులో భారతీయ విద్యార్థుల సంఖ్య దాదాపు 25శాతానికి చేరుకుంది. అమెరికాలో విద్యా అవకాశాలు, సమగ్రమైన, కచ్చితమైన, తాజా సమాచారం కోసం ఆ దేశ విదేశాంగ శాఖ 6 ఉచిత సలహా కేంద్రాల్ని భారత్‌లో ఏర్పాటుచేసింది. ఇందులో రెండు కేంద్రాలు హైదరాబాద్‌లో ఉండటం గమనార్హం. 'ఓపెన్ డోర్స్ రిపోర్ట్ డాటా' ప్రకారం, ఈ సారి గ్రాడ్యుయేట్ స్టూడెంట్స్‌లో 1.65 లక్షల మందితో 62.6 శాతం పెరుగుదల నమోదైంది. గత ఏడాదితో పోల్చుకుంటే సుమారు 64 వేలమంది అధికంగా అమెరికాకు వెళ్లారు. అలాగే, అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల్లో 16 శాతం పెరుగుదల నమోదైంది. ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ (ఓపీటీ)కు అవకాశం కల్పించే కోర్సుల్లో భారత్ నుంచి 69 వేల మంది అడ్మిషన్లు పొందారు.

# ఒకట్రెండు రోజుల్లో అల్పపీడనం

హైదరాబాద్, నవంబర్ 13 (అక్షరం న్యూస్): ఒకట్రెండు రోజుల్లో ఆగ్నేయ బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనున్నట్టు భారత వాతావరణ శాఖ తెలిపింది. దీంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పలు చోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వెల్లడించింది.కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు కురవొచ్చని తెలిపింది.

## అపార్టుమెంటులో ఘోర అగ్నిప్రమాదం.

8 మంది తీవ్రంగా గాయపడ్డారు. వారిని చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అపార్టుమెంటు ముందు పార్క్ చేసి ఉన్న ఒక కారు, ఆరు ద్విచక్రవాహనాలు కూడా ఈ ప్రమాదంలో దగ్ధమయ్యాయి. ప్రమాదం జరగగానే స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. ఫైర్ సిబ్బంది నాలుగు ఫైరింజన్‌ల సాయంతో మంటలను ఆర్పేశారు. అపార్టుమెంటులో చిక్కుకున్న 21 మందిని రెస్క్యూ సిబ్బంది సురక్షితంగా బయటికి తీసుకొచ్చారు.అపార్టుమెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఓ గ్యారేజీ ఉన్నదని, ఆ గ్యారేజీలో కారును రిపేర్ చేస్తుండగా మంటలు చెలరేగాయని మధ్యమండల డీసీపీ వేంకటేశ్వర్‌రావు తెలిపారు. గ్యారేజీ సమీపంలో డీజిల్, కెమికల్ డ్రమ్ములకు మంటలు అంటుకుని అపార్టుమెంటు పైఅంతస్థులకు వ్యాపించాయని చెప్పారు. అపార్టుమెంటు మూడు, నాలుగో ఫ్లోర్‌లలో అద్దెకు ఉండే కుటుంబాలు మంటల్లో చిక్కుకున్నాయన్నారు.కాగా, అపార్టుమెంటు ఓనర్ రమేశ్ జైశ్వాల్‌కు కెమికల్ కంపెనీలు ఉన్నాయి. ఈ క్రమంలో అపార్టుమెంటు సెల్లార్‌లో అతను 130 డ్రమ్ముల కెమికల్‌ను నిలువచేశారు. ప్లాస్టిక్ తయారీకి వినియోగించే ఈ కెమికల్ డ్రమ్ముల్లో 30 డ్రమ్ములకు మంటలు అంటుకుని పెద్ద ఎత్తున చెలరేగాయి. ఆలోపే ఘటనా ప్రాంతానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పుతూనే కాలిపోకుండా ఉన్న మిగతా డ్రమ్ములను బయటకు తీసుకొచ్చారు.కాగా, ప్రమాదం అనంతరం ఆపార్టుమెంటు ఓనర్ రమేశ్ జైశ్వాల్ పరారయ్యాడు. పరారీలో ఉన్న అతని కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# రాష్ట్రంలో 72% యువ ఓటర్లే

86 శాతం ఉన్నట్టు వెల్లడైంది.అత్యధిక సంఖ్యలో ఓటర్లు ఉన్న నియోజకవర్గంగా శేరిలింగంపల్లి (7,32,506) నిలిచింది.ఆ తరువాత కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 6,99,130 ఓటర్లు ఉన్నారు. అతి తక్కువ సంఖ్యలో భద్రాచలం నియోజకవర్గంలో ఉన్నారు. ఆ తరువాత అశ్వరావుపేట, బెల్లంపల్లి, చెన్నూరు నియోజకవర్గాలు ఉన్నాయి. 80 ఏండ్లు దాటినవారు 4,40,371, దివ్యాంగులు 5,06,921 మంది ఉన్నారు. కొత్తగా ఓటు హక్కు పొందిన 18, 19 సంవత్సరాల వయస్సు వారు 9,99,667 మంది ఉన్నారు. వీరిలో 5,70,274 పురుషులు కాగా మహిళలు 4,29,273 ఉన్నారు. ట్రాన్స్‌జెండర్లు 120 మంది ఉన్నారు. కొత్త ఓటర్లు అత్యధిక సంఖ్యలో నమోదైన నియోజకవర్గాలలో కూడా మేడ్చల్ (17,012) మొదటిస్థానంలో నిలిచింది.

# మోసపూరిత మాటలు చెప్పే నాయకులు వస్తే కర్రు కాల్చి వాత పెట్టండి...

**కాంట్రాక్టు కార్మికులకు కనీసం 30 వేల జీతం ఇవ్వాలి**
**కాంట్రాక్టు కార్మికుల పిల్లలకు 50 శాతం స్కూల్ ఫీజులో రాయితీ కల్పించాలి**
**బిజెపి పార్టీ రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల సంధ్యారాణి**



**జ్యోతి నగర్ నవంబర్ 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండానికి పట్టిన నరకాసులను దీపావళి పండుగ సందర్భంగా వధించాలని నియోజకవర్గ ప్రజలకు బిజెపి పార్టీ రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల సంధ్యారాణి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీ, భారత్ నగర్ లలో గడపగడపకి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు ప్రజలు హాజరైయ్యారు. అనంతరం ఎన్నికల ప్రచారానికి జనసేన సైనికులు సంధ్యారాణికి మద్దతు ప్రకటించి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ... మోసపూరిత మాటలు చెప్పే నాయకులు వస్తున్నారని వారికి కర్రు కాల్చి వాతపెట్టే సమయం వచ్చిందని విమర్శించారు. నా దగ్గర ఖద్దర్ చొక్కా నాయకులు లేరని.. పైసలు లేవని కానీ పనిచేసే సత్తా శక్తి ఉందని అన్నారు. ఎన్టీపీసీ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కనీసం 30 వేల జీతంతో పాటు ప్రైవేట్ స్కూళ్లలో 50% ఫీజులో రాయితీని కల్పించే విధంగా కృషి చేస్తానన్నారు. అలాగే రాత్రి విధులు నిర్వహించే కాంట్రాక్టు కార్మికులకు ప్రత్యేక అలవెన్స్ తో పాటు మాస్కులు, ఇవ్వాలని అన్నారు. అందరికంటే ఎక్కువ కాంటాక్ట్ కార్మికుల కష్టపడుతున్నారని వారికి కనీస సౌకర్యాలు కల్పించడంలో ఇక్కడి నాయకులు విఫలమయ్యారని విమర్శించారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్లే ఎన్టీపీసీ అభివృద్ధికి దూరంగా ఉందని ఆరోపించారు.మంచెస్టర్ ఆఫ్ ఇండియా పిలవబడే రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు అశాంతిని నెలకొల్పే విధంగా ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటూ రామగుండం నియోజకవర్గానికి ఏమి సంకేతాలు ఇస్తారని రామగుండం బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల సంధ్యారాణి ప్రశ్నించారు. నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించి అభివృద్ధి మీద దృష్టి పెట్టాల్సింది పోయి తమ స్వలాభాల కోసం మీరు పార్టీల నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ దాడులు చేసుకోవడం పట్ల ప్రజలు ఆలోచించాలని సంధ్యారాణి పిలుపునిచ్చారు. రామగుండం నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్న... అశాంతిని నెలకొల్పే వాతావరణాన్ని కట్టడి చేయాలన్న ప్రస్తుత పరిస్థితుల్లో మహిళ నాయకత్వం ఎంతో అవసరమని ఒక్కసారి నియోజకవర్గ ప్రజలందరూ ఆలోచించాలని సంధ్యారాణి సూచించారు. ఇప్పటివరకు ఎంతో మంది నాయకులకు అవకాశం కల్పించారని ప్రజల ఓట్లతో గెలిచిన నాయకులు ప్రజా వ్యతిరేకతకు గురవుతున్నారని విమర్శించారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించి మహిళా సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో మహిళలకు పెద్దపీటవేస్తూ మహిళల అభివృద్ధి కోసం నూతనంగా వివిధ రకాల పథకాలను తీసుకువస్తున్నారన్నారు. ఇలాంటి తరుణంలో రామగుండం నియోజకవర్గంలో బిజెపి పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నియోజకవర్గ ప్రజలను సంధ్యారాణి కోరారు.

## మావోయిస్టుల ఇలాకాలో కారు జోరు



**భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ నవంబర్ 13**

భద్రాచలం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావ్ గెలుపును కాంక్షిస్తూ తిప్పాపురం సర్పంచ్ కారం కన్నారావు ఆధ్వర్యంలో తిప్పాపురం యూత్ వలస ఆదివాసి గ్రామాలైన ఎర్రంపాడు చెన్నాపురం గోరుగొండ భట్టిగూడెం తిమ్మిరి గూడెం బత్తెనపల్లి వంటి వలస ఆదివాసీల గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గిరిజనులకు వివరిస్తూ డాక్టర్ తెల్లం వెంకట్రావ్ కారు గుర్తుపై మీ పవిత్రమైన అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో తెల్లం వెంకట్రావ్ ను గెలిపించాలని వలస గ్రామాలలో తిప్పాపురం సర్పంచ్ కారం కన్నారావు
ముమ్మరంగా ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

## సరిహద్దు గ్రామాలలో పొదెం వీరయ్య ఎన్నికల ప్రచారం



**భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ నవంబర్ 13**

ఛత్తీస్ ఘడ్ రాష్ట్రానికి సరిహద్దున ఉన్న అత్యంత మావోయిస్టు ప్రాబల్య గ్రామాలైన తిప్పాపురం చెన్నాపురం గోరుగొండ బత్తినపల్లి వంటి వలస ఆదివాసి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొదెం వీరయ్య శనివారం నాడు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను గిరిజనులకు వివరిస్తూ గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాల యొక్క ముఖ్య ఉద్దేశాలను గిరిజనులకు వివరంగా వివరించారు. అనంతరం తిప్పాపురం గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ప్రతి నెల రెండు వేల ఐదు వందల రూపాయల 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం. రైతుల కొరకు రైతు భరోసా పథకం ద్వారా ప్రతి ఏటా కౌలు రైతులకు ఎకరానికి 15 వేల రూపాయలు వ్యవసాయ కూలీలకు 12000 వరి పంటకు 500 రూపాయల బోనస్ ను ఇవ్వనున్నది. గృహ జ్యోతి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్లు ఉచిత విద్యుత్ ఇల్లు లేని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మరియు ఉద్యమకారులకు రెండు వందల యాభై చదరపు గజాల ఇంటి స్థలం విద్యార్థులకు విద్యా వికాసం పథకం ద్వారా ఐదు లక్షల విద్యా భరోసా కార్డు ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ వృద్ధుల కొరకు చేయూత పథకం ద్వారా నాలుగువేల రూపాయలు నెలవారి పింఛన్ 10 లక్షల రూపాయల ఆరోగ్య శ్రీ బీమా కార్డు వంటి అద్భుతమైన పథకాలను కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిందన్నారు. కావున మీ పవిత్రమైన అమూల్యమైన ఓటును హస్తం గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన గిరిజనులను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గిరిజనులు ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నటువంటి పోడు భూములకు పట్టాలు కుల ధ్రువీకరణ పత్రాలు వంటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్తగూడెం నియోజకవర్గం లో 15 ఏళ్ల రాజకీయ వైరానికి స్వస్తి

### తోడల్లుల్ల మధ్య ఉన్న వైరాన్ని సంధి కుదిరించిన కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎంపీ వద్దిరాజు రవిచంద్ర....

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ అక్షరం న్యూస్:**

కొత్తగూడెం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా సీటు ఆశించి భంగపడ్డ ఎడవల్లి కృష్ణ సిపిఐ తో పొత్తులో భాగంగా కొత్తగూడెం సీటును సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు కేటాయించడం జరిగింది సీటును సాంబశివరావుకు కేటాయించడంతో తీవ్ర మనస్తవంకి గురైన ఎడవల్లి కృష్ణసీఎం కేసీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన ఎడవల్లి కృష్ణ....నేటితో వైరానికి స్వస్తి పలికి నియోజకవర్గంలో బిఆర్ఎస్ గెలుపుకి కృషి చేస్తానని ఎడవల్లి కృష్ణ హామీ...పాల్వంచ ఎడవల్లి కృష్ణ ఇంట్లో ఇరు కుటుంబాల కలయిక... బిఆర్ఎస్ లో ఉండి వనమా వెంకటేశ్వరరావు విజయానికి కృషి చేస్తానని ఎడవల్లి కృష్ణ చెప్పారు



## అల్లి ఉమామహేశ్వరరావు సుమలత దంపతులు వనవాసికి బియ్యం వితరణ



**భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ నవంబర్ 13**

దానవాయిపేట వాస్తవ్యులు అల్లి ఉమామహేశ్వరరావు సుమలత దంపతులు దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని రిటైర్డ్ హెడ్మాస్టర్ బీ వి ఎస్ ఎల్ నరసింహారావు ద్వారా వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీమ్ విద్యాలయం విద్యార్థులకు క్వింటాపాతి కేజీల బియ్యం మధ్యాహ్నం భోజనము స్వీట్లు పండ్లను ఏర్పాటు చేశారు. అనంతరం దాత మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామాల్లో ఉన్న పిల్లలను అక్కున చేర్చుకొని తెలుగే సరిగా మాట్లాడలేని గొత్తికోయ విద్యార్థులకు చక్కటి విద్యాబుద్ధులు నేర్పిస్తున్న వనవాసి కళ్యాణ పరిషత్ నిర్వాహకుల సేవలు మరువలేనివి అని ఆయన అభినందించారు. దాతలకు నిలయ కమిటీ గౌరవ సలహాదారులు బివిఎస్ఎల్ నరసింహారావు ప్రాంత మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశలత వనవాసి కళ్యాణ పరిషత్ అధ్యక్షుడు తాటి పాపారావు ప్రధాన కార్యదర్శి మల్లాద్రి సుబ్రహ్మణ్యం సహాయ కార్యదర్శి గోగికార్ రామలక్ష్మణ్ జవ్వాది మురళి సహ కోశాధికారి వేములపల్లి ప్రవీణ్ ప్రఖండ సంఘటనా కార్యదర్శి గొంది శోభన్ బాబు నిలయ కమిటీ ప్రముఖ్ గొంది ప్రసన్న లు దాతలకు హృదయ పూర్వకమైన కృతజ్ఞతాభివందనములు తెలియజేశారు.

## సొంత గూటికి చేరిన జూపూడి అమరేశ్వర్‌రావు



**జ్యోతి నగర్ నవంబర్ 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్ టి పి సి ల బిజెపి నాయకుడు జూపూడి అమరేశ్వర్ రావు శనివారం ఎన్ టి పి సి కృష్ణనగర్లో రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువ కప్పుకోని సొంత గూటికి చేరారు. ఆయనతోపాటు కిషన్ రావు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో మక్కాన్సింగ్ ఆసిఫ్ పాషా శంకర్రావు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## తిమ్మాపూర్ కాంగ్రెస్ గ్రామ శాఖ ఏర్పాటు



**రాజన్న సిరిసిల్ల జిల్లా /ఎల్లారెడ్డిపేట /అక్షర న్యూస్/ అక్టోబర్ :12**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖను ఆదివారం ఏర్పాటు చేసినట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిమ్మాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షునిగా సత్యనారాయణ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని మండల కార్యదర్శిగా నమిలికొండ సత్తయ్యను ఎన్నుకోవడం జరిగిందన్నారు అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీలోకి వివిధ వర్గాలకు చెందిన నాయకులు సామాన్య ప్రజలు పార్టీలో చేరడం జరుగుతుందన్నారు పార్టీ బలోపేతం కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి నాయకులు గిరిధర్ రెడ్డి. కొమిరి శెట్టి తిరుపతి మర్రి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## టిఆర్ఎస్ పార్టీలో చేరికలు




ఎల్లారెడ్డిపేట మండలం కోట్లపేట గ్రామనికి చెందిన 40 మంది యువకులు జిల్లా అధ్యక్షులు ఆగయ్య ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కండువా కప్పి ఆహ్వానించారు

దీపావళి పండుగ అయిన కూడా పార్టీ లో చేరారు రానున్న అసెంబ్లీ ఎలక్షన్లో పార్టీ కోసం రామన్న గెలుపే లక్ష్యంగా పని చేస్తాం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట జడ్పిటిసి చీటీ లక్ష్మణరావు,మండల అధ్యక్షులు వరుస కృష్ణ హరి కొట్లపేట గ్రామ శాఖ అధ్యక్షులు బాలమల్లు ఎంపీటీసీ సింగారపు మధు కర్ణాకర్ రావు, తిరుపతి రావు, తాడ ప్రతాప్ రెడ్డి శ్రీనివాస్,హైమద్, గౌడ్ సంఘం అధ్యక్షులు గంట బాలరాజ్, విశ్వనాథం, దేవేందర్ రావు, హన్మగౌడ్ గంట శ్రీనివాస్, భూమయ్య, రామ గౌడ్, స్వామి, అంజయ్య, స్వామి, కిషన్, కిష్టయ్య, అనిల్, రంజిత్,సంజీవ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో ఆదరణ పెరుగుతోంది మైనార్టీ డిక్లరేషన్ కు కట్టుబడి ఉన్నాం

**-మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ సాహెబ్**

**రాజన్న సిరిసిల్ల జిల్లా/ ఎల్లారెడ్డిపేట /అక్షర న్యూస్/ అక్టోబర్ :13**



కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో రోజురోజుకు ఆదరణ పెరుగుతోందని మైనార్టీల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సాహెబ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మైనార్టీ ల సంక్షేమం కోసం నాలుగు వేల కోట్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కేటాయిస్తుందని పేర్కొన్నారు. వక్ఫ్ బోర్డు ఆస్తులు బిఆర్ ఎస్ పార్టీ అన్యాక్రాతం చేశారని ఆరోపించారు.మైనార్టీ కి చెందిన వారి పిల్లలు పీజీ,డిగ్రీ,ఇంటర్, పదవ తరగతి చదువుకున్న వారి పిల్లలకు ఉపకార వేతనాలు అందిస్తామని తెలిపారు. మౌజమ్ లకు ప్రతి నెల పది వేల నుండి పన్నెండు వేల రూపాయలు ఇవ్వనున్నట్లు తెలిపారు. క్రిస్టియన్,మైనార్టీ,సిక్కుల కోసం స్మశాన వాటిక లను నిర్మిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కే గౌస్,మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు రఫీక్,జహంగీర్,బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు దొమ్మటి నర్సయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సద్ది లక్ష్మా రెడ్డి, కోమిరిశెట్టి తిరుపతి,ఒగ్గు బాలరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చిన్న జీయర్ స్వామి జన్మదిన వేడుకలు



**హనుమకొండ/అత్మకూర్, నవంబర్ 13, అక్షరం న్యూస్,**

మండల కేంద్రంలోనీ శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం లో వికాస తరంగిణి ఆత్మకూరు శాఖ అధ్వర్యంలో ఆదివారం శ్రీ చిన్న జీయర్ స్వామివారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అర్చకులు ఆరుట్ల మాధవ మూర్తి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజన సంకీర్తనలు ఆలపించారు. సామూహిక శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రం పారాయణం చేశారు. కార్యక్రమం లో అద్యక్షుడు టింగిలికారి సత్యనారాయణ, ఐ అండ్ పీ ఆర్ కోఆర్డినేటర్ పోలు రాజేష్ కుమార్, కోశాధికారి నాగబండి శివప్రసాద్, పరికిరాల వాసు, మునుకుంట్ల సతీష్, పాపని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం.



**హనుమకొండ/ ఆత్మకూరు,నవంబర్ 12, అక్షరం న్యూస్,**

ఎస్సీ,వర్గీకరణ బిల్లుకు కమిటీ వేసి ఏ బి సి డి వర్గీకరణ చేస్తానని హైదరాబాదులో జరిగిన దళిత విశ్వరూప మహాసభలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటించారు. ఈ ప్రకటనతో దళిత లోకమంతా సంతోషం వ్యక్తం చేస్తూ ఆదివారం అత్మకూర్ మండల కేంద్రంలో బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని అయా గ్రామాల దళిత కాలనీల్లో ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ప్రధానమంత్రి ఎస్సీ వర్గీకరణ చేసి తమకు న్యాయం చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, ఆర్టీఐ జిల్లా కన్వీనర్ ఎదులాపురం శ్రవణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి, బలవంతుల రాజు, మాజీ జెడ్పిటిసి టింగిలికారి సత్యనారాయణ, బిజెపి కిసాన్ మోర్చా నియోజవర్గ కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, ఓబీసీ జిల్లా కార్యదర్శి సముద్రాల రవి, బజేవైఎం నాయకుడు ఉగా సాయి కృష్ణ, మండల ఉపాధ్యక్షుడు గట్టు వేణు, ఆత్మకూరు ఎంపీటీసీ భయ్యా రమ రాజు,బిజెపి మండల కార్యదర్శులు భయ్యా పైడి, జిట్టే మధు, రవ్వ శివప్రసాద్, బజేవైఎం మండల అధ్యక్షుడు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి బొల్లెపల్లి రాజు గౌడ్ మామిడిపల్లి పోచయ్య భయ్యా సదానందం దళిత నాయకులు పాల్గొన్నారు.

## వచ్చేది గ్యారంటీగా కాంగ్రెస్ ప్రభుత్వమే



**మహబూబాబాద్ జిల్లా గంగారం నవంబర్13 (అక్షరం న్యూస్)**

మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పోనుగొండ్ల గ్రామంలో పగడిద్దరాజు ఆలయంలో పూజలు నిర్వర్తించి గ్రామ ప్రజలతోటి వారి సమస్యలను వారికి కావలసిన పనులను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే ఖాయం మని పనులు నెరవేరుస్తుందని గ్రామ ప్రజలకు ములుగు నియోజకవర్గ శాసన సభ్యురాలు ఎమ్మెల్యే సీతక్క గారి కోడలు కుసుమాంజలి సూర్య ప్రజలకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు గారు కాంగ్రెస్ పార్టీ గంగార మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెనక పురుషోత్తం గంగారం మండల జడ్పీటీసీ ఈసం రమ సురేష్ ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు వైస్ ఎంపీపీ ముడిగా వీరభద్ర పోతయ్య కాంగ్రెస్ పార్టీ మర్రిగూడెం సర్పంచ్ మద్దెల సాంబయ్య కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ సర్పంచ్ మల్లెల రణధీర్ గంగారం మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముడిగా విజయ్ ఉపాధ్యక్షులు ఈసం అశోక్ కాంగ్రెస్ పార్టీ గంగారం మండల ముఖ్య కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో గ్రామ నాయకులు పాల్గొన్నారు అక్క పెల్లి సాంబయ్య గంగారం మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జనగాం కృష్ణస్వామి కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ టికెట్లు అమ్ముకుంటున్నా రేవంత్ రెడ్డి నోరు జాగ్రత్త?

- సన్నాసి పేరుతో సంభాషించడంపై తీవ్ర ఆగ్రహం
- రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలకు ముగ్గురు అభ్యర్థులు,ఎంపీ,మాజీ ఎమ్మెల్యే ఖండన
- రాష్ట్రంలో బిఆర్ఎస్ సీట్లు 88 కంటే ఎక్కువగా గెలుస్తుందని ఆశాభావం
- బిఆర్ఎస్ చెన్నూరు అభ్యర్థి బాల్క సుమన్,బెల్లంపల్లి అభ్యర్థి దుర్గం చిన్నయ్య,మంచిర్యాల అభ్యర్థి దివాకర్ రావు,పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత,మాజీ ఎమ్మెల్యే అరవిందరెడ్డి ప్రసంగం



**మంచిర్యాలబ్యూరో,నవంబరు13, (అక్షరం న్యూస్):**
కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్లు అమ్ముకుంటున్న టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి బెల్లంపల్లి సభలో మాట్లాడిన విధానంపై బిఆర్ఎస్ పార్టీ చెన్నూరు అభ్యర్థి బాల్క సుమన్,బెల్లంపల్లి అభ్యర్థి దుర్గం చిన్నయ్య,మంచిర్యాల అభ్యర్థి నడిపెల్లి దివాకర్ రావు,పెద్దపల్లి ఎంపీ బొర్లకుంట వెంకటేష్ నేత,మాజీ ఎమ్మెల్యే అరవింద్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆ క్రమంలో చూస్తే.. జిల్లా కేంద్రంలోని మంచిర్యాల పట్టణంలో గల మాజీ ఎమ్మెల్యే అరవింద రెడ్డి ఇంట్లో ఆదివారం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సమావేశం నిర్వహించారు.ఆ సందర్భంగా మాట్లాడుతూ..ఆ ముగ్గురు అభ్యర్థులు,ఎంపీ,మాజీ ఎమ్మెల్యే మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ ప్రచార సభలో భాగంగా బెల్లంపల్లిలో శనివారం నిర్వహించిన ఆ పార్టీ బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలపై తీవ్రంగా ఖండించారు.ముఖ్యమంత్రి కేసీఆర్ను సన్నాసి పేరుతో సంభాషించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ టికెట్లు అమ్ముకునే రేవంత్ రెడ్డి చేస్తున్న క్రియల వల్ల ఆ పార్టీలో గొడవలు జరిగినట్లు మహిళా ఆశావాహులు అయితే కన్నీరు రోదనలు చేపట్టినట్లు తెలిపారు.జిల్లాలోని బెల్లంపల్లి చెన్నూరు దళిత అభ్యర్థులు కాబడిన చిన్నయ్య బాల్కసుమన్ ల మీద ఆయన మాట్లాడిన అహంకారం విధానం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు.తాము కోట్లు సంపాదించుకున్నట్టు భూకబ్జాలు చేసినట్లు నిరూపిస్తే ఎక్కడి విచారణకైనా దేనికైనా కూడా సిద్ధంగా ఉన్నట్లు సవాల్ విసిరారు.అలాగే ఈ దఫా జరిగే ఎన్నికలలో తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.వివేక్ కు దేశవ్యాప్తంగా 15 ఫ్యాక్టరీలు పరిశ్రమలు ఉన్నా కూడా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక్క పరిశ్రమ కూడా ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు.కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కార్యక్రమలకు ప్రస్తుతం పర్మిషన్ లేదని ఆ విషయాలపై ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.అయితే ముఖ్యమంత్రి కె సి ఆర్ హయాంలో అన్ని రంగాలలో అభివృద్ధి జరుగుతుందని దాంతో జిల్లాలోని ఓటరు మహాశయులందరూ కూడా కారు గుర్తుకు ఓటు వేసి జిల్లాలోని చెన్నూరు అభ్యర్థి బాల్కసుమన్,మంచిర్యాల అభ్యర్థి నడిపెల్లి దివాకర్ రావు,బెల్లంపల్లి అభ్యర్థి దుర్గం చిన్నయ్యలను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరికలు

**పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క**
**జిల్లా నాయకులు ఎన్నికల ఇన్చార్జ్ లావణ్య వెంకన్న**



**మహబూబాబాద్ /కొత్తగూడ/నవంబర్ 13/అక్షరం న్యూస్:-**
మహబూబాబాద్ జిల్లా కొత్త గూడ మండలానికి చెందిన బిఆర్ఎస్ జిల్లా కార్యదర్శి శ్యామల నాగరాజు,బిఆర్ఎస్ నాయకులు చీర శంకర్ లు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ లో చేరారు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎన్నికల ఇన్చార్జ్ లావణ్య వెంకన్న ఆధ్వ ర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు,వీరికి ఎమ్మెల్యే సీతక్క కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు,ఈ సందర్భంగా ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క మాట్లాడుతూ గడచిన పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ నిధులతో ఉన్నతెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల వలయంలో ఉంచారనీ తెలంగాణ సంపదం త దోచుకు తిన్న కల్వకుంట్ల కుటుంబం మంత్రివర్గం లో తె లంగాణ రాష్ట్రాన్ని నిధులతో కూడిన తెలంగాణ రాష్ట్రాన్ని అమ్మ సోనియమ్మ ఇచ్చిందనీ అన్నారు,బంగారు తెలంగాణ లో ఏ ఒక్క హామీని కూడా నెర వేర్చలేదనీ యువతీ యువ కులకు ఉద్యోగాలు లేవనీ అన్నారు, మహిళలకు ప్రత్యేక సంక్షేమ పథకాలు లేవు నిరు పేదలకు డబల్ బెడ్ రూమ్ లు లేవు దళిత బంధు హామీల వరకే నని అన్నారు,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎస్సీ ఎస్టీలకు ఆరు లక్షల ఇందిరమ్మ ఇల్లు,గృహ జ్యోతి ప్రతి ఇంటికి 2 వందల యూ నిట్లు ఉచిత విద్యుత్ఉద్యోగ అవకాశాలు నిరుద్యోగ భృతి ఫీజు రియంబర్స్ మెంట్, మహి ళలకు ప్రతినెల రెండు వేలఐదు వంద లు,వంటగ్యాస్ ఐదు వందలకు ఇస్తూ మహిళ లకు ఉచిత బస్సు ప్రయాణంవ్యవ సాయ రంగానికి నాణ్య మైన ఉచిత విద్యుత్,ఆరోగ్యశ్రీ ద్వార 10 లక్షల వైద్యం చేసుకో వచ్చు నని అన్నారు,ఎస్సీ ఎస్టీ లకు 12 లక్షల అభయ హస్తం అన్ని వర్గాలకు మేలు జరగా లంటే కాంగ్రెస్ పార్టీతోనేసాధ్యం మని అన్నారు,ప్రతి ఒక్క తెలం గాణ బిడ్డ కాంగ్రెస్ కు ఓటు వేసి అమ్మ సోని యమ్మకు కానుకగా అందించే బాధ్యత ప్రతి తెలం గాణ బిడ్డది అని అన్నారు,ఈ కార్యక్రమం లో కంగాలనాగేశ్వ ర్ రావు,అల్లెం గణేష్ పాల్గొన్నారు.

## ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలి..

### అన్నారుగూడెం గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత.



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 12 (అక్షరంన్యూస్)**
దీపావళి పండుగ వేళ ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నిండాలని అన్నారుగూడెం గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత అన్నారు. ఆదివారం దీపావళి పర్వదిన సందర్భంగా తల్లాడ మండల ప్రజలతోపాటు అన్నారుగూడెం గ్రామ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని జరుపుకుంటారని, పండుగ వేళ ప్రజలందరి జీవితాల్లో నూతన కాంతులు విరజిల్లాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలన్నారు. పండుగ సందర్భంగా ఆమె దీపాలను వెలిగించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

## నూతన మొబైల్స్ షాప్‌ను ప్రారంభించిన..ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 13 (అక్షరంన్యూస్)**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన చిరకాల అభిమానులు ఆలేటి వెంకటప్పయ్య, ఆయన కుమారుడు కార్తీక్ నెలకొల్పిన మొబైల్స్ షాపుకు ప్రారంభోత్సవం చేశారు. ఖమ్మం నగరంలోని ఆర్డీవో కార్యాలయం ఎదురుగా నెలకొల్పిన "ఆలేటి మొబైల్స్"ను దీపావళి పర్వదినాన ఆదివారం ఎంపీ రవిచంద్ర కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తండ్రీ కొడుకు లకు ఎంపీ వద్దిరాజు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు, షాప్ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు, తన ఆశీస్సులు అందజేశారు. షాపును ప్రారంభించి ఆశీర్వదించిన ఎంపీ రవిచంద్రను వెంకటప్పయ్య, కార్తీక్ లు శాలువాతో సత్కరించారు.

## పొంగులేటి శీనన్న సమక్షంలో పలువురు కాంగ్రెస్ లో చేరిక..

**ఖమ్మం/తల్లాడ నవంబర్ 13 (అక్షరంన్యూస్)**
ఖమ్మం: పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొ%శీ%గులేటి శ్రీనివాస్ రెడ్డికి భారీ మెజార్టీ అందించాలనే ఆకాంక్షతో కూసుమంచి మండలం కిష్టాపురం నుంచి 30 కుటుంబాలు, జక్కేపల్లి ఎస్సీ కాలనీ ల నుంచి 20 కుటుంబాలు బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరాయి. ఖమ్మం రూరల్ మండలం సాయి గణేష్ నగర్ లోని పార్టీ క్యాంప్ కారాలయంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ జిల్లా నాయకులు ప్రసాద్ రెడ్డి తో కలిసి ఆదివారం వీరికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. రాబోయేది మన ప్రభుత్వమేనని, మీ అందరికీ అండగా ఉంటానని అభయమిచ్చారు.కిష్టాపురం నుంచి..: ముదిరెడ్డి కేశవరెడ్డి, పందిరి పద్మ సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్లో చేరిన వారిలో సుంకరి నరేందర్, పందిరి అప్పిరెడ్డి, మునిగంటి శేఖర్, అంజి, కొండపల్లి సురేష్, కనకం లక్ష్మయ్య, శీలం మురళి, నూకల ఉపేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.జక్కేపల్లి ఎస్సీ కాలనీ నుంచి..:కొత్త నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్లో చేరిన వారిలో మాజీ ఎంపీటీసీ దారా వెంకటేశ్వర్లు, జిట్ట రామకృష్ణ, దారా రమేష్, రాంబాబు, రాజేష్, కమలాకర్ తదితరులు ఉన్నారు.



## శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణరామానుజ జీయరు స్వామి జన్మదిన రోజైన పలు సేవా కార్యక్రమాలు..

**వికాస తరంగిణి - ఖమ్మం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం , అన్నదానం...**
**అర్చకులకు స్వయం పాకమునకు సామాగ్రి , ఉచిత మందులు పంపిణీ..**



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 13 (అక్షరంన్యూస్)**
ఖమ్మం : శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీ మన్నారాయణ రామానుజ జీయరు స్వామివారి 67వ జన్మదినోత్సవం సందర్భంగా వికాస తరంగిణి - ఖమ్మం ఆధ్వర్యంలో అన్నం సేవా ఫౌండేషన్ లో గల వారందరికీ మధ్యాహ్నం భోజన సదుపాయం ఏర్పాటు చేయడం , జడ్పీ సెంటర్ లో కూడా సుమారు 800మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం . దీనిని ప్రముఖ సామాజిక సేవా తత్పరుడు శ్రీమన్ అన్నం శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు . శ్రీనివాస మెడికల్ డిస్ట్రిబ్యూటర్ శ్రీమన్ దొడ్డపనేని వెంకట కుమార్ , మౌనిక , పావని సహకారంతో ఉత్సవంలో భాగంగా ముందుగానే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం . కావ్య హాస్పిటల్స్ ఎమర్జెన్సీ %౬% మల్టీ స్పెషాలిటీ డాక్టర్ కావ్యచంద్ యాలముడి పర్యవేక్షణలో సుమారు 500 మందికి ఫ్రీగా బోన్ మినరల్ డెన్సిటీ పరీక్షలు నిర్వహించడం. దీనికి సంబంధించిన ఉచిత మందులను మ్యాన్ కైండ ఫార్మసీ ఎన్.వి ప్రసాద్ నాగ ముత్యాలు రావు చేతుల మీదుగా పంపిణీ చేయడం . అలాగే శ్రీ శ్రీ హోటల్ అధినేత ఈశ్వర ప్రగడ హరిబాబు , ఉషారాణి దంపతులకు మరియు కావ్య హాస్పిటల్స్ మేనేజ్మెంట్ , చైర్మన్ రవీందర్ యాలముడి లను ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలా శ్రీనివాస్ , రాధా , లక్ష్మీనారాయణ , వెంకటేశ్వర్లు , రాజ్యలక్ష్మి , మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మార్నింగ్ వాకర్ మృతి



**వరంగల్ జిల్లా/ ఖానాపురం మండలం/ నవంబర్ 13 అక్షరం న్యూస్/**
మండల కేంద్రానికి చెందిన ఎడ్ల నరసింహారెడ్డి తండ్రి జగ్గారెడ్డి వయసు 76 సంవత్సరాలు తన దినచర్యలో భాగంగా ప్రతిరోజు ఉదయం ప్రధాన రహదారిపై వాకింగ్ చేస్తుండగా సుమారు ఉదయం 6 గంటల సమయంలో మహబూబాబాద్ నుండి నర్సంపేట ప్రధాన రహదారి వైపు వెళ్ళుచున్న ఒక గుర్తు తెలియని వాహనం వాకింగ్ చేస్తున్న నరసింహారెడ్డిని ఢీకొని వెళ్లిపోయినది రహదారిపై వెళుతున్న కొందరు నరసింహారెడ్డిని గమనించి వారి కుటుంబ సభ్యులకు సమాచారం తెలియజేశారు కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి వెళ్లి చూడగా అప్పటికే మృతి చెందాడని మృతికి కారణమైన గుర్తుతెలియని వాహన డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు

## ఒక్కసారి అవకాశం ఇచ్చి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించండి...

**-బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రాణి రుద్రమ**



**రాజన్న సిరిసిల్ల జిల్లా /వీర్నపల్లి మండల/నవంబర్13(అక్షరం న్యూస్):**
కేంద్రంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రాణి రుద్రమ ఆదివారం వారసంత కావడంతో జనాలు ఎక్కువగా ఉండడంతో ప్రజలకు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నన్ను భారీ మెజారిటీతో గెలిపించండి ఒక్క అవకాశం ఇచ్చి చూడండి అంటూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గురుకుల దేవేందర్ రెడ్డి, ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, ఓబీసీ అధ్యక్షులు తిరుపతి, ప్రకాష్ నాయక్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నరేష్, దిశ కమిటీ మెంబర్ బట్టు పీరియ, బూత్ అధ్యక్షులు లింబాద్రి, సీనియర్ నాయకులు బోడ మల్లేశం,ఖజిబాబు,వినోద్, ప్రవీణ్, రఘుపతి ,తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రబెల్లిని ఢీకొట్టాలంటే అంత ఈజీ కాదు



**కొడకండ్ల, నవంబర్13(అక్షరం న్యూస్):**
పాలకుర్తి నియోజకవర్గంలో ఎర్రబెల్లి దయాకర్ రావు తెలియని వ్యక్తి లేడంటే అతిశయోక్తి కాదు. చిన్నా, పెద్దా పండు ముసలి వరకు దయన్నా అంటూ నిండు మనసుతో పిలిచే మంచి పేరున్న వ్యక్తి దయన్న అని ప్రజల అభిప్రాయం అంతలా పాలకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత ఎర్రబెల్లిది.ఎంతో మంది నాయకులు తమని ప్రజలు కలవడానికి పోతే అర కిలోమీటర్ దూరం ఉంచే నాయకులు వున్నారు కానీ తన దగ్గరకు ఎంత మంది వచ్చి తమ సమస్యలు చెప్పుకున్న ఓపికగా విని సాధ్య సాధ్యాలను బట్టి పరిష్కరించడంలో దయార్ద హృదయుడు దయన్న అని పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు కొనియాడుతున్నారు.ఎర్రబెల్లి దయాకర్ రావు మంత్రి పదవి పొందిన నాటినుండి రాష్ట్ర వ్యాప్తంగా పాలకుర్తి నియోజక వర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో ఉరికించిన నాయకుడు మన దయన్న అని అంటున్నారు. అదే విధంగా మంత్రి పదవి వచ్చి రాష్ట్ర పర్యటనలతో ఎంత బిజీగా వున్న తనను నమ్ముకున్న పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రతీ ఒక్క గడప కష్ట సుఖాలలో పాలు పంచుకుంటు,యవ్వనస్థులు సైతం ముక్కు మీద వేలు వేసుకునే విధంగా తన స్టామినాతో నిత్యం నియోజకవర్గ స్థాయిలోని ప్రతీ గ్రామాన్ని సందర్శిస్తూ ఎప్పుడూ కళ్లెదుటే కనబడుతడు దయన్న అంటూ సంబరాన్ని ప్రదర్శిస్తున్నారు యువకులు.ఈ విదంగా ప్రతీ ఒక్కరి నాలుకలో నానిపోయిన దయాకర్ రావును ఓడించాలంటే పాలకుర్తి నియోజకవర్గంలో అంత ఈజీ కాదని,దయాకర్ రావు కు ఎదురులేదని ప్రజలు అంటున్నారు. అదేవిధంగా నవంబర్30 న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో దయ్యన్న భారీ మెజారిటీతో గెలవాలని కొడకండ్ల మండల నాయకులు విస్తృత ప్రచారం చేస్తూ ఓటర్ల మద్దతు కోరుతుండగా దయ్యన్నకు హ్యాట్రిక్ అందిస్తామని,సర్వేలు ఎన్ని వచ్చిన దయన్నకు ఎవరు సాటి రారని, ప్రజల మనసు గెలిచిన మారాజు మా దయ్యన్న అని,రైతు బిడ్డ రైతు భాద తెలిసినోడు,చిన్న స్థాయి నుండి వచ్చినోడు కాబట్టి ప్రతీ కార్యకర్తతో ఆత్మీయత పంచుకుంటడు ఇన్ని కలగలిసిన దయ్యన్నను అందరం కలిసి కట్టుగా గెలిపించుకుంటామని, తప్పకుండా దయన్నకు భారీ మెజారిటీ ఇస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నామని తెలిపారు.

## నెలలో 27 రోజులు ఫామ్ హౌస్‌లో గడిపే ముఖ్యమంత్రి కావాలా..? ఇందిరమ్మ రాజ్యం కావాలా...

**స్థానిక ఎమ్మెల్యే కాసుల కోసం కండువా మార్చాడు..**
**అభివృద్ధి కోసం మార్చానని చెబుతున్నాడు..**
**నేలకొండపల్లి మండల ఎన్నికల ప్రచారంలో పొంగులేటి శ్రీనివాస రెడ్డి**



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 13 (అక్షరంన్యూస్)**
నేలకొండపల్లి : నెలలో మూడు రోజులు బయటకు వచ్చి... మిగిలిన 27 రోజుల పాటు ఫామ్ హౌస్ లో గడిపే ముఖ్యమంత్రి కావాలా...? ఇందిరమ్మ రాజ్యం కావాలా...! మీరే తేల్చుకోండి అంటూ ప్రజలను ఉద్దేశించి పాలేరు నియోజకవర్గ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలంలోని రాయిగూడెం, అప్పలనర్సింహాపురం, కట్టుకాచారం, కొంగర తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను వివరిస్తూ ముందుకు సాగారు. ప్రతి గ్రామంలోనూ పొంగులేటికి పూలతో ఘనస్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ నెలలో మూడు రోజుల పాటు బయట ఉండేది కూడా దేశంలో ఉన్న సంపదను ఎలా కొల్లగొట్టాలనే ఆలోచన తప్ప, సామాన్య ప్రజల కోసంకాదాని ఎద్దేవా చేశారు. ప్రజల కష్టసుఖాల కోసం కేసీఆర్ ఏనాడు ఆలోచించడని విమర్శించారు. గత ఎన్నికల్లో ఇక్కడి ప్రజల సహకారంతో ఎమ్మెల్యేగా గెలిచిన అభ్యర్థి ఒక్క మాట కూడా చెప్పకుండా మూడు నెలల్లోనే పార్టీ కండువా కప్పుకున్నాడన్నారు. కాసుల కోసం కండువా మార్చాడనేది జగమెరిగిన సత్యం అని పేర్కొన్నారు. కానీ సదరు ఎమ్మెల్యే అభివృద్ధి కోసం మార్చానని చెబుతున్నాడని...

ఈ ఐదేళ్లల్లో ఏం అభివృద్ధి జరిగిందో చెప్పాలని సవాల్ విసిరారు. ఈనెల 30వ తేదీన జరగబోయే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి అఖండ మెజారిటీతో తనను గెలిపించాలని కోరారు. ఇందిరమ్మ రాజ్యం వచ్చాక మ్యానిఫెస్టోతో పాటు మరెన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరికీ న్యాయం చేకూరింపజేస్తామని తెలిపారు. పర్యటన సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన పలువురు పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. పార్టీలో చేరినవారందరికీ సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని ఈ సందర్భంగా శ్రీనివాస రెడ్డి హామీ ఇచ్చారు.

## జెడ్పిటిసి చీటీ లక్ష్మణ్ రావు ఆద్వర్యంలో జోరుగా ప్రచారం



**రాజన్న సిరిసిల్ల జిల్లా /ఎల్లారెడ్డిపేట /అక్షర న్యూస్/ అక్టోబర్: 13**
ఎల్లారెడ్డిపేట మండలంలో జడ్పిటిసి చీటీ లక్ష్మణరావు ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు . పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారంలో భాగంగా ఆదివారం ప్రతి ఇంటింటికి పార్టీ మేనిఫెస్టో కరపత్రాలను అందజేస్తూ ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్టీ సంక్షేమ పథకాలను ప్రజలకు ఓటర్లకు వివరించాలని వారు పిలుపునిచ్చారు. సిరిసిల్ల జిల్లాకు మంత్రి కేటీఆర్ వేల కోట్లతో అభివృద్ధి చేశారని భారీ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన అవసరం మనకు ఉందని జడ్పీటీసీ పేర్కొన్నారు. ఇతర పార్టీ నాయకుల మాటలు విని మోసపోవద్దని వారు సూచించారు. ఈనెల 30న జరిగే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి కేటీఆర్ ను ఆశీర్వదించాలని జడ్పిటిసి చీటీ లక్ష్మణరావు ఓటర్లకు ప్రచారంలో విజ్ఞప్తి చేశారు. ప్రచార కార్యక్రమంలో మండల అధ్యక్షులు సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, పదిర ఎంపీటీసీ ఉప్పుల మల్లేశం పార్టీ శ్రేణులు ఉన్నారు .

## సీపీఐ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన పట్టణ కార్యవర్గ సభ్యులు

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 12/ అక్షరం న్యూస్ :**
బి ఆర్ ఎస్ నాయకులు ఆకోజు సునీల్ అధ్యక్షత న రావులపల్లి రాంప్రసాద్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ లో చేరిన పట్టణ సిపిఐ కౌన్సిల్. కార్యవర్గ సభ్యులు.... కోలా రాజు సీపీఐ నాయకులు,హిమాం ఖాసీం సీపీఐ పట్టణ కార్యవర్గ సభ్యులు,లంకపల్లి విశ్వనాథ్ ఏఐటీయూసీ పట్టణ కో కన్వీనర్, నాగరాజు జగదీష్ కాలనీ సీపీఐ కార్యదర్శి, గౌసుల శ్రీను సీపీఐ నాయకులు జగదీష్ కాలనీ, షేక్ ఖాదర్ మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు, అలా సైదయ్య ఏఐటీ యూసీ నాయకులు, వింజం సాయి అంబులెన్స్ యూనియన్ నాయకులు, కల్లూరి రాములు. సీపీఐ గిరిజన సమాఖ్య నాయకులు, తమాసయ్య, అందుర్తి వెంకట్రావు, జక్కం గోపి, భరణి హరీష తదితరులు బి ఆర్ ఎస్ లో జాయిన్ అయ్యారు.



# మానకొండూరు నియోజకవర్గంలో త్రిముఖ పోటీ

- బరిలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి
- హైట్రిక్ కోసం బిఆర్ఎస్ అభ్యర్థి రసమయి ప్రయత్నం
- ఎలాగైనా గెలుపు తమదేనంటున్న కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులు





**కరీంనగర్, తిమ్మాపూర్ నవంబర్... (అక్షరం న్యూస్)**
మానకొండూరు నియోజకవర్గం పరిధిలోని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి.ఇటు బిఅర్ఎస్, అటు కాంగ్రెస్, మరియు బిజెపి మానకొండూర్ కంచు కోట పై జెండా ఎగరవేయాలి అని పట్టుదలతో రాజకీయ రోజు రోజుకు వేడెక్కుతుంది.మానకొండూరు నియోజకవర్గం నుండి భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ మూడు పార్టీలు బరిలో నిలిచాయి ఓటర్లను ఆకట్టుకునేందుకు అభ్యర్థులు విశ్వ ప్రయత్నాలు చేస్తూ గెలుపు కోసం ప్రత్యర్థులపై విమర్శనాస్త్రాలు గుప్పిస్తూ ఓట్లు రాబట్టుకునే పనిలో పడ్డారు.బిఆర్ఎస్ పార్టీ నుండి మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రచారం పెద్ద ఎత్తున కొనసాగిస్తూ ప్రభుత్వ పథకాలను అన్ని మండలాల్లో చేరుకునే విధంగా చేయడమే కాకుండా, అధికార పార్టీ చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ప్రచారంలో ముందుకు సాగుతూ ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు.కాంగ్రెస్ నుండి కవ్వంపల్లి సత్యనారాయణ అధికార పార్టీని ఢీ కొట్టేందుకు కాంగ్రెస్ కార్యకర్తలను సన్నద్ధం చేస్తున్నారు.అదే విధంగా కవ్వంపల్లి సత్యనారాయణ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత 6 గ్యారంటీలను ఏ విధంగా అమలు చేస్తదో తెలుపుతున్నారు. మొత్తంగా చూసుకుంటే నియోజవర్గ వ్యాప్తంగా రెండు పార్టీల మధ్య విపరీతమైన పోటీ నెలకొన్నట్లు రాజకీయ విశ్లేషకులు వాపోతున్నారు.అధికార పార్టీపై, హస్తం నేతలు తమ ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు పార్టీలో చేరికలను ప్రోత్సహిస్తూ, మాజీలను, ఇతర పార్టీల నాయకులను ఆహ్వానిస్తూ ప్రజల్లో బలం పెంచుకుంటున్నారు.బిజెపి నుండి ఆరేపల్లి మోహన్ బరిలో ఉన్నారు.కార్యకర్తలందరినీ అంతా ఏకం చేసీ తన సత్తాను చాటాలనుకుంటున్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలుప్రజల్లోకి తీసుకెళ్లి ఓటర్లను అభ్యర్థించనున్నట్లు సమాచారం కాగా ఇదివరకు అధికార పార్టీలో ఉన్న ఆరెపల్లి మోహన్ పార్టీ మారడంతో అధికార పార్టీ ఓటర్లను భాజపా వైపు తీసుకెళ్తాడని టాక్ వినిపిస్తుంది.వివిధ పార్టీల నుండి స్వతంత్ర అభ్యర్థులు సైతం శాసనసభ ఎన్నికల్లో మానకొండూరు నియోజకవర్గం నుండి అభ్యర్థులు పోటీపడనున్నారు.భారత రాష్ట్ర సమితి పక్షాన నిలబడిన రసమయ బాలకిషన్ ముచ్చటగా మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధించాలని దృక్పథంతో కార్యకర్తల సహకారంతో గ్రామ గ్రామాన ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు.బరిలో నిలిచిన వారిని ఎవరినితక్కువ అంచనా వేయాల్సినా పరిస్థితిలేదు.కాగా గెలుపు పై ఎవరి అభిప్రాయం వారు వ్యక్తంచేస్తున్నారు.ముఖ్యంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ ల మధ్యే ప్రధాన పోటీ ఉంటుందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## ఒక్కసారి అవకాశం ఇవ్వండి సింహం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి..

-ఈ ప్రాంతం మీద నాకే ఎక్కువ హక్కు ఉంది
- ఇండియా ఫార్వడ్ బ్లాక్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పత్తిపాక సురేష్



రాజన్న సిరిసిల్ల జిల్లా/ వీర్నపల్లి మండల/నవంబర్12(అక్షరం న్యూస్): కేంద్రంలో అల్ ఇండియా ఫార్వడ్ బ్లాక్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పత్తిపాక సురేష్ ఆదివారం వారసంతా కావడంతో జనాలు ఎక్కువగా ఉండడంతో ప్రచారం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు ప్రచారంలో భాగంగా వీర్నపల్లి మండలంలోని ప్రచారం చేయడం జరిగింది. అందులో భాగంగా ఈ ప్రాంతంలో అక్కడే గొంగడి అక్కడే అన్నట్టు ఎట్లున్న ప్రాంతం అట్లనే ఉన్నది పేరుకే ఈ ప్రాంతం మండలం అయింది. గానీ ఒక మండలానికి ఉండవలసిన కనీస వసూలైతే ఏమి కనపడట్లేదు అదేవిధంగా చెప్పాలంటే ఎంపీ వినోద్ కుమార్ ఆయన పదవిలో ఉన్నప్పుడు ఈ ప్రాంతాన్ని దత్తకు తీసుకున్నట్లు తెలిసింది. మరి దత్త తీసుకున్న మండలం మండలానికి ఉండవలసిన కనీస వసతులు ఏమి కూడా కనబడట్లేదు అదేవిధంగా ఆలోచన చేస్తే ఇక్కడ ఎంపిడిఓ ఆఫీస్ కావచ్చు ఎమ్మార్వో ఆఫీస్ కావచ్చు ఆర్డిఓ ఆఫీస్ కావచ్చు ఈవెన్ పోలీస్ స్టేషన్ కానుంచి అన్ని కూడా కిరాయి గంటా కాబట్టి మరి అభివృద్ధి ఎక్కడ జరిగింది. మాకైతే ఇంక కనబడట్లేదు ఎట్లున్న రోడ్లు కట్టడం ఉన్నాయి కనీసం ఇక్కడ నెట్వర్క్ కూడా సరిగ్గా లేదు మరి అభివృద్ధికి పేరుగా మారిన కేటీఆర్ ఇక్కడ ఏం చేస్తున్నట్లు మన అంటే ఇక్కడ స్థానికంగా నాయకుడు లేకపోవడం వల్ల ఈ అభివృద్ధికి మీరంతా కూడా దూరమైనట్లు కనిపిస్తా ఉన్నది.నాయకుడు అనేటోడు ఎంత దగ్గరగా ఉంటే అభివృద్ధి అంతా బాగా జరుగుతుంది అని చెప్పేసి నేను అనుకుంటా ఉన్నాను ఎందుకంటే మనకు మన నాయకుడు 150 కిలోమీటర్ల దూరంలో ఉండడు కాబట్టి రాబోయే కాలంలో స్థానికంగా ఉన్నోడిని లోకల్ ఉన్నోడిని మాత్రమే మీరందరూ కూడా ఎన్నుకోవాలి ఇప్పుడు ప్రస్తుతం ఉన్న రాజకీయాలు మీరు ఇప్పుడున్న ఎలక్షన్స్ చూస్తే మాత్రము స్థానికంగా ఇప్పుడు పోటీ చేసే వాళ్లంతా కూడా స్థానికేతరులు బిజెపి అయితే నేమి బిఎస్పి అయితేనేమి బీఆర్ఎస్ అయితేనేమి కాంగ్రెస్ అయితేనేమి కూడా ఉన్నత వర్గము మరి ఒక బీసీ బిడ్డగా ఈసారి ఈ ప్రాంతం నుండి పోటీ చేస్తున్న ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుంచి నేను అభ్యర్థిగా పోటీ చేస్తాం కాబట్టి నేను ఒక బీసీ బిడ్డని సిరిసిల్ల వాసవిడిగా ఈ ప్రాంతం మీద నాకే ఎక్కువ హక్కు ఉందని చెప్పేసి నేను అంటా ఉన్నాను అదే విధంగా ఇక్కడి ప్రజలు అనుకుంటే మీరు నన్ను అరగంటలో కలవ గలుగుతారు. లేదు నేనైనా ఒక గంటలో మిమ్మలను కలుసుకోగలుగుతాం ఏ పని చేసిన దగ్గర సంబంధం చూసుకోవాలి ఈసారి స్థానికుడికే అవకాశం ఇవ్వాలని చెప్పేసి ప్రత్యేకంగా వీర్నపల్లి మండల గ్రామస్తులు అయిన గ్రామస్తులు అందరిని కూడా నేను కోరుతున్నాను అదేవిధంగా ఊరు మీద దొంగలు పడ్డారు దొంగలు పడితే మనం ఏం చేస్తాం మనం తరిమికొడతాం ఈసారి ఓట్ల కోసం ఆ దొంగలంతా కూడా ఊరు మీద పడతా ఉన్నారు కాబట్టి ప్రతి ఒక్కరు స్థానికంగా ఉన్న ప్రజలు ఓటుతో ఈ దొంగలకు బుద్ధి చెప్పాలని కోరుకుంటా ఉన్నాను ఈ అవకాశం ఇచ్చిన కాశీం అన్న కి ప్రత్యేకమైన ధన్యవాదములు మళ్లీ వస్తా త్వరలో మనందరం అద్భుతమైన మార్పు కోసం ప్రయత్నం చేస్తా ఉన్నాము కాబట్టి ఇక్కడ యువకులంతా గ్రామస్తులంతా సహకరించి ఈ మార్పులు కూడా మీరందరూ భాగస్వాములు కావాలని చెప్పి కోరుకుంటా ఉన్న అని అన్నారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి సింహం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుండేటి రవితేజ,బొద్దు బాలు,చొప్పదండి నిఖిల్,మసూరి సాయితేజ, వాసం ప్రవీణ్,గుడ్ల అవినాష్ ,అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలను ప్రజల్లోనికి విస్తృతంగా తీసుకువెళ్లాలి

**రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు చేరువుగా ప్రభుత్వ పథకాలు ఉంటాయి**
**మిత్రపక్షాలను కలుపుకొని కాంగ్రెస్ నాయకత్వం ప్రజల్లోనికి వెళ్లాలి..**
**భద్రాచల శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య**




**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 13/ అక్షరం న్యూస్ :**
ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ మరియు మిత్రుల సమావేశంలో భద్రాచలం శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య పాల్గొని మాట్లాడుతూ.నూతనంగా పార్టీలోకి వచ్చిన నాయకులను కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి పరిచయం చేశారు, అన్ని పోలింగ్ బూత్ ఏరియాలలో ఎన్నికల ప్రచారం చేస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకత్వం,కాంగ్రెస్ శ్రేణులు నూతనంగా పార్టీలో చేరినటువంటి వారిని కూడా కలుపుకొని అలాగే వ్యక్తపక్షాల వారిని కూడా కలుపుకొని ప్రజల్లోకి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను విస్తృతంగా తీసుకువెళ్లాలని.
రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీలు అర్హులైన ప్రతి పేదవారికి కచ్చితంగా అమలు అవుతాయని బలంగా చెప్పాలని ఆయన మాట్లాడారు.ప్రజల నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన నాకు వస్తున్న ఆదరణ చూసి బిఆర్ఎస్ నాయకులు తట్టుకోలేక,సోషల్ మీడియా వేదికగా నాపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని, ప్రజలుఅసత్య ప్రచారాలను నమ్మరని.ఈనెల 30వ తారీఖున జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నన్ను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని,ఆ సీతారామచంద్ర ప్రభు,భద్రాచల నియోజకవర్గ ప్రజలు నా వెనుక ఉన్నప్పుడు నా విజయాన్ని ఎవరు ఆపలేరని ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ సమీక్ష సమావేశంలో డిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతరెల రవికుమార్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు బలుసు నాగ సతీష్, తమ్ముళ్ల వెంకటేశ్వర్లు, బత్తుల తిరుపతయ్య, ఎన్.ఎస్.యు.ఐ డివిజన్ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్,యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతిరేల సుధీర్,యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్,చెంచు సుబ్బారావు, రాసమల రాము,టిడిపి నాయకులు కుంచాల రాజారాం, కోనేరు రాము,చిట్టిబాబు, మాజీ సర్పంచ్ భూక్య శ్వేత,మాజీ ఎంపీపీ ఊకే శాంతమ్మ,ఎస్.కె అజీమ్,మహిళా కాంగ్రెస్ నాయకులు పందాల సరిత,వసంతాల రాజేశ్వరి,తుమ్మల రాణి, ఒంగోలు దేవకి,ఎండి ముంతాజ్, జెంజం దేవి,పుట్ట జానకిరాణి,గౌరీ, జగ్గా కుమారి,రూపా దేవి,సోంపాక నీరజ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి జై కొట్టిన రాజుపేట కాలనీ ప్రజలు..

**భద్రాచలం శాసనసభ్యులు,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక..**

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /నవంబర్ 12/ అక్షరం న్యూస్ : లోని రాజంపేట కాలనీకి చెందిన సుమారు 80 కుటుంబాల ప్రజలు శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరడం జరిగింది.కాంగ్రెస్ పార్టీలో చేరిన రాజుపేట కాలనీ ప్రజలు మాట్లాడుతూ..గెలిచిన రోజు నుంచి అనేక రకాలుగా అధికార బి ఆర్ ఎస్ పార్టీ ప్రలోభాలు పెడుతూ, వాటికి లొంగకుండా ఉన్నటువంటి పొదెం వీరయ్య ని అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతున్న సరే...తనను అమ్మి ఓట్లు వేసిన భద్రాచల ప్రజల ప్రజల కోసం, ప్రజల సమస్యల కోసం ఐదేళ్లుగా అలుపెరగని పోరాటం చేస్తున్న నాయకుడు పొదెం వీరన్న అని.ప్రజా సమస్యల కోసం పోరాడే ఆయనను బలపరిచి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పొదెం వీరన్న గెలిపే ధ్యేయంగా కష్టపడేందుకు ఈరోజు కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగిందని.ఊసరవెల్లిలా రంగులు మార్చే బి ఆర్ ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు కంటే, నమ్మిన పార్టీ, కార్యకర్తల కోసం ఏదైనా చేయడానికి దమ్ముగా నిలబడే నాయకుడైన పొదెం విరయ్య ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోగలడని.1000 కోట్లు 100 కోట్లు అని భద్రాచలం ప్రజలను నట్టేట ముంచిన బి ఆర్ ఎస్ పార్టీ మరియు ఆ నాయకులు బలపరిచిన అభ్యర్థిని తరిమి కొట్టి. భద్రాచలం ప్రాంత అన్ని అభివృద్ధి చేసుకోవాలి అంటే, కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి పొదెం వీరయ్య నిఅత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది.పార్టీలోకి ఆహ్వానం తెలిపిన వారిలో.. టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్,భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ చింతరేల రవికుమార్, పొదెం మధు చంద్ర,ఎన్.ఎస్.యు.ఐ డివిజన్ అధ్యక్షులు సరేళ్ళ వెంకటేష్,యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతిరేల సుధీర్,యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్,చెంచు సుబ్బారావు,బలబద్రి మణికంఠ,శీలం రామ్మోహన్ రెడ్డి, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి గుట్టురట్టు ముగ్గురు వ్యక్తులు అరెస్ట్.

- రెండు ద్విచక్ర వాహనాలు
- ఐదు కేజీలు కేజీల గంజాయి పట్టుకున్న ఏడూల్ల బయ్యారం సీఐ శివప్రసాద్..



**భద్రాద్రికొత్తగూడెం, పినపాక, నవంబర్ 13(అక్షరం న్యూస్ ):**
నమ్మదగిన సమాచారంతో ఏడుళ్ల బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్,ఎస్సై సతీష్ మరియు టి ఎస్ ఎస్ పి కానిస్టేబులు బృందం తో బయ్యారం సమీపంలో తనిఖీలు నిర్వహించగా అనుమానంగా కనిపించిన రెండు ద్విచక్ర వాహనదారులను తనిఖీ చేయగా వారి వద్ద నుండి 5 కేజీల గంజాయిని పట్టుకున్నారు .రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని బానోత్ రాజకుమార్ జానంపేట, దుంపటి సాయికుమార్, కురవి ఉమేష్ మణుగూరు చెందిన ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. సీఐ శివప్రసాద్ మాట్లాడుతూ యువత ఈజీ మనకి అలవాటు పడి మాదకద్రవ్యాలను రవాణా చేస్తూ చెడు మార్గాన్ని ఎంచుకుంటున్నారని అలాంటి వారికి కఠిన చర్యలు తప్పవని అన్నారు. మండలంలో ఎక్కడైనా సరే గంజాయి సరఫరా జరుగుతున్నట్లయితే తమకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు.

## అధికార పార్టీ నుండి కాంగ్రెస్ లోకి చేరికలు



**హన్మకొండ జిల్లా /మడికొండ మండలం /అక్షరం న్యూస్ :**
వర్ధన్నపేట నియోజక వర్గంలోని 45వ డివిజన్ లో గల కడిపికొండ, అయోధ్య పురం గ్రామాల నుండి మాజీ బ్లాక్ అధ్యక్షులు నర్మెటి వెంకటరమణ గౌడ్ ఆధ్వర్యంలో కంటెస్టెడ్ కార్పొరేటర్ నూటంగి సతీష్ తో పాటు 30 మంది నాయకులు, యువకులను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కే.ఆర్ నాగరాజు ఆహ్వానించాడు.ఈ కార్యక్రమంలో 45వ డివిజన్ అధ్యక్షులు సట్ల సదానందం గౌడ్ మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి సీనియర్ నాయకులు నాగపురి రాజయ్య శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కట్కూరి రమేష్, బత్తిని విజయగిరి , యూత్ అధ్యక్షులు విలసాగరం రాజు గ్రామ యూత్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్, యువకులు కార్తీక్,సతీష్, బస్కే ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు .

## ఎమ్మెల్యే చల్లాను మరోమారు గెలిపించాలి

**-సర్పంచ్ మాదాసి రజిత రమేష్**



**హనుమకొండ/ఆత్మకూరు, నవంబర్ 13,అక్షరం న్యూస్**
ఆత్మకూర్ మండలం నాగయ్య పల్లి బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు పోగుల సురేందర్ ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మూడోసారి గెలవాలని వీరాంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం గ్రామ సర్పంచ్ రజిత రమేష్ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలసి ప్రచారం చేస్తూ గ్రామం సమగ్ర అభివృద్ధి జరగాలంటే, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాలంటే ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని అత్యధిక అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోగుల సుగుణాకర్ మాజీ సర్పంచ్లు ముల్క రాజు, వార్డు సభ్యులు మాదాసి కృష్ణ ,నేరెళ్ల కమలాకర్, మాదాసి రాజశేఖర్, మాదాసి రవి ,పోగుల రవీందర్, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హౌజుబుజుర్గు లో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం.



**హనుమకొండ/ఆత్మకూరు, నవంబర్ 13,అక్షరం న్యూస్**
హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం హౌజుబుజుర్గు గ్రామంలో పరకాల బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి గెలుపు కొరకు గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్డి యాకుబ్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందాలంటే మరో మారు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లావణ్య బాలకృష్ణ, మండల మైనార్టీ అధ్యక్షుడు షేక్ బాజీ , వార్డు సభ్యులు ఎండి హుస్సేన్, యూత్ అధ్యక్షుడు షేక్ ఖాసిం, షేక్ ఇమామ్,పెండల కరుణాకర్, నేరేళ్ల సునీల్, బషీర్, రజాక్ యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీకి భారీ షాక్

**బీఆర్ఎస్ లో చేరిన ఎల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్**



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 12/అ క్షరంన్యూస్:**
మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీం దర్ రెడ్డి ముఖ్య అనుచరుడు బీజేపీయువ నాయకుడు ఎల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ మత్తమాల ప్రశాంత్ గౌడ్ ఆదివారంబిజెపికి రాజీనామాచేసి టిఆర్ఎస్ లోకి చేరారు వీ రితోపాటు బిజెపియువనాయకుడు అనిల్ నాయక్ పృధ్వి తో పాటు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన సుమారు 20 మంది గౌడ కులానికి చెందిన యువకులు బీఆర్ఎస్ లోకి చేరారు. నూతనంగా పార్టీలోకి చేరిన వారికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాజుల సురేందర్ గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ జాజాల సురేందర్ చేసిన అభి వృద్ధినీ చూసి వీరి ద్వారానే ఎల్లారెడ్డి ని యోజకవర్గం అన్ని రంగాల్లోఅభివృద్ధి చెం దుతుందని బడుగు బలహీన వర్గాలు అభి వృద్ధి చెందుతారని బిఆర్ ఎస్ తోనే అన్ని వర్గాల వారికి సమన్యాయం చెందుతుంద నే ఉద్దేశంతో పార్టీలోకి చేరినట్లు తెలిపారు ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జనార్దన్ గౌడ్ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్య నారాయణ జెడ్ పి టి సి ఉషా గౌడ్ మార్కె ట్ కమిటీ చైర్మన్ కాశీ నారాయణ పార్టీ నా యకులు అశోక్ రెడ్డి కృష్ణ గౌడ్ ఇమ్రాన్ సా జిద్ తదితరులు పార్టీ కార్యకర్తలు పాల్గొ న్నారు

## కొమరం భీం విద్యాలయంలో దీపావళి సంబరాలు

**భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ నవంబర్ 13**
వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీమ్ విద్యాలయం నందు దీపావళి సంబరాలను విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. గిరిజన విద్యార్థులలో ఆనందాన్ని నింపిన దాతలు శివరాజు కిషోర్ (బంక్ కిషోర్) వేములపల్లి ప్రవీణ్ అల్లి ఉమామహేశ్వరరావు తాటి రామకృష్ణ పోలిన రమాదేవి కరుటూరి సతీష్ లకు నిలయ కమిటీ సభ్యులు హృదయ పూర్వకమైన కృతజ్ఞతాభినందనలు తెలియజేశారు.



## హైదరాబాదులో ఉండే వ్యక్తి లోకల్ ఎలా అవుతారు...

**ఇందిరమ్మ రాజ్యం వస్తేనే మన బతుకులకు వెలుగులు**
**ఆత్మీయ సమ్మేళనంలో పొంగులేటి..**



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 13 అక్షరం న్యూస్ :/**
హైదరాబాదులో స్థిరపడి రాజకీయ లబ్ధి కోసం తిరిగి వస్తే ఆ వ్యక్తి లోకల్ ఎలా అవుతాడని, ఇప్పుడు మళ్లీ ఓడిపోతే హైదరాబాద్ కి తిరిగి వెళ్లిపోతాడని పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే కందాలను ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఖమ్మం రూరల్ మండలంలోని రాజీవ్ స్వగృహ కాలనీలో సోమవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళంలో ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం తోనే అందరి బతుకులకు వెలుగు లు వస్తాయన్నారు. ఈసారి అధికారంలోకి వచ్చేది పక్కాకాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు. ఈ విషయాన్ని ఎవరిని అడిగినా చెబుతారనిపేర్కొన్నారు. రాష్ట్రంలోనేకాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ వచ్చేలా తనకుఓటు వేసి గెలిపించాలనికోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు రాయలనాగేశ్వ రావు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, మద్ది మల్లారెడ్డి రామ్మూర్తి నాయక్, ఏనుగు వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి షాక్...

**పొంగులేటి సమక్షంలో నేలకొండపల్లి ఎంపీపీ, పలువురు చేరిక.**



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 13 అక్షరం న్యూస్ :/**
నేలకొండపల్లి మండల ఎంపీపీ వజ్జా రమ్యా ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు పాలేరు నియోజకవర్గ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడంజరిగింది. నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలోని సుమారు 50 కుటుంబాలకు చెందిన వారు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ పార్టీలోకి చేరిన వారందరికీ సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో నంబూరి రామారావు, నంబూరి శ్రీనివాస రావు, నంబూరి నరేంద్ర, నంబూరి నరేష్, కోసూరి పానకాలు, కోసూరి రాజబాబు, పిట్టల నర్సింహారావు, కోసూరి వెంకటేశ్వర్లు, కోసూరి సైదులు, లింగం వీరబాబు, కోసూరి రమేష్, కోసూరి రాంబాబు తదితరులు ఉన్నారు.

## నాది పనిచేసే తత్వం తప్ప, విమర్శించే గుణం కాదు.. కందాల



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 13 అక్షరం న్యూస్ :/**
నన్ను గత ఐదేళ్ల నుంచి మీరు చూస్తున్నారు, ఎదుటివారికి ఆపద వచ్చిన ఆదుకుంటానే తప్ప, ఎదుటి వారిపై ఎలాంటి విమర్శలు చేసే వ్యక్తిని కాదని పాలేరుబిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కందాలఉపేందర్ రెడ్డి అన్నారు. సోమవారం తిరుమలాయపాలెం మండలంలో పలు గ్రామాలలో ఎన్నికల ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా కందాల మాట్లాడుతూ గడిచిన ఈ ఐదు సంవత్సరాలు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రభుత్వ సంక్షేమాలతో పాటు, వ్యక్తిగతంగా ఎన్నో సేవలందించానని అన్నారు. తనపై వ్యక్తిగతంగా ఎవరు ఎన్ని విమర్శలు చేసిన అవి పట్టించుకోనని, ప్రజా సంక్షేమమే నాకు ముఖ్యమని తెలిపారు. మరోసారి ప్రజలు తనను ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరిన్ని సేవలు ప్రజలకు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో
బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి మండలంలో పాలేరు విముక్తి యాత్ర. బీఎస్పీ అభ్యర్థి అల్లిక



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్/ నవంబర్ 13 అక్షరం న్యూస్ :**
పాలేరు విముక్తి యాత్రలో భాగంగా నేలకొండ పల్లిమండలో మంగపురం తండా, నాచేపల్లి ,భైరవునిపల్లి, అజయ్, తండా ,తిరుమలాపురం, కొత్తూరు, గ్రామాలలో బీఎస్పీ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి అల్లిక వెంకటేశ్వరరావు యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు మరియు అగ్రవర్ణాల పేదలు బహుజన రాజ్యాధికారం కోసం ఏనుగు గుర్తు పైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని తనను ఆశీర్వదించాలని తెలిపారు. సమస్యల పైన రాజీలేని పోరాటం చేస్తాననిఅన్నారు. గ్రామాలప్రజలు,కోలాటాలతో,కళాకారులతో, డప్పు బృందాలతో భారీ ఎత్తున స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బిఎస్ పి నాయకులుపీసీవీరస్వామి,బుర్ర ఉపేందర్, ఉప్పల మంజుల,అనిత నియోజకవర్గం నాయకులు ఎన్నబోయిన రమేష్, పాలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ స్వేరో బచ్చలకూరి , తొల్ల వీరస్వామి ,బొడ్డుబాబురావు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ద్వజస్తంభంకు విరాళం అందజేత



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 13/ అక్షరం న్యూస్ :**
పీరంచెరువు జిపి లోని సంఘంసిటీ కాలనీలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో నూతనంగా నిర్మిస్తున్న కాశీవిశ్వేశ్వర స్వామి దేవాలయంకు ద్వజస్తంభంకు లక్ష 50,000 రూపాయలు విరాళం ఇచ్చిన బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి బండ నరేష్ యాదవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్వజస్తంభం ప్రతిష్టాపనకు నగదు అందిచండం అదృష్టం గా భావిస్తున్నట్లు తెలిపారు. అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభం జరగాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. ఈ అవకాశం కలిపించిన కాశీవిశ్వేశ్వరుడు తుల్జా భవాని కమిటీ మెంబర్స్ కీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు వెళుతూజనంతో మమేకమవుతున్న పొంగులేటి కుటుంబ సభ్యులు..

**..ఆ ఐదుగురి ముమ్మర పర్యటన..**
**.నేలకొండపల్లిలో మండలంలో విస్తృత ప్రచారం....**



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 13 అక్షరం న్యూస్:/**
పాలేరు కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆకాంక్షిస్తూ ఆయన కుటుంబ సభ్యులు సోమవారం నేలకొండపల్లి మండలంలోవేర్వేరుగా ముమ్మర ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి, కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను వివరించి.. హస్తం గుర్తుపై ఓటేయాలని కోరారు. ప్రజల నుంచి వీరికి అపూర్వ స్పందన లభించింది. ప్రసాద్ రెడ్డి, శ్రీలక్ష్మి దంపతులు..ప్రజలందరికీ మీ శీనన్న అండగా నిలుస్తారని, బీఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేలా ఘన విజయం అందిద్దామని ఆయన సోదరుడు, కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. సమస్యలన్నీ పరిష్కరించుకుందాం అని తెలిపారు. ఆయనసతీమణి శ్రీలక్ష్మి ఇంటింటికి ప్రచారం చేస్తూపక్కా ఇళ్లు, అన్ని కుటుంబాలకు భరోసా కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు.
పతి కోసం సతి
.పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సతీమణి మాధురి.. అందరినీ పలకరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. పాలేరు రూపురేఖలు మారాలంటే పొంగులేటికి పట్టం కట్టాలని కోరారు.
ఓపికగా వివరిస్తూ హర్ష ముందుకు.. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రజలకు పొంగులేటి తనయుడు హర్ష రెడ్డి సవివరంగా వివరించారు. యువకులను ఉత్సాహ పరుస్తూ.వృద్ధుల సమస్యలు ఓపికగా వి%శీ%టూ ముందుకు కదిలారు. అండగా ఉంటామని అభయం ఇచ్చారు.
హర్షన్న వెంటే. లోహిత్ తమ్ముడు. పొంగులేటి హర్ష రెడ్డి గడపగడపకు తిరుగుతూ ప్రచారం చేయగా.. ప్రసాద్ రెడ్డి కుమారుడు లోహిత్ రెడ్డి కూడా.. వెంట తిరిగారు. హర్షన్నకు తోడుగా తన వంతుగాజనంలో మమేకమయ్యారు.

## శంషాబాద్ మండలంలో ప్రచారం నిర్వహించిన తోకల శ్రీనివాస్ రెడ్డి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 13/ అక్షరం న్యూస్ :**
రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలంలో రషీద్ గూడ , పోషేటి గూడ, హమిధుళ్ల నగర్ , చిన్న గోల్కొండ, పేద గోల్కొండ, సంగీ గూడ, గ్యన్సియ గూడ, గ్రామ పంచాయితీ పరిధిలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి బీజేపీ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలతో పాటు నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిని ఇంటింటికి వివరిస్తూ ఈసారి ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలని కోరారు. తెలంగాణలో ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణలో రాష్ట్రము బీజేపీ పార్టీ భారీ మెజార్టీ తో గెలవడం, బీజేపీ కేంద్ర ఎగరడం ఖాయమన్నారు. రాజేంద్రనగర్ నియోజక వర్గం అభివృద్ధి కావాలంటే బీజేపీ పార్టీ కి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు.

## రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం : కస్తూరి నరేందర్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 13/ అక్షరం న్యూస్ :**
రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్గెలుపు ఖాయమని రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్ అన్నారు. సోమవారం శంషాబాద్ మండలం పెద్ద తూప్రా తాండలో కస్తూరి నరేందర్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే గిరిజనులకు న్యాయం జరిగిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలో నిరుపేద ప్రజల సంక్షేమ బలహీనవర్గాలకు మేలు చేసే విధంగా పథకాలను ఏర్పాటు చేశారని కానీ నేటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో బలహీన వర్గాల సంగతి మరచి బి ఆర్ ఎస్ కార్యకర్తల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని విమర్శించారు.ఈ ఎన్నికలలో కాంగ్రెస్ ని గెలిపించి మంచి రోజులు తెచ్చుకోవాలని తెలియజేసారు. మన ప్రభుత్వం ఎర్పడగానే సేవాలాల్ మహరాజ్ గుడులు నిర్మించుకొని ప్రతీ సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి రాగానే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం

### కస్తూరి నరేందర్

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 13/ అక్షరం న్యూస్ : రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కస్తూరి నరేందర్ అన్నారు. సోమవారం కోకాపేటలో కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణా సౌకర్యం, యువతకు రెండు లక్షల ఉద్యోగాల వరకు భర్తీ చేస్తామని ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూలు ఏర్పాటు చేస్తామని పెళ్లి చేసుకున్న మహిళలకు లక్ష రూపాయల నగదు తో పాటు తులం బంగారం అందజేస్తామన్నారు, ఆసరా పెన్షన్ 4000 వరకు పెంచుతామని అన్నారు. ప్రజలు బీఆర్ ఎస్, బీజేపీలను నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు.
ఈ కార్యక్రమంలో ముంగి జైపాల్, విజయ్ బాబు, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.



## రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీజేపీ గెలుపు ఖాయం : తోకల శ్రీనివాస్‌రెడ్డి

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 13/ అక్షరం న్యూస్ :**
రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ ఎస్ పార్టీకి నూకలు చెల్లిపోయాయని బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం రాజేంద్ర నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీ లల్లో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి బీజేపీ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలతో పాటు నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిని ఇంటింటికి వివరిస్తున్నామన్నారు. ఈసారి ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలని కోరారు. తెలంగాణలో ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణలో రాష్ట్రము బీజేపీ పార్టీ భారీ మెజార్టీ తో గెలవడం, బీజేపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. రాజేంద్ర నగర్ నియోజక వర్గం అభివృద్ధి కావాలంటే బీజేపీ పార్టీ కి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు.

## సాధారణ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

**-వసంతకుమార్ ఐఏఎస్**



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్13/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోసాధారణ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి. సాధారణ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని టీములు కృషి చేయాలని ఎన్నికల సాదారణ పరిశీలకులు పి. వసంతకుమార్ ఐఏఎస్ ఆదేశించారు. ఎన్నికల సంఘం జిల్లాకు నియమించిన సాదారణ పరిశీలకులు సోమవారము ఐడిఓసి కార్యాలయానికి చేరుకోగా వారిని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మరియు అపుర్వ్ చౌహాన్ అదనపు కలెక్టర్ ఎల్బి పూల మొక్క అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పరిశీలకులు సి విజిల్, కంట్రోల్ రూమ్,ఎంసి ఎంసి , మీడియా సెంటర్ ను పరిశీలించారు. జిల్లాలో జరుగుతున్న ఎన్నికల ఏర్పాట్లపై పరిశీలకులకు కలెక్టర్ వివరించారు. జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి తగు ఏర్పాటు చేసినట్లు వివరించారు. గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సి విజిల్ యాప్ ద్వారా ఎన్ని ఫిర్యాదు అందాయని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు సివిజిల్ 58, టోల్ ఫ్రీ నంబర్ కు 796 కాల్స్ రిసీవ్ చేసుకొని ఫిర్యాదు చేసిన వాటిని నమోదు చేసుకుని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఇవిఎం ల మొదటి రాండమైజేషన్ నిర్వహించి నియోజక వర్గం వారిగా పంపించడం జరిగిందని తెలిపారు..

## అభివృద్ధికి నోచుకోని వీరన్న ఆలయం

**గెలిచిన 6 నెలల్లో ఆలయ అభివృద్ధి**
**ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా..**
**హుస్నాబాద్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి**



**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 13 (అక్షరం న్యూస్):**
తెలంగాణలోనే ప్రసిద్ధి చెందిన కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి ఆలయం అభివృద్ధికి నోచుకోవడం లేదని, కేవలం ఆలయ గోడలకు రంగులు మారుతున్నాయి తప్ప.. అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారిందని.. హుస్నాబాద్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మ శ్రీరాం చక్రవర్తి అన్నారు. సోమవారం మండలంలోని కొత్తకొండ,మల్లారం, ధర్మారం, ముస్తఫాపూర్, గొల్లపల్లి, ముత్తారం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా బొమ్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం 9 ఏండ్లుగా చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు. కెసిఆర్ కుటుంబ సభ్యులు ప్రాతినిధ్యం వహించే సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్ నియోజక వర్గాలు మాత్రమే అభివృద్ధి చెందాయని, తెలంగాణ రాష్ట్రంలో మూడు నియోజకవర్గాలు మాత్రమే ఉన్నాయని ప్రశ్నించారు. కరోనా కష్టకాలంలో కేంద్ర ప్రభుత్వం లో ఉన్న బిజెపి మన రాష్ట్రంలో ఉచిత బియ్యం, కరోనా టీకాలు పంపిణీ చేశారని గుర్తు చేశారు. లిక్కర్ స్కామ్ చేసిన కెసిఆర్ బిడ్డ ఆ లిక్కర్ ను తెలంగాణ రాష్ట్రానికి తీసుకువచ్చి బెల్ట్ షాపులు నడుపుతున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం కేవలం లిక్కర్లోనే అభివృద్ధి చెందిందని ఎద్దేవా చేశారు. లిక్కర్ ద్వారా వచ్చిన డబ్బులతో ప్రభుత్వాన్ని నడిపిస్తున్న ఘనత కేవలం కేసీఆర్ కే దక్కిందని స్పష్టం చేశారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే రజాకార్ల పాలన వస్తుందని, బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే బీసీ వర్గానికి చెందిన వ్యక్తిని ముఖ్యమంత్రిని చేస్తానని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పిన మాటలను గుర్తు చేశారు. ఒక్క అవకాశం ఇవ్వండని అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని ప్రజలను కోరారు. చేతులు కాలాక ఆకులు పట్టుకునే పరిస్థితి రావద్దని.. ఒక్కసారి ఆలోచించి ఓటు వేయమని ప్రజలను వేడుకున్నాడు. కొత్తకొండ ను మండలంగా చేయలేని అసమర్థులు బి.ఆర్.ఎస్ నాయకులు అని, స్థానిక బి ఆర్ ఎస్ లీడర్ల వల్లే కొత్తకొండ మండలంగా ఏర్పడడం లేదని అన్నారు. గెలిచిన 6 నెలల్లోనే కొత్తకొండ వీరభద్రుడి ఆలయాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్, దొంగల కొమరయ్య, మాచర్ల కుమారస్వామి, గుండెల్లి శ్రీనివాస్, గోదల సంపత్, శ్రీ రామోజీ శ్రీనివాస్, గుండు సారయ్య, దొంగల వేణు, అంబీర్ కవిత, బండారి కరుణాకర్, పెద్ది శివ, పిల్లి రవీందర్, అయిత సాయి, బొల్లంపల్లి శ్యామ్, నోముల బిక్షపతి, భైరవుని మహేష్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల ఫ్లెక్సీ చించివేత...

**ఇతర పార్టీ నాయకుల పనేనా...?!**

హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 13 (అక్షరం న్యూస్):హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలోని గ్రామ శాఖ అధ్యక్షుడు సిక బాబు ఇంటి సమీపంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల ఫ్లెక్సీ ని గుర్తు తెలియని వ్యక్తులు చించివేయడం కలకలం రేపుతోంది. ఆదివారం రాత్రి ఈ సంఘటన జరగగా, సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. హుస్నాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ ఎన్నికల ప్రచారం నిమిత్తం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేర్చబోయే 6 గ్యారంటీల ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఇది ఓర్వలేని కొంతమంది దుండగులు, కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ప్రజాదరణ ను ఓర్వలేక ఇలాంటి నీచమైన పనులకు తెగబడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అంటున్నారు. ఫ్లెక్సీల చించివేత వెనుక ఎవరి హస్తం ఉంది..?ఇతర పార్టీల నాయకుల పనా..? అన్న విషయం పై పొన్నం ప్రభాకర్ అనుచరులు ఆరా తీస్తున్నారు.



## కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు పట్టణంలో డోర్ టు డోర్



కరీంనగర్ జిల్లా బ్యూరో,13 నవంబర్ (అక్షరం న్యూస్):
కొత్తపల్లి మున్సిపల్ పట్టణంలో కల 12 బూత్ లలో ఇంఛార్జిల ఆధ్వర్యంలో 100 ఓట్ల ఇంఛార్జి లు ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేయడం జరిగింది. సోమవారం కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు పట్టణంలో గల 48, 49, 50, బూతులలో వారి వెంట ఇంటింటికి తిరిగి మంత్రి గంగుల కమలాకర్ చేసిన అభివృద్ధి పనుల గురించి, వివరిస్తూ వారిని ఓట్లు అభ్యర్ధించడం జరిగింది.గంగుల కమలాకర్ నాలుగోసారి భారీ మెజార్టీతో గెలిపిస్తే కొత్తపల్లి మున్సిపల్ పట్టణాన్ని కౌన్సిలర్లు అందరి సహకారంతో మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దాతనని తెలియజేశారు. వీరి వెంట నాయకులు గుణాల రమేష్, మనుపటి వేణుగోపాల్, ఇంఛార్జి లు పొన్నం శ్రీనివాస్, పద్మ, రాజేశం, దూస భూమేశ్, అదిగొప్పుల మల్లేశం,మరియు 100 ఓట్ల ఇన్చార్జిలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హామీలు అన్ని తుంగలో తొక్కిన కేసీఆర్

**నీళ్లు నిధులు నియామకాలు కెసిఆర్ ఫ్యామిలీకి వచ్చాయని నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో 26 డివిజన్ల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది**



కరీంనగర్ జిల్లా బ్యూరో,13 నవంబర్ (అక్షరం న్యూస్):
ఇట్టి సమావేశానికి పార్టీ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ తో పాటు,కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ క్రిస్టోఫర్ తిలక్ హాజరై మాట్లాడుతూతెలంగాణలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కెసిఆర్ దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి మాట మార్చాడని, కేజీ టు పీజీ ఉచిత విద్య దళిత బంధు బీసీ బందు డబుల్ బెడ్ రూమ్ లాంటిహామీలను ఇచ్చి తుంగలో తొక్కారని, కెసిఆర్ హామీలు ఇస్తుంటారు తప్ప అమలు చేయరని, నీళ్లు నిధులు నియామకాలు కెసిఆర్ ఫ్యామిలీకి వచ్చాయని తెలంగాణ ప్రజల సొమ్ముతో బి ఆర్ ఎస్ వాళ్లు ఫామ్ హౌస్ లు కట్టుకుంటున్నారని రసమయి బాలకిషన్ 35 ఎకరాలలో పచ్చటి పొలాల మధ్య స్విమ్మింగ్ ఫూల్ తో కూడిన ఫామ్ హౌస్ కట్టుకున్నాడని ,ఇలా తెలంగాణలో ఒక్కోమంత్రికి పది ఫామ్ హౌస్ లు ఉన్నాయి, కరీంనగర్ నుండి హైదరాబాద్ వెళ్లే దారిలో సెవెన్ హిల్స్ హొటల్ వద్ద షామీర్ పేటలో స్థానిక మంత్రి గంగుల కమలాకర్ కు పెద్ద ఫామ్ హౌస్ ఉంది, అది ఎవరి సొమ్ముతో కట్టుకున్నాడు ప్రజల సొమ్ముతో, కెసి ఆర్ రెండు లక్షల ఉద్యోగులు ఇస్తామని చెప్పి ఇచ్చాడా ?, కెసిఆర్ నటుడు అయితే మోడీ మహానటుడు, కరీంనగర్లో గంగుల కమలాకర్ నటుడు అయితే బండి సంజయ్ మహానటుడు, పురుమల్ల శ్రీనివాస్ ప్రజల మనిషి, అని సోనియా గాంధీ గారు ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకువెళ్లి అభ్యర్థి గెలుపుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నేను రోహిత్ రావు వైద్యుల అంజన్ కుమార్ సమద్ నవాబ్ ఏం డి తాజ్ పడాల రాహుల్ శ్రావణ్ నాయక్ కొరివి అరుణ్ కుమార్ మునిగంటి అనిల్ అబ్దుల్ రెహమాన్ మల్యాల సుజిత్ కుమార్ సిరాజ్ హుస్సేన్ ఎస్ఏ మోసిన్ లింగంపల్లి బాబు సయ్యద్ అఖిల్ మన్నె జీవన్ కుర్ర పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీకి భారీ షాక్

**బీఆర్ఎస్ లో చేరిన ఎల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ :ప్రశాంత్ గౌడ్**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 13/అ క్షరంన్యూస్ :మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి ముఖ్య అనుచరుడు బీజేపీయువ నాయకుడు ఎల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ మత్త మాల ప్రశాంత్ గౌడ్ ఆదివారం బిజెపికి రాజీనామాచేసి టి ఆర్ఎస్ లోకి చేరారు వీ రితోపాటు బిజెపియువనాయకుడు అనిల్ నాయక్ పృధ్వి తో పాటు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన సుమారు 20 మంది గౌడ కులానికి చెందిన యువకు లు బీఆర్ఎస్ లోకి చేరారు. నూతనంగా పార్టీలోకి చేరిన వా రికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాజుల సురేందర్ గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ జాజాల సురేందర్ చేసిన అభి వృద్ధినీ చూసి వీరి ద్వారానే ఎల్లారెడ్డి ని యోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెం దుతుందని బడుగు బలహీన వర్గాలు అభి వృద్ధి చెందుతారని బిఆర్ ఎస్ తోనే అన్ని వర్గాల వారికి స మన్యాయం చెందుతుంద నే ఉద్దేశంతో పార్టీలోకి చేరినట్లు తెలిపారు ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జనార్దన్ గౌడ్ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్య నారాయణ జెడ్ పి టి సి ఉషా గౌడ్ మార్కె ట్ కమిటీ చైర్మన్ కాశీ నారాయణ పార్టీ నా యకులు అశోక్ రెడ్డి కృష్ణ గౌడ్ ఇమ్రాన్ సాజిద్ తదితరు లు పార్టీ కార్యకర్తలు పాల్గొ న్నారు.

# కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు ప్రయోజనం

- అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం
- హుజూరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి వొడితల ప్రణవ్
- కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులై తరలివస్తున్న బీఆర్ఎస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత



కరీంనగర్ జిల్లా బ్యూరో, హుజురాబాద్ నవంబర్ 13 (అక్షరం న్యూస్): తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలోని అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూరుతుందని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హుజూరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి వొడితల ప్రణవ్ అన్నారు. సింగాపూర్ గ్రామంలోని వొడితల ప్రణవ్ నివాసంలో ఆదివారం సాయంత్రం వీణవంక మండల అధ్యక్షుడుశ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో మామిడాలపల్లి, మల్లారెడ్డిపల్లి గ్రామాల నుంచి 100 మంది. సోమవారం హుజూరాబాద్ మండల అధ్యక్షులు కొల్లూరి కిరణ్ ఆధ్వర్యంలో పోతిరెడ్డిపేటకు చెందిన కంకణాల శ్రీనివాస్ తో పాటు 50 మంది. రంగాపూర్ కు చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్ కుంట తిరుపతి రెడ్డితో పాటు 30 మంది, పట్టణ మహిళా అధ్యక్షురాలు యేముల పుష్పలత ఆధ్వర్యంలో బీఆర్ఎస్, బీజేపీలకు చెందిన సుమారు 100 మంది మహిళలు. తుమ్మనపల్లికి చెందిన 30 మంది యువకులు, హుజూరాబాద్ బీఆర్ఎస్ వై జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ మార్కెట్ డైరెక్టర్ మహమ్మద్ ఖలీద్ హుస్సేన్, 15వ వార్డు బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఉప్పు శ్రీనివాస్, 2వ వార్డుకు చెందిన ఎస్కె జలీల్, కేసిఆర్ సేవాదళ్ పట్టణ శాఖ అధ్యక్షులు ఉప్పులపల్లి చంద్రశేఖర్, మున్నూరుకాపు జిల్లా నాయకులు రావులు రాజేష్, ఇల్లందకుంట మండల అధ్యక్షులు రామారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య, యూత్ కాంగ్రెస్ గంగారపు మహేష్ ఆధ్వర్యంలో 50 మంది బీఆర్ఎస్, బీజేపీలకు చెందిన నాయకులు, వీణవంక మండలం కనపర్తి గ్రామ అధ్యక్షులు ఆలేటి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో యూత్ అధ్యక్షుడు ప్రసాద్, సీనియర్ నాయకులు పత్తి సమ్మిరెడ్డిలతో పాటు 50 మంది కార్యకర్తలు, కమలాపూర్ మండలం మర్రిపెల్లిగూడెం మాజీ ఉపసర్పంచ్ గట్టు శ్రీధర్ పాటు 20 మంది కార్యకర్తలు, కమలాపూర్ 20 మంది, కానిపర్తి గ్రామం నుంచి 20 మంది శ్రీకాంత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరగా వీరికి వొడితల ప్రణవ్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీపై అభిమానం, నమ్మకంతో వస్తున్న నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ...రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కేసిఆర్ అవినీతి పాలన నడుస్తోందని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని, మంచి పాలన కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు వంద శాతం కట్టుబడి పని చె స్తుందన్నారు. అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతి నెల 2500, రూ.500 గ్యాస్ సిలిండర్. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం. రైతు భరోసా కింద రైతులు. కౌలు రైతులకు 15 వేలు, వ్యవసాయ కూలీలకు 12వేలు, వరి పంటకు 500 బోనస్ అందుతుందన్నారు. గృహ జ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, ఇల్లు లేని వారికి ఇంటి స్థలంతో పాటు 50 లక్షలు. ఉద్యమకారులకు 250 చ.గ ఇంటి స్థలం, యువ వికాసం కింద విద్యార్ధులకు 5 లక్షల విద్యా భరోసా కార్డులు, ప్రతి మండలంలో ఇంట ర్నేషనల్ స్కూల్స్, చేయూత కింద వృద్ధులకు, వికలాంగులకు 4వేల పెన్షన్. 10 లక్షల ఆరోగ్య శ్రీ బీమా కల్పిస్తామన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో సొంత ఖర్చులతో ప్రతి మండలానికి స్టడీ సెంటర్. గ్రంధాలయాలను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. మహిళలు, యువకులు, ఓటర్లు ఆలోచించి మీ బిడ్డగా నిండు మనసుతో దీవించి హస్తం గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీపీ

**కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్.**



కరీంనగర్, మానకొండూరు నవంబర్ 13 (అక్షరం న్యూస్)
కరీంనగర్ కమీషనరేట్ లో గల మానకొండూరు పోలీస్ స్టేషన్ ను సోమవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఆకస్మిక తనిఖీచేశారు.పోలీస్ స్టేషన్ లోని పలు రికార్డులను పరిశీలించారు.నేరస్థుల, రౌడీ షీటర్ల వివరాలు సీఐ రాజ్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు.వీలైనంత ఎక్కువగా ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్, వాహన తనిఖీలు,మండలంలో నిర్వహించి ఓటర్ల కు భద్రతా భావాన్ని కలిగించాలన్నారు.పోలీస్ స్టేషన్ లో ఉన్న సిబ్బందితో వారికి కేటాయించబడ్డ ప్రాంత పరిధి గురించి అడిగి తెలుసుకున్నారు.రానున్న రోజుల్లో ఎన్నికల ప్రచారం ఎక్కువగా జరగనున్నందున అక్టివ్ గా ఉత్సాహంతో పనిచేయాలన్నారు.మోడల్ కోడ్ ఉల్లంఘనలపై దృష్టి పెట్టాలని, గుర్తిస్తే వెంటనే కేసులు నమోదు చేయాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో గల సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసుకున్నారు.గతంలో ఎన్నికల సమయంలో గొడవలు చేసిన లేదా అల్లర్లను సృష్టించి, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి, ఓటర్లను ప్రభావితం చేసే ఎన్నికల నేరస్థులపై, రౌడీ షీటర్ల పై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని, వారిని సంబంధిత అధికారుల ఎదుట బైండోవర్ చేయాలనీ, ఉల్లంఘిస్తే బౌండ్ డౌన్ చేసి పూచికత్తు సొమ్ము మొత్తాన్ని జప్తు చేయాల్సి వస్తుందని, జైలు శిక్ష కూడా విధించబడుతుందని వారికి తెలపాలన్నారు.వారి కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే శాఖపరమైన చర్యలు తప్పవన్నారు.క్షేత్ర స్థాయిలో ఎన్నికల నియమావళిని రాజకీయ పార్టీలకు, వ్యక్తులకు అతీతంగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పక్కాగా అమలు పరచాలన్నారు. మాన కొండూరు ఎస్. హెచ్. ఓ. ఇన్స్పెక్టర్ మాదాడి రాజ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఒకసారి ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

**బిజెపి పార్టీ అభ్యర్థి వడ్డేపల్లి సుభాష్ రెడ్డి**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 13/అక్షరం న్యూస్: తనకు ఆశీర్వదించి ఒకసా రి అవకాశం కల్పించాలని ఎల్లారెడ్డి నియో జకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని బి జెపి అభ్యర్థి వడ్డేపల్లి సుభాష్ రెడ్డిఅన్నారు సోమవారంగాంధారి మండలం ముదెల్లి, న ర్సాపూర్, హేముల నాయక్ తండ, వెంక టాపూర్, వెంకటాపూర్ తాండలలో ఆయ న తన ప్రచారాన్ని కొనసాగించారు కమలం పువ్వు గుర్తు కు ఓటు వేసి భారీ మెజారి టీతో గెలిపించాలని ఆయన కోరారు ప్రచా రంలో జనాలు సుభాష్ రెడ్డి అందించిన సే వలను గుర్తిస్తూ ఆయనకు అండగా నిలు స్తున్నారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిజెపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న కవ్వంపల్లి

- బ్రహ్మరథం పడుతున్న మహిళలు ప్రజలు..
- పోలం మల్లేష్ ఆధ్వర్యంలో భారీగా చేరికలు...



కరీంనగర్, తిమ్మాపూర్ నవంబర్ 13 (అక్షరం న్యూస్)
మానకొండూరు నియోజక వర్గంలో బీఆర్ఎస్ కు రెండు సార్లు అవకాశం ఇచ్చి చూసా మని ఒక్కసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని మానకొండూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.తిమ్మాపూర్ మండలం కొత్తపెల్లి, మహాత్మానగర్, రామకృష్ణ కాలనీలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.మిత్ర డెవలపర్స్ పొలం మల్లేషం ఆధ్వర్యంలో 150 మంది ఇతర పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టి లో చేరగా ఈ సందర్భంగా వారికి కవ్వంపల్లి సత్యనారాయణ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.సుభాష్ నగర్ నుండి రామకృష్ణ కాలనీ వరకు భారి ర్యాలీగా మహిళలు కోలాటాలతో ఘన స్వాగతం పలికారు.అనంతరం రామకృష్ణ కాలనీలో ఏర్పాటుచేసిన సమావేశంలో కవ్వంపల్లి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాల పాలనలో నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి శూన్యమన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసి చూపిస్తామన్నారు.చెయ్యి గుర్తుకు ఓటు వేసే భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కవ్వంపల్లి కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మొరపల్లి రమణారెడ్డి, గోగురి నరసింహారెడ్డి, శ్రీగిరి రంగారావు, గంకిడి లక్ష్మారెడ్డి, ధన్నమనేని సురేందర్ రావు, ఇనుకొండ వీర చంద్రారెడ్డి, పొలం మల్లేష్ యాదవ్, మాచర్ల అంజయ్య, గవ్వ రవిందర్ రెడ్డి, గవ్వ రాజేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తా

**1 రూపాయి జీతంతో పనిచేస్తా**

ఎల్లారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి మదన్ మోహన్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 13/అక్షరం న్యూస్బీ నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండి కేవలంఒక రూపా యి వేతనం తీసుకొని ప్రజలకు సేవ చేస్తాన ని ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అ భ్యర్థి మదన్మోహన్ అన్నారు సోమవారం నాగిరెడ్డిపేట మండలంలోని వదలపర్తి చీ నూరు వాడి గోలిలింగాల నాగిరెడ్డిపేట బం జారా లింగంపల్లి వెంకంపల్లి తాండూర్ అ క్కంపల్లి గ్రామాలలో గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ6 గ్యారెంటీలను వివరిస్తూ త న ప్రచారాన్ని కొనసాగించారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలోనిప్రతి మండల కేంద్రంలో హెల్త్ సెంటర్ ఏర్పాటుచేసి అందిన ఫిర్యాదుల ను 24 గంటలలో పరిష్కరిస్తానని తెలి పారు మండల కేంద్రానికొక కాల్ సెంటర్ ను ఏర్పాటు చేసి ప్రజా సమస్యలపై ఫిర్యా దులను స్వీకరించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారుకరోనా సమయంలో ప్రాణాలను తెగించి వైద్య సేవలు అందించాననిఆక్సి జన్ సిలిండర్లు మందులు అంబులెన్స్ సే వలను అందించి ప్రజల ప్రాణాలను కాపా డాలని పేర్కొన్నారుకరోనా సమయంలో ఎమ్మెల్యే సురేందర్ పత్తా లేకుండా పోయా డన్నారు.పోడు పట్టాల సమస్యల పరిష్కా రంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని పే ర్కొన్నారు. ప్రజలకు పక్కా ఇండ్ల నిర్మాణం యువతకి ఉపాధి ఉద్యోగ అవకాశాలునీటి సమస్య రోడ్ల నిర్మాణం తన ముందున్న ప్ర థమ కర్తవ్యాలని వాటిని పరిష్కరించి మా ట నిలబెట్టుకుంటానని ఆయన ఈ సంద ర్భంగా హామీ ఇచ్చారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రాధాన్యం కల్పించి తనకు వచ్చే వేతనంలో ఒక్క రూపాయి మాత్రమే తీసుకొని మిగతా వేతనంతో పేదలకు ఇళ్ల నిర్మాణం చేపడతానని అన్నారు .

# ఎమ్మెల్యే రసమయిపై అబద్ధ ప్రచారాలు మానుకోవాలి

**సుడా చైర్మన్ జి.వి రామకృష్ణారావు**



కరీంనగర్, తిమ్మాపూర్ నవంబర్ 13 (అక్షరం న్యూస్)

మానకొండూర్ మండలకేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సుడా చైర్మెన్ జి.వి రామకృష్ణారావు మాట్లాడుతూ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నామినేషన్ దాఖలు చేసిన పత్రాలను ఎటువంటి ఆటంకాలు లేకుండా రిటర్నింగ్ అధికారి అంగీకరించారని, కానీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ, రసమయి పై బెజ్జంకి పోలీస్ స్టేషన్ లో ఎఫ్ఐఆర్ కాపీ ఉందనీ, గుండారంలో రసమయి కొన్న భూములను అఫిడవిట్ లో తెలుపలేదనీ ఎలక్షన్ కమిటీకి ఫిర్యాదు చేశారన్నారు.ఆయన చెప్పినట్లు బెజ్జంకి పోలీస్ స్టేషన్ లో ఎటువంటి కేసులు లేవని, 29-4-2023న బ్లాక్ ఆఫ్ ఎవిడెన్స్ కింద కరీంనగర్ ఏసీపి క్లోస్ చేయడం జరిగిందని. రసమయిపై గాని తన కుటుంబ సభ్యులపై గానీ ఎటువంటి ఆస్తులు ఉన్నాయో అఫిడవిట్ లో స్పష్టంగా తెలియజేశారన్నారు. రెవెన్యూ భాషలో ఉన్న అక్షరాలు కూడా తెలియని కవ్వంపల్లి డాక్టర్ ఎలా పాసయ్యాడో అర్థం కావడం లేదని, ఎన్నికల్లో రసమయిని ఎదుర్కొనే ధైర్యం లేక తప్పుడు ఫిర్యాదు చేసి ఇబ్బందులకు గురి చేయాలని చూస్తున్నాడని, తోటి దళితుడిపై ప్రజాస్వామ్య బద్ధంగా గెలవాలన్నారు. కవ్వంపల్లి ఆయన సతీమణి ధాఖలు చేసిన అఫిడవిట్ పత్రాల్లోనే తప్పుడు సమాచారం ఉందని,ఇద్దరి ఇన్కంటాక్స్ రిటర్న్ పై విభేదాలున్నాయని, ఎలక్షన్ అయిపోగానే ఎలక్షన్ కమిటీకి, హైకోర్టు లో ఎలక్షన్ పిటీషన్ దాఖలు చేస్తామని.వారు భవిష్యత్తులో ఎలక్షన్లలో పోటీ చేయని పరిస్థితి వస్తుందన్నారు.పార్టీలు మారుకుంటూ నోట్లకట్టలతో పట్టుబడ్డ తెలంగాణ వ్యతిరేకైన రేవంత్ రెడ్డి పంచన చేరాడన్నారు.కొందరు కాంగ్రెస్ చిల్లర నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తూ రసమయి నామినేషన్ పత్రాలు ఆగిపోయాయని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి రసమయిని బద్నాం చేస్తున్నారని వారిపై కూడా కేసులు పెడతామన్నారు.వేదికలపై తోటి దళితుని కుటుంబ సభ్యులను అవమానిస్తూ మాట్లాడడం మంచిది కాదన్నారు. కవ్వంపల్లి మాట్లాడేటప్పుడు బాషను అదుపులో ఉంచుకోవాలని లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.రసమయిని ఎదుర్కొనే ధైర్యం లేకపోతే ఓటమిని అంగీకరించి ఎన్నికల నుండి ఉపసంహరించుకోవాలని, అంతేగాని పిచ్చి కూతలు కూస్తే బాగుండదని తప్పుడు ఫిర్యాదు చేసినందుకు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తాళ్ళపల్లి శేఖర్ గౌడ్, శంకరపట్నం మండల అధ్యక్షుడు మహిపాల్, సర్పంచ్ దేవ సత్తీష్ రెడ్డి, సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# గడపగడపకు వెళుతూ... జనంతో మమేకమవుతూ..

**పొంగులేటి కుటుంబ సభ్యులు..ఆ ఐదుగురి ముమ్మర పర్యటన...**

**నేలకొండపల్లిలో విస్తృత ప్రచారం..**



ఖమ్మం/తల్లాడ నవంబర్ 13 (అక్షరంన్యూస్)

నేలకొండపల్లి: పాలేరు కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆకాంక్షిస్తూ ఆయన కుటుంబ సభ్యులు సోమవారం నేలకొండపల్లిలో వేర్వేరుగా ముమ్మర ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి, కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను వివరించి.. హస్తం గుర్తుపై ఓటేయాలని కోరారు. ప్రజల నుంచి వీరికి అపూర్వ స్పందన లభించింది. ప్రసాద్ రెడ్డి, శ్రీలక్ష్మి దంపతులు.. ప్రజలందరికీ మీ శీనన్న అండగా నిలుస్తారని, బీఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేలా ఘన విజయం అందిద్దామని ఆయన సోదరుడు, కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. సమస్యలన్నీ పరిష్కరించుకుందాం అని తెలిపారు. ఈయన సతీమణి శ్రీలక్ష్మి ప్రచారం చేస్తూ..పక్కా ఇళ్లు, అన్ని కుటుంబాలకు భరోసా కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు. పతి కోసం సతి..: పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సతీమణి మాధురి.. అందరినీ పలకరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. పాలేరు రూపురేఖలు మారాలంటే పొంగులేటికి పట్టం కట్టాలని కోరారు. ఓపికగా వివరిస్తూ హర్ష ముందుకు..: కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రజలకు పొంగులేటి తనయుడు హర్ష రెడ్డి సవివరంగా వివరించారు. యువకులను ఉత్సాహ పరుస్తూ..వృద్ధుల సమస్యలు ఓపికగా వి%శీ%టూ ముందుకు కదిలారు. అండగా ఉంటామని అభయం ఇచ్చారు. హర్షన్న వెంటే.. లోహిత్ తమ్ముడు..: పొంగులేటి హర్ష రెడ్డి గడపగడపకు తిరుగుతూ ప్రచారం చేయగా.. ప్రసాద్ రెడ్డి కుమారుడు లోహిత్ రెడ్డి కూడా.. వెంట తిరిగారు. హర్షన్నకు తోడుగా తన వంతుగా.. జనంలో మమేకమయ్యారు.

# శీనన్న పక్కా లోకల్...

- జిల్లాలోనే పుట్టి పెరిగా... ఎంపీగా గెలిచింది ఇక్కడే...
- ఎమ్మెల్యేగా గెలవబోయేది ఇక్కడే....
- రాజకీయ లబ్దికోసం తిరిగి వస్తే లోకల్ ఎలా అవుతాడు..
- ఖమ్మం రూరల్ మండల ఎన్నికల ప్రచారంలో పొంగులేటి

ఖమ్మం/తల్లాడ నవంబర్ 13 (అక్షరంన్యూస్)



ఖమ్మం రూరల్ : శీనన్నగా మీ అందరికీ సుపరిచితుడిని అయిన నేను.... ఖమ్మంజిల్లాలోనే పుట్టి పెరిగా...రాజకీయాలను కూడా ఇక్కడ నుంచి మొదలుపెట్టి ఖమ్మం ఎంపీగా మీ దీవెనలతో గెలిచా.... ఇప్పుడు జరగబోయే ఎన్నికల్లో కూడా మీ ఆశీస్సులు... దీవెనెలతో ఎమ్మెల్యేగా నేను గెలవబోయేది కూడా ఇక్కడే .... అతని లాగా ఇక్కడ పుట్టి ఎక్కడో స్థిరపడి... రాజకీయ లబ్దికోసం తిరిగి రాలేదు... అలాంటి వ్యక్తి లోకల్ ఎలా అవుతాడు... ఓడిపోతే మళ్లీ తట్టబుట్ట సర్దుకుని తిరిగి హైదరాబాద్ కే వెళ్తాడంటూ కందాల ఉపేందర్ పై పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఘాటు విమర్శలు చేశారు. ఖమ్మం రూరల్ మండలంలోని గుర్రాల పాడు, చిన్న వెంకటగిరి, గుదిమళ్ల పంచాయితీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి చోటా స్థానికులు పొంగులేటి పూలతో, కోలాట నృత్యాలతో, డప్పు చప్పుళ్లతో ఘనస్వాగతం పలికారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను వివరిస్తూ... ప్రజలకు అభివాదం చేస్తూ పొంగులేటి ముందుకు సాగారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గానికి ఏం చేశాడో... మళ్లీ గెలిస్తే ఏం చేయబోతాడో చెప్పకుండా స్థానికుడు, స్థానికేతరుడు అనే వివాదానికి తెరలేపింది కందాలనేనని గుర్తు చేశారు. ఎక్కడో డబ్బులు సంపాదించుకుని తాను ఇక్కడకు రాలేదని ఇక్కడే పుట్టి పెరిగి రాజకీయాల్లోకి వచ్చానని ఈ విషయం ఉమ్మడి ఖమ్మంజిల్లా యావత్తు ప్రజానీకానికి తెలుసునన్నారు. ఇందిరమ్మ రాజ్యం కోసం హస్తం గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దినేని బేబి స్వర్ణకుమారి, రాయల నాగేశ్వరరావు, మద్ది శ్రీనివాస రెడ్డి, ధరావత్ రామ్మూర్తి నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి, బైరు హరినాథ్ బాబు, మద్ది మల్లా రెడ్డి, కన్నెటి వెంకన్న, గోనె భుజంగ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, బొల్లం వెంకన్న, మెండె వెంకటేష్ యాదవ్, భద్రకాళి, రానేరు మురళి, పేరం శ్రీను, వెంకటేశ్వర్లు, మహేష్, సీపీఐ నాయకులు మహ్మద్ మౌలానా తదితరులున్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు



ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 13 (అక్షరం న్యూస్) సోమవారం

పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఓదెల మండలం భీమారిపల్లి గ్రామానికి చెందిన బీజేపీ మరియు కాంగ్రెస్ పార్టీ కి చెందిన నాయకులు, మహిళలు బీజేపీ మాజీ మండలాధ్యక్షుడు తొట్ల సతీష్ యాదవ్, కృష్ణ యాదవ్, రవి కిరణ్, శివ, రాఖి, రవి, తిరుపతి, కుమార్, కొమురయ్య,రమేష్, ఆదిత్య, అభి వార్డు సభ్యులు కృష్ణ వేణి, పుష్పలత, భాగ్య, ఒదక్క, మంజుల, లక్ష్మీ, రాజమ్మ, లలిత, విమల, పూజిత, రాజేశ్వరి సునీత, రజిత లు పెద్దపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో ఆకుల మహేందర్ ఎంపీటీసీ ఐరెడ్డి సరోజన - కిషన్ రెడ్డి,, చెనవేన మొండయ్య, జంగ మధు, మాట్ల రాజయ్య తదితరులున్నారు

## బీఆర్ఎస్ తోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యం

- ఓటుతో పాటు నోటు ఇచ్చి గెలిపించిన ఘనత నియోజకవర్గ ప్రజలదే
- ఈనెల 15న జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి
- ఎల్లారెడ్డిఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి: జాజాల సురేందర్



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/నవంబర్ 13/అక్షరం న్యూస్:ఎల్లారెడ్డి నియోజక వర్గంలో కోట్ల రూపాయల నిధులతో ఎన్నో అభివృ ద్ధి పనులను చేపట్టడం జరిగిందని కేవలం బీఆర్ఎస్ తోనే అన్ని వర్గాల అభివృద్ధి సా ధ్యమని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ అ భ్యర్థి జాజాల సురేందర్ అన్నారు సోమవా రంతనఫామ్ హౌస్ లో ఏర్పాటు చేసిన వి లేకరుల సమావేశం మాట్లాడుతూ అభివృ ద్ధి సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ తోనే సా ధ్యమని దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధం గా సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని వెల్లడించారు చేప డుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలు స్వచ్ఛందంగా బీఆర్ఎ స్ లో చేరుతున్నారని తెలిపారు అభివృద్ధి సంక్షేమ పథకాల రాష్ట్రంగా తెలంగాణను ముందుకు తీసుకు వెళుతున్న ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు మరింతగా బలోపేతం చేయాలని కోరారు గతంతో పోలిస్తే పట్టణాలు గ్రామాల్లో అ భివృద్ధి కండ్లకు కనిపిస్తుందని తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో రైతులకు 24 గంటల ఉచిత కరెంటు సరఫరాచేసి సమయానికి నాణ్యమైన విత్తనాలను ఎరువులను అం దించి వారికి రైతుబంధు రైతు బీమా సౌక ర్యం కల్పించిన ఘనత రాష్ట్ర ముఖ్యమం త్రి కేసీఆర్ దేనని పేర్కొన్నారు గతంలో తె లంగాణ రాష్ట్రంలో 65 లక్షల మెట్రిక్ ట న్నుల వరి ధాన్యం పండేదని ఈరోజు3 కో ట్ల పైచిలుకు మెట్రిక్ టన్నుల ధాన్యం పం డించే స్థాయికి చేరుకున్నామని తెలిపారు రైతులు దళారుల బారినపడి మోసపోకూ డదనే ఉద్దేశంతో ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల నుండి మొత్తం ధాన్యాన్ని గిట్టుబాటు ధర చెల్లించి ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపా రు ప్రతిపక్ష పార్టీలు జెండా ఎజెండాలను పక్కనపెట్టి కేవలం బి.ఆర్.ఎస్ పై ఆరోపణ లు చేస్తున్నారని మండిపడ్డారు ప్రతిపక్ష పా ర్టీల డబ్బులకు మందు బాటిళ్లకు వారి ప్ర లోభాలకు గురికాకుండా ప్రజలు వారి ఎ త్తుగడలను చిత్తు చేస్తూ చిత్తుచిత్తుగా ఓ డించాలని అన్నారు గత పాలకుల వల్ల ఎ ల్లారెడ్డి అభివృద్ధి చెందలేదని తన హయాం లో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం కొన సాగుతుందని త్వరలోనే సేవలు కూడా అందుబాటులోకి వస్తాయని తెలిపారు గ తంలో తండాలకు సరైన రోడ్డు సౌకర్యం లే క ప్రజలుఎంతో ఇబ్బందులు ఎదుర్కొనే వా రని నేడు సాధించుకున్న తెలంగాణలోసీసీ రోడ్ల సౌకర్యం కల్పించి తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత బీఆ ర్ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు ఎల్లారెడ్డి పట్టణంలో ఈ నెల 15న జరిగే కేసీఆర్ ప్ర జా ఆశీర్వాద సభకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని సూచించారు .బీఆర్ఎస్ నాయకుడు మా జీ ఎమ్మెల్యే జనార్దన్ గౌడ్ జడ్పిటిసిలు ఉ షా గౌడ్ మనోహర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మార్కెట్ క మిటీ చైర్మన్ కాశీ నారాయణ పి ఎస్ ఎస్ చైర్మన్ ఏగుల నర్సింలు తదితరులు ము న్సిపల్ కౌన్సిలర్లు పార్టీ నాయకులు కార్యక ర్తలు పాల్గొన్నారు

# ప్రచారంలో కాంగ్రెస్ పరుగులు

- అడుగడుగునా జన నీరాజనం, స్వచ్ఛందంగా వచ్చి కలుస్తున్న జనం, రోజురోజుకు పెరుగుతున్న చేరికలు
- అసెంబ్లీలో ఎమ్మెల్యే గా అడుగు పెట్టేది పురుమల్ల శ్రీనన్నే అని జనం మాట



కరీంనగర్ జిల్లా బ్యూరో,13 నవంబర్ (అక్షరం న్యూస్):

కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పురుమల్ల శీనన్న కు అడుగ డుగునా జనం నీరాజనాలు పలుకుతున్నారు. కరీంనగర్ నియోజకవర్గం ప్రజలంతా మాస్ లీడర్ పురుమల్ల కే తమ అభయహస్తం ప్రకటించారు. ఇప్పటికే పురుమల్ల శ్రీనివాస్ ప్రచారం లో దూసుకెళ్తున్నారు. కాపు, మరోపక్క బీసీ నినాదం కలిసివచ్చే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. గంగుల 10 ఏండ్ల పాలనలో విసుగు చెందిన కరీంనగర్ ఓటర్లు పురుమల్ల శ్రీనివాస్ కు జై కొడుతున్నారు. ఉద్యమం లో 14 సంవత్సరాలు పోరాడిన నాటి టిఆర్ఎస్ నేటి బిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులను దూరం పెట్టిన గంగుల, కమలాకర్ అనుచరుల వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్న వారందరూ నేడు ఏకమయ్యారు, వారి వంతుగా పురుమల్ల శ్రీనివాసును గెలిపించడానికి కృషి చేస్తున్నారు.. పురుమళ్ళ శ్రీనివాస్ యొక్క మంచితనాన్ని చూసి అన్నా మీకు భాసట గా మేము ఉన్నాం, నీవెంట మేం నడుస్తామాంటూ యువత స్వచ్ఛందంగా ముందుకొచ్చి అభయహస్తం అందిస్తున్నారు. ప్రచారంలో భాగంగా నియోజకవర్గ ప్రజలకు వెన్నుదన్నుగా తాను ఉంటానంటూ పురుమల్ల శ్రీనివాస్ ప్రచారంలో ముందుకు దుసుకుపోతున్నాడు. ప్రతి ఒక్క సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇస్తూ ముందుకు కదులుతున్నారు. పురమళ్ళ స్పీడు ను గంగుల తట్టుకోవడం కష్టతరంగా మారింది. నియోజక వర్గం లో కాంగ్రెస్ హావా చూసి గంగుల సేన తల పట్టు కుంటోంది. కరీంనగర్ లో పురుమల్ల శ్రీనివాస్ కే విజయ అవకాశాలు మెండుగా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ముమ్మరంగా గ్రామ గ్రామాన ప్రచారం చేస్తున్నారు. నియోజకవర్గంలో అత్యధిక శాతం బీసీలే ఉండడం, అందులో బీసీ లోని అన్ని జాతులు తనకు తోడుంటామని హామీ ఇవ్వడం జరుగుతుంది, ముస్లిం సోదరురులు నూటికి నూరు శాతం మద్దతు ప్రకటించడంతో అన్ని వర్గాల చూపు పురుమల్ల శ్రీనివాస్ పై పడింది. ప్రతిరోజు నియోజకవర్గాన్ని చుట్టి వస్తున్నారు. ఫోన్ చేస్తే చాలు ఒంటరిగా వెల్లి పోయి కలుస్తున్నారు. గ్రామ గ్రామాన పార్టీ హామీలను వివరిస్తున్నారు. దీంతో పాటు కొత్తగా పార్టీలోకి వచ్చిన, తొందరగానే అందర్నీ కలుపుకొని, ఎప్పుడూ క్యాడర్ ను అంటి పెట్టుకుని మనసు దోచుకున్నారు. ఆయనకు నాయకులతో ఉన్న పరిచయాలు వారితో ఉన్న సత్సంబంధాలు కలిసి వస్తున్నాయి. పార్టీ కార్యకర్తల శ్రమ తోడై, శ్రీనివాస్ అత్యధిక మెజార్టీ సాధించి అసెంబ్లీలో అడుగుపెట్టే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని పలువురు చర్చించుకుంటున్నారు. ప్రచారంలో కూడా జనం ఆయనకు బ్రహ్మరథం పడుతున్నారు. పురుమల్ల శ్రీనివాస్ ఎన్నికల చతురత, రాజకీయ పలుకుబడి చూసి అధికార బీఆర్ఎస్ నాయకులు హైరానా పడుతున్నారు.

# కడియం శ్రీహరిని కలిసిన బిఆర్ఎస్ జిల్లా యువజన, మండల నాయకులు కుర్ర కమలాకర్ గౌడ్



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/ (అక్షరం న్యూస్ )నవంబర్ 13:

రఘునాథపల్లి మండల%శీ%లోని యువజన నాయకులు పెద్ద సంఖ్యలో భారత రాష్ట్ర సమితి జిల్లా యువజన నాయకులు కుర్ర కమలాకర్ గౌడ్ ఆధ్వర్యంలో యువజన నాయకులు సోమవారం స్టేషన్ ఘనాపూర్ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలిశారు,ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూస్టేషన్ ఘనపూర్ గెలుపు లో యువత కీలక భూమిక పోషించాలని కోరారుఒక్క అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు, తప్పు చేయనుఎవరికీ తలవంపులు తీసుకురాను అని బి.అర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, యం.ఎల్.సికడియం శ్రీహరి అన్నారు,బడుగు, బలహీణ వర్గాలను దృష్టిలో పెట్టుకుని శ్రీ కేసీఆర్ గారు ఎన్నికల మ్యానిఫెస్టోను రూపొందించారని తెలిపారు,ఆడబిడ్డల పెళ్లి కానుకగా కల్యాణలక్ష్మి, షాదీముబారఖ్ పథకాలతో రూ.లక్షా 116 చొప్పున అందిస్తున్నారని అన్నారు, ప్రభుత్వ దవాఖానల్లో డెలివరీ అయితే కేసీఆర్ కిట్ అందించడంతోపాటు బాబు పుడితే రూ 12వేలు, పాప అయితే రూ.13 వేలు అందిస్తున్నట్లు తెలిపారు, కాంగ్రెస్ మాయమాటలకు మోసపోయి ఓటు వేస్తే తెలంగాణకు మళ్లీ కష్టాలు మొదలవుతాయని, ప్రజలు, ముఖ్యంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నారుఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మడికంటి మధు జిల్లా నాయకులు కొర్ర రాజేందర్ నాయక్,మండల యువజన నాయకులు మాలోతు హరి నాయక్,కొర్ర తిరుపతి నాయక్,నీల సారయ్య ,గద్ద రాజు,నీల భాస్కర్,చిర్ర శివ ప్రసాద్,చిర్ర ప్రసాద్,గణేష్,జక్కుల అఖిల్,గుండా అనిల్ కుమార్,కాడరి నరేశ్,గాజుల రాజు, ఇషిల్ల సంపత్,కొలిపాక వెంకన్న,ఏల శ్రీకాంత్ , ఐలోని మురళీ,కుర్ర భాను ప్రసాద్,పయ్యావుల సాంబరాజు,మరపాక ప్రశాంత్,తూరుగొండ సన్నీ,గాజులసాంబరాజు,పొన్నగటి రాజు,కన్నారపు యాదగిరి, తుడి రాజు,ఆసరపు రాజు,తుడి నరేష్,బదులు అవినాష్,కడారిప్రశాంత్,ఎన్నామల్ల అనిల్,గుల్ల ప్రశాంత్, గద్ద అనిల్,నిల నాగరాజు, ఉప్పరి పరుష రాములు,జెనిగెల వెంకటేష్, సొక్కుల రాజు, రఘునాథపల్లి మండల యువజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఘనంగా జెడ్పీటిసి కార్యాలయం ముందు దీపావళి వేడుకలు



జనగామ జిల్లా /రఘునాథపల్లి/(అక్షరం న్యూస్) నవంబర్ 13 :

రఘునాథపల్లి మండల కేంద్రం లో జడ్పీటిసి కార్యాలయం నందు జనగాం జిల్లా జడ్పీటిసిల ఫోర%శీ% అధ్యక్షులు రఘునాథపల్లి మండల జెడ్పీటిసి బొల్లం అజయ్ మణికంఠ ఆధ్వర్యంలో స్టేషన్ఘన్పూర్ బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి ఆదేశాల మేరకు బాణసంచ పేల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు, ఈ సందర్భంగా రఘునాథపల్లి మండల%శీ%లోని సోదరి సోదరీమణులకు దివాళి శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో రఘునాథపల్లి మండల అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్ జనగాం జిల్లా రైతు సమన్వయ సభ్యులు మరజొడు రాంబాబుమాజీ ఎంపీపీకుమార్ గౌడ్, మండల రైతు కోఆర్డినేటర్ నామాల బుచ్చయ్య మండల యూత్ అధ్యక్షులు దుబ్బాక హరీష్ గౌడ్మండల నాయకులు లక్ష్మయ్య , బాలు, చెంచు రమేష్, అన్వేష్, శశి కుమార్, మీడియా ఇంచార్జ్ జోగుశ్రీకాంత్ సర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షులు మండల యువజన నాయకులు పాల్గొన్నారు

## మహమూద్ అలీ ఓ ఫెయిల్యూర్ హెూంమంత్రి



- ముస్లింలను ఓట్లడిగే హక్కు లేదు
- కరీంనగర్ లో పేద ముస్లింల ఇండ్లు కూల్చినప్పుడు హెూంమంత్రి కళ్లు మూసుకుపోయయా..?
- వక్ఫ్ బోర్డు భూమిని మంత్రి గంగుల కబ్జా చేస్తే.. అతడికి ఓటేయాలని వత్తాసు పలుకుతారా..?
- గంగుల కమలాకర్ అవినీతి పాలనకు చరమ గీతం పాడండి
- ముస్లిం సమాజం బీఆర్ఎస్ ను చిత్తుగా ఓడించాలి
- ముస్లింలు బీఆర్ఎస్ పక్షమే ఉంటే మీటింగ్ ఎందుకు ఫెయిలయింది
- మైనార్టీ సెల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తాజుద్దీన్

కరీంనగర్ జిల్లా బ్యూరో,13 నవంబర్,(అక్షరం న్యూస్)

రాష్ట్ర హెూం శాఖ మంత్రి ఎండి మహమూద్ అలీ ఓ ఫెయిల్యూర్ అని, మహమూద్ అలీ కి ముస్లిం సమాజాన్ని ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని, వయసు ఎక్కువై, ఏం మాట్లాడాలో తెలియక, అర్థం కాక రాజకీయ అవగాహన రాహిత్యంతో ముస్లిం సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నాడని జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి తాజుద్దీన్ మండిపడ్డారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం తాజోద్దీన్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రేకుర్తి 19వ డివిజన్ శేఖాబి కాలనీలో పేద ముస్లింలకు సంబంధించిన 25 ఇండ్లు కూలగొడితే కూలగొట్టిన నిందితులపై ఇప్పటి వరకు కేసు నమోదు కాలేదని ఇది మీడియాలో పెద్ద ఎత్తున వైరల్ అయినప్పటికీ మహిమూద్ అలీ హెూం మంత్రిగా ఉండి అందులో ముస్లిం గా ఉండి కనీస బాధ్యత లేకుండా నిందితులపై కేసు పెట్టే విధంగా చర్యలకు ఆదేశించకపోవడం అతని చేతగానితనానికి నిదర్శనమన్నారు. ఇంతటి ఘోరం జరిగిన హెూంమంత్రికి కళ్ళు మూసుకుపోయాయా అని ఎద్దేవా చేశారు. మహమూద్ అలీ కేవలం ఇమామే జామిన్ మంత్రిగా చరిత్రలో నిలిచిపోతాడని, కెసిఆర్ కు ఊడిగం చేయడం, అతడి కుటుంబ సభ్యులకు బానిసగా పనులు చేయడం తప్ప, అతనితో ఏపని కాదని, రబ్బరు స్టాంపు అని విమర్శించారు. కొత్తపెల్లి హవేలీ మండలం ఖాజీపూర్ గ్రామ పరిధిలో వక్ఫ్ బోర్డు భూమిని మంత్రి గంగుల కమలాకర్ కబ్జా చేసి, అందు లో ఫామ్ హౌస్ కట్టుకొని ముస్లింల ఆస్థులపై సేద తీరుతుంటే, హెూం మంత్రి ముస్లిం గా ఉండి, వక్ఫ్ బోర్డు భూమిని రక్షించాల్సింది పోయి, వక్ఫ్ బోర్డు భూమిని కబ్జా చేసిన మంత్రి గంగుల కమలాకర్ కు మద్దతుగా ఓటేయాలని ముస్లింలను అభ్యర్థించడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. బిఆర్ఎస్ మైనారిటీ నాయకులు, మంత్రులు వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు కబ్జాకోరులకు అవినీతిపరులకు ప్రచారం చేస్తారు తప్ప ముస్లిం సమాజానికి వారితో ఒరిగేది ఏమీ లేదని ఆరోపించారు. కరీంనగర్ లో పేద ముస్లింల ఇండ్లను కూల్చివేతకు సహకరించిన వక్ఫ్ బోర్డు భూమిని కాజేసిన మంత్రి గంగుల కమలాకర్ అవినీతి అక్రమ పాలనకు చరమగీతం పాడాలని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటేసి గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని ముస్లిం సమాజానికి పిలుపు నిచ్చారు. ముస్లిం సమాజం బి ఆర్ ఎస్ పార్టీ పక్షమే ఉంటే ఓ చిన్నపాటి ఫంక్షన్ హాల్ లో కేవలం 100, 150 మందితో మీటింగ్ ఎందుకు పెట్టారని, వేలాదిమంది ఈ మీటింగ్ కు రావాల్సి ఉండేదని, కానీ ముస్లిం సమాజం బి ఆర్ ఎస్ పార్టీ వైపు ఈసారి ముగ్గు చూపడం లేదని ఎందుకు ముగ్గురు మంత్రులు పాల్గొన్న సమావేశం ఫెయిల్ అయిందని అట్టర్ ఫ్లాప్ అయిందని పేర్కొన్నారు.

## మళ్లీ కాంగ్రెస్ రోజులు వస్తాయి- జనం బతుకులు బాగుపడతాయి...

- మాయ మాటల కేసీఆర్ తెలంగాణకు చేసిందేమీ లేదు.
- కాంగ్రెస్ ను గెలిపిద్దాం- అభివృద్ధిని ఆహ్వానిద్దాం: రేవూరి ప్రకాశ్ రెడ్డి.



హనుమకొండ /పరకాల /నవంబర్ 13,అక్షరం న్యూస్.

పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలపై పోరాటమే ధ్యేయంగా కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి చేపట్టిన ఎన్నికల ప్రచార యాత్ర విజయవంతంగా కొనసాగుతోంది. నడికుడ మండలం చర్లపల్లి, నార్లపూర్, వరికోలులో చేసిన యాత్రకు ప్రజల నుండి మంచి స్పందన వచ్చింది. కెసిఆర్ సర్కార్ చేతకానితనాన్ని గురించి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతుంటే జనం చప్పట్లు కొట్టి అభినందించారు. ఇన్నేళ్లకు ఓ దమ్మున్న నాయకుడు వచ్చాడని ఆనందించారు. ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి అమలు చేయని బీఆర్ఎస్ పాలన అవసరమా అంటూ ప్రజలను అడిగారు. దళితుడిని ముఖ్యమంత్రి చేస్తాననడం, దళితులకు మూడెకరాల భూమి, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వంటి హామీలు ఇచ్చింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. 2004 నుంచి 2014 వరకు సాగిన కాంగ్రెస్ పాలనే బంగారమని, కేసీఆర్ బంగారు తెలంగాణ పాలన బూటకమని తేలిపోయిందన్నారు. 2017 ఏప్రిల్ 14న రైతులకు ఎరువులు పూర్తి ఉచితంగా ఇస్తామన్న కేసీఆర్ మాట తప్పారని విమర్శించారు. ఆ మాట నెరవేర్చకుండా మళ్లీ ఈసారి ఎన్నికల మేనిఫెస్టోలో మూడు బస్తాల యూరియా ఉచితంగా ఇస్తామని చెప్పడం కెసిఆర్ మాయమాటలకు నిదర్శనం అన్నారు. తిరిగి కాంగ్రెస్ పాలన వస్తేనే అభివృద్ధి జరుగుతుందని వ్యాఖ్యానించారు. రూ 500కే గ్యాస్ సిలిండర్, పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం, జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగ నోటిఫికేషన్లు, 18 ఏళ్లు నిండిన చదువుకునే యువతులకు ఎలక్ట్రిక్ స్కూటీ, రైతుబంధు సాలుకు రూ.15 వేలకు పెంపు, కౌలు రైతులకు కూడా వర్తింపు, రైతన్నలకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ, సబ్సిడీపై సకాలంలో విత్తనాలు, ఎరువులు సరఫరా వంటి ఎన్నో ప్రయోజనాలు ప్రజలకు కలుగుతాయన్నారు. నిజమైన అభివృద్ధి కావాలంటే నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బంపర్ మెజారిటీతో గెలిపించి టి.పి.సి.సి అధ్యక్షులు రేవంత్ రెడ్డి గారికి కానుకగా ఇవ్వాలని ప్రజలను కోరారు. పార్టీని గెలిపించి ప్రజలకు మేలు చేసే బాధ్యతను తీసుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచార యాత్రలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, టి.పి.సి.సి ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య, కాంగ్రెస్ నాయకులు గాజర్ల అశోక్, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బి.ఎస్.పి ఎమ్మెల్యే అభ్యర్థి గోలి మోహన్ ఫోటోగ్రాఫర్లతో సమావేశం...!



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 13 (అక్షరం న్యూస్):రాజన్న సిరిసిల్ల జిల్లావేములవాడ నియోజకవర్గ వేములవాడ రూరల్ ఫోటోగ్రాఫర్ అండ్ వీడియోగ్రాఫర్ యూనియన్ సభ్యులు వేములవాడ నియోజకవర్గ బిఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోలి మోహన్ ని సాధారణంగా ఆహ్వానించడం జరిగింది.డాక్టర్ గోలి మోహన్ అన్న మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాలలో ప్రతి ఫోటోగ్రాఫర్ మరియు వీడియో గ్రాఫర్ పాల్గొని ఎన్నో దెబ్బలు ఎన్నో కేసులు పడి ఎన్నో సార్ల జైలుకు వెళ్లారు కష్టపడితెలంగాణ తెచ్చుకుంటే దొరల పాలన జరుగుతుంది ఈసారి దొరల పాలన వద్దు మన బీసీ బహుజన పాలనే ముద్దు అని అన్నారు. ఇద్దరు దొరల మధ్య ఒక బీసీ నాయకునిగా మీ ముందుకు వస్తున్న ప్రతి ఒక్కరూ నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## ఖమ్మం జిల్లాలో 14 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణ..

### 5 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 133 మంది అభ్యర్థులూ బరిలో..



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 13 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లాలో నామినేషన్ల స్క్రూటిని ప్రక్రియలో భాగంగా 5 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 14 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురయినట్లు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. సోమవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పాత్రికేయులతో నామినేషన్ల స్క్రూటిని ప్రక్రియపై జిల్లా ఎన్నికల అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో దాఖలైన నామినేషన్ల పరిశీలన (స్క్రుటినీ) ప్రక్రియ సోమవారం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఐదు అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో మొత్తం 147 మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేయగా స్క్రుటినీలో 14 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించబడ్డాయని తెలిపారు. 133 మంది అభ్యర్థుల నామినేషన్లు మాత్రమే చెల్లుబాటు అయ్యాయని అన్నారు. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలో 36 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు కాగా ముగ్గురు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయని ఆయన తెలిపారు.

పాలేరు నియోజకవర్గంలో 40 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు కాగా ఇద్దరి నామినేషన్లు తిరస్కరించబడ్డాయని అన్నారు. మధిర నియోజకవర్గంలో 17 మంది అభ్యర్థులవి చెల్లుబాటు కాగా ఐదుగురు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణ అయ్యాయని వివరించారు. వైరా నియోజకవర్గంలో 15 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు కాగా ఒక అభ్యర్థి తిరస్కరణకు గురయ్యారని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గంలో 25 మంది అభ్యర్థుల నామపత్రాలు చెల్లుబాటు కాగా ముగ్గురి నామినేషన్ తిరస్కరించబడ్డాయని ఆయన అన్నారు. స్క్రూటిని ప్రక్రియ ఎన్నికల సంఘం నియమించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు అభ్యర్థుల సమక్షంలో చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ నెల 15 వరకు అభ్యర్థుల ఉపసంహరణకు గడువు ఉంటుందని ఆయన అన్నారు. ఉపసంహరణ దరఖాస్తుపై అభ్యర్థి సంతకం ఉండాలని అభ్యరి నేరుగా గాని అభ్యరి ప్రతిపాదిత వ్యక్తి గాని అందజేయవచ్చని ఆయన అన్నారు. అదేరోజు సాధారణ ఎన్నికల పరిశీలకుల సమక్షంలో గుర్తుల కేటాయింపు జరుగుతుందని ఎన్నికల అధికారి అన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్



ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 13 (అక్షరం న్యూస్ ) సోమవారం ఓదెల మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన పెద్దపల్లి అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ ఈ సందర్భంగా రైతులతో అధికారులతో మాట్లాడి వివరాలను తెలుసుకొని సంబంధిత రిజిస్టర్ లను పరిశీలించారు రైతులకు ఎటువంటి ఇబ్బంది కలవకుండా కొనుగోలు కేంద్రంలో మౌలిక వసతులు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు రైతులు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ కొనుగోలు కేంద్రాలకు నిర్దేశిసా షెడ్యూల్ ప్రకారం పంట తీసుకొని రావాలని మద్దతు ధర కొరకు నాణ్యత పరిమాణాలు పాటించాలని ధాన్యాన్ని బాగా ఆరబెట్టి చెత్త తాలు మట్టిపెల్లలు తాలు లేకుండా పరిశుభ్రంగా తీసుకురావాలని అన్నారు ధాన్యం రవాణా చేయడం కోసం వాహనాలను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు కేటాయించాలని సూచించారు నెంబర్ను ఆధార్ కార్డు బ్యాంక్ ఖాతా కు లింక్ చేసి తీసుకొని రావాలని ధాన్యం విక్రయించే సమయంలో ఓటిపి కోసం సెల్ ఫోన్ ఆధార్ కార్డు పట్టాదార్ పాస్ పుస్తకం బ్యాంకు ఖాతా పుస్తకం తీసుకువచ్చే విధంగా రైతులకు ముందస్తు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు రైతులకు మద్దతు ధర విషయంలో ఉండే సందేహాలు ఫిర్యాదులు టోల్ ఫ్రీ నెంబర్ 91 67/180042500333 నెంబర్కు సంప్రదించి విషయాన్ని నివృత్తి చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజ్మెంట్ శ్రీకాంత్ రెడ్డి వ్యవసాయ సంబంధిత శాఖ అధికారులు జూనియర్ రికార్డ్ అసిస్టెంట్ అనిల్ ఐకెపి ఎపిఎం లతా మంగేశ్వరి ఏఈఓ సంధ్య కోపరేట్ సీఈవో అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రజలే బీఆర్ఎస్ బ్రాండ్ అంబాసిడర్లు..

- ప్రతిపక్ష నాయకులు, ఎలక్షన్ టూరిస్టులు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్ కుమార్.



హుస్నాబాద్/సిద్దిపేట నవంబర్ 13(అక్షరం న్యూస్)

బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ఆలోచించి ప్రజలే చర్చించుకొని కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీకి బ్రాండ్ అంబాసిడర్ గా ఉంటారని అన్నారు.హుస్నాబాద్ పట్టణంలోని 4వ, 16వ వార్డులలో హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వ హించారు. అడుగడుగునా సతీష్ కుమార్ కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు, మంగళహారతులతో, కోలాటాలతో, బతుకమ్మలతో స్వాగతంపలికారు.పూలమాలలు వేసి శాలువాతో సన్మానించి, జై కేసీఆర్, జై తెలంగాణ, జై సతీష్ కుమార్ నినాదాలతో హెూరెత్తించారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ 2014కు ముందు హుస్నాబాద్ మెట్ట ప్రాంతం కరువు కాటకాలతో తల్లడిల్లిన ప్రాంతం, పంటలు ఒక పసలు పండితే ఇంకొక పసలు ఎండేవి, కరెంటు లేక నిర్మాణరంగం, పారిశ్రామిక రంగం కుదేలైన ప్రాంతం తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత 2014 నుండి హుస్నాబాద్ గడ్డ అభివృద్ధికి చిరునామాగా మారింది. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ మంచినీళ్లు, మిషన్ కాకతీయ ద్వారా నియోజకవర్గంలోని 4500 చెరువులు, కుంటలు మరమ్మత్తు చేసుకున్నాం, భూగర్భ జలాలు గణనీయంగా పెరిగాయి సాగు విస్తీర్ణం పెరిగింది. గతంలో 30 వేల క్వింటాళ్ల వరి ధాన్యం పండితే ఇప్పుడు మూడు లక్షల క్వింటాళ్ల వరి ధాన్యం పండుతుంది. విద్యా, వైద్య రంగంలో గణనీయంగా అభివృద్ధి చేస్తున్నాం బీసీ, ఎస్సీ, ఎస్టీ గురుకులాలు, మోడల్ స్కూల్ లు, మన ఊరు- మనబడి ద్వారా నియోజకవర్గంలోని స్కూల్ లన్ని మరమ్మతులు చేసుకున్నాం. హుస్నాబాద్ ఆసుపత్రిని అప్గ్రేడ్ చేసాం, మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని హుస్నాబాద్ కు తీసుకువచ్చాము. నియోజకవర్గ వ్యాప్తంగా 16 విద్యుత్ ఉప కేంద్రాలు ఏర్పాటు చేసుకొని నాణ్యమైన కరెంటును అందిస్తున్నాము. నియోజకవర్గంలో గ్రామ గ్రామానికి రోడ్డు సౌకర్యాలు గ్రామాలలో అంతర్గత రోడ్లు అంతర్గత మురికి కాలువలు నిర్మించుకున్నాం, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖ ద్వారా రోడ్లు నిర్మించుకున్నాం అన్నారు. ప్రతిపక్ష నాయకులు, ఎలక్షన్ టూరిస్టులుగా వస్తుంటారు, పోతుంటారు వారి మాటలు నమ్మవద్దని అభివృద్ధికి ఓటేయాలని ఈనెల 30వ తారీకు జరిగే శాసనసభ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి 2014, 2018లో ఆశీర్వదించారు, 2023లో భారీ మెజారిటీని నాకు ఇవ్వాలని సతీష్ కుమార్ ప్రజలను కోరారు. నియోజకవర్గంలోని ప్రజలు, మహిళలు, యువకులు బీఆర్ఎస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్లని వారే ప్రభుత్వ పథకాలను ఆలోచించుకొని చర్చ పెట్టి బీఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టం కడతారని, ప్రతిపక్ష పార్టీలో హైకమాండ్ ఢిల్లీలో ఉంటే, బీఆర్ఎస్ పార్టీ హైకమాండ్ తెలంగాణ గల్లీలో ఉందని తెలంగాణ ప్రజలు కోరుకునే పథకాలనే సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారని, 2023 బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో దానికి నిదర్శనమని సతీష్ కుమార్ అన్నారు.

హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల తలసరి ఆదాయం, కొనుగోలుశక్తి గణనీయంగా పెరిగింది అన్నదానికి నిదర్శనం ఈరోజుకి హుస్నాబాద్ లో వెలిసిన షాపింగ్ మాల్, కిరాణా దుకాణాలు, బట్టల షాపులు, జిల్లా కేంద్రాలలో ఉండే వివిధ వ్యాపార సంస్థలు హుస్నాబాద్ లో నెలకొల్ప పడ్డాయని, ఒకప్పుడు ప్రైవేట్ ఆస్పత్రులు ఉండేవి కావని ఇప్పుడు పదుల సంఖ్యలో ప్రైవేటు ఆసుపత్రిలు హుస్నాబాద్ లో వెలిశాయని, వివిధ జాతీయ, ప్రైవేట్ బ్యాంకులు హుస్నాబాద్ లో నెలకొల్పారని, నియోజకవర్గంలో నిర్మాణరంగం,పారిశ్రామిక రంగాలలో అభివృద్ధి గణనీయంగా పెరిగింది,. ఉన్నత స్థాయి విద్యాసంస్థలు హుస్నాబాద్ లో వెలిశాయి, హుస్నాబాద్ అభివృద్ధి చెందింది అనేదానికి నిదర్శనం ఇంకేం కావాలని సతీష్ కుమార్ అన్నారు. కేసిఆర్ లక్ష్మీ నియోజకవర్గం, హుస్నాబాద్ ప్రజలు స్వచ్ఛమైన మనసు కలవారు, కష్టపడే మనస్తత్వం కలవారు, తెలివైన వారు ఉద్యమకారులు వారికి అన్ని విషయాలు తెలుసని మంచి చేసే బీఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టం కడతారని, హుస్నాబాద్ ఎమ్మెల్యేగా మరొకసారి భారీ మెజారిటీతో నాకు విజయం అందిస్తారని సతీష్ కుమార్ పేర్కొన్నారు.

## సోషల్ మీడియాలో గ్రామస్తుల చర్చ

- గ్రామ అభివృద్ధి పై చర్చకు రావాలని సర్పంచ్ కి సవాల్
- నిరూపిస్తే సొంత ఆస్తిని రాసిస్తా: సర్పంచ్



హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 13 (అక్షరం న్యూస్) సోషల్ మీడియా వేదికగా ఓ గ్రామానికి చెందిన ప్రజలు గ్రామ అభివృద్ధి పై చర్చించుకోవడం, గ్రామంలో జరిగిన అభివృద్ధి పై చర్చకు రావాలని ఆ గ్రామ సర్పంచి కి సవాల్ విసరడం స్థానికంగా చర్చనీయాంశమైంది. వివరాల్లోకి వెళ్తే హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో ఆదివారం గ్రామానికి చెందిన వాట్సప్ గ్రూపులో గ్రామస్తులు గ్రామ అభివృద్ధి పై చర్చించుకున్నారు. గ్రామానికి వచ్చిన నిధులను సర్పంచ్ మళ్లించారంటూ ఆరోపణలు చేయడంతో పాటు, గ్రామంలో చేసిన అభివృద్ధి పనుల పై చర్చకు రావాలని సర్పంచ్ కి సవాల్ విసిరారు. దీనిపై స్పందించిన గ్రామ సర్పంచ్ పొన్నాల హేమలత మధుసూదన్ రెడ్డి సోమవారం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గ్రామస్తులతో హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భర్త మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తను పార్టీ మారుతున్నాననే అక్కసు తో తనపై గ్రామానికి చెందిన కొంత మంది వాట్సప్ గ్రూపుల్లో అసత్య ప్రచారం చేస్తున్నారని స్పష్టం చేశారు. గ్రామానికి వచ్చిన నిధులను మళ్లించినట్లు నిరూపిస్తే తన సొంత ఆస్తిని గ్రామపంచాయతీకి వ్రాసి ఇస్తానని సవాల్ చేశారు. వ్యక్తిగతంగా టార్గెట్ చేసి విమర్శలు చేస్తున్నారని, గ్రామపంచాయతీ నిధులను అభివృద్ధి కోసమే ఖర్చు చేశానని పేర్కొన్నారు. గ్రామస్తులు కోరిన విధంగా గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులపై ఎప్పుడైనా చర్చకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో కి పలువురి చేరికలు



హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 13 (అక్షరం న్యూస్): భీమదేవరపల్లి మండలం రత్నగిరి గ్రామానికి చెందిన పలువురు యువకులు సోమవారం నాడు యువజన కాంగ్రెస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి చిదురాల సురేష్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాంతల శివారెడ్డి, అక్కన్నపేట యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దామోదర్, విద్యాసాగర్, శ్రీకాంత్, నవీన్, మహేష్, సురేష్, అనిల్, నితిన్, సందీప్, అజయ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో హెూరెత్తిన ఎమ్మెల్యే సండ్ర ప్రచారం..

- ఘన స్వాగతం పలికిన అభిమానులు..
- ప్రచారాన్ని హుషరేతించిన కోలాట, డప్పు దళాలు.



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 13 (అక్షరంన్యూస్)

ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తల్లాడలో షాప్ టు షాప్ ప్రచారంలో అభిమానులు కోలాట డప్పు దళాలు ఆటపాటలతో హెూరెత్తించాయి. షాప్ టు షాప్ ప్రచారంలో షాప్ యాజమానుల పట్టణ వాసులను సత్తుపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శాసనసభ అభ్యర్థి, సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య వారి కారు గుర్తు పై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఆత్మీయ నేతను ఆశీర్వదిస్తమంటు దుకాణదారులు స్వాగతం పలికారు.

## లక్ష్మీపురం (పినపాక)బీఆర్ఎస్ సభ విజయవంతమైంది...ఎంపీ రవిచంద్ర

- జనం స్వచ్ఛంధంగా తండోపతండాలుగా తరలివచ్చారు...ఎంపీ రవిచంద్ర
- పాటలు, నృత్యాలు, కేరింతలు,నినాదాలతో లక్ష్మీపురం దద్దరిల్లింది...ఎంపీ రవిచంద్ర
- ఈ సభతో కాంతారావు, వెంకట్రావుల గెలుపు ఖాయమైంది...ఎంపీ రవిచంద్ర



ఖమ్మం/తల్లాడ నవంబర్ 13 (అక్షరంన్యూస్)

ప్రజా ఆశీర్వాద సభకు తరలివచ్చి విజయవంతం చేసిన వారందరికి కృతజ్ఞతలు:ఎంపీ రవిచంద్ర భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం లక్ష్మీ పురంలో "ప్రజా ఆశీర్వాద సభ"విజయవంతమైందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.బీఆర్ఎస్ అధ్యక్షులు, మహానేత,తెలంగాణ అభివృద్ధి ప్రధాత,ముఖ్యమంత్రి చంద్రశేఖర రావును స్వయంగా చూసి,వారి అద్భుతమైన ప్రసంగాన్ని చెవ్వులారా వినాలనే ఆసక్తితో అన్ని వర్గాల ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారన్నారు. జనం కాలినడకన గుంపులు గుంపులుగా, ద్విచక్ర వాహనాలు,ఆటోలు, ట్రాక్టర్లు,కార్లలో పినపాక, భద్రాచలం నియోజకవర్గాలకు చెందిన వేలాదిమంది సభాస్థలికి స్వచ్ఛంధంగా చేరుకున్నారని ఎంపీ రవిచంద్ర వివరించారు. డప్పులు కొడుతూ,కోలాటం ఆడుతూ,నృత్యాలు చేస్తూ, కేరింతలు కొడుతూ,"జై తెలంగాణ జైజై తెలంగాణ","వర్థిల్లాలి వర్థిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్థిల్లాలి","జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్"," కారు గుర్తుకే మన ఓటు"అనే నినాదాలతో లక్ష్మీపురం దద్దరిల్లిందని ఒక ప్రకటనలో ఎంపీ వద్దిరాజు పేర్కొన్నారు. సభాస్థలితో పాటు చుట్టుపక్కల రోడ్లలన్నీ కూడా జనంతో నిండిపోయాయని,జన ప్రభంజనం కనిపించిందన్నారు.మహనీయులు కేసీఆర్ అనర్గళమైన ప్రసంగాన్ని సభికులు శ్రద్ధగా ఆలకించారని, సానుకూలంగా స్పందించారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.సభకు హాజరైన జనాన్ని,ప్రసంగాన్ని శ్రద్ధగా వినడాన్ని చూసి ముఖ్యమంత్రి సంతోషించారని ఎంపీ రవిచంద్ర చెప్పారు. ఈ సభ విజయవంతం కావడంతో పినపాక, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గాల బీఆర్ఎస్ అభ్యర్థులు రేగా కాంతారావు, డాక్టర్ తెల్లం వెంకట్రావుల గెలుపు ఖాయమైందని

ఎంపీ వద్దిరాజు ధీమాగా చెప్పారు.ఈ సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేసిన

గులాబీ శ్రేణులు,అన్ని వర్గాల ప్రజలకు, ప్రెస్ అండ్ మీడియా ఎంపీ రవిచంద్ర హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

## బి.ఆర్.ఎస్ పార్టీలో కి భజరంగ్ దళ్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యకర్తలు...!

**బి.ఆర్.ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని భావించి పార్టీలో చేరామన్నా యువకులు.**



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 13 (అక్షరం న్యూస్):

భజరంగ్ దళ్ వేములవాడ పట్టణ అధ్యక్షుడు మంత సందీప్, ఉపాధ్యక్షుడు సాయినేని రాకేష్ లతో పాటు 70మంది కార్యకర్తలు బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు సమక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు. వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసంలో సోమవారం రాత్రి ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పార్టీలో చేరిన వీరికి లక్ష్మీనరసింహారావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు . ఈ సందర్భంగా పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు వేములవాడను అభివృద్ధి చేయాలనే ఆశయంతో ముందుకు వస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మీ నరసింహా రావు ఆలోచన విధానం, చల్మెడ నాయకత్వంలోనే వేములవాడ అభివృద్ధి చెందుతుందనే పూర్తి విశ్వాసంతో పార్టీలో చేరుతున్నామని, రాబోయే రోజుల్లో చల్మెడ గెలుపు కొరకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆర్.సి రావు, కౌన్సిలర్ గోలి మహేష్, నాయకులు గూడూరి మధు, గడ్డమీది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ తన సొంత గూటికే చేరిన తుల ఉమా...!

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 13 (అక్షరం న్యూస్):
రాజన్నసిరిసిల్ల జిల్లా వేములవాడ శాసనసభ నియోజకవర్గంలో బి.జె.పి.కి ఎదురుదెబ్బ తగిలింది. వేములవాడ టిక్కెట్ ఆశించి భంగపడిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షురాలు తుల ఉమ తిరిగి మాతృ సంస్థకే చేరుకున్నారు.



### దొరలపై గళమెత్తి..

వారి గడీల్లోకే.. సిరిసిల్ల జిల్లా వేములవాడ శాసనసభ నియోజకవర్గంలో బి.జె.పి.కి ఎదురుదెబ్బ తగిలింది. వేములవాడ టిక్కెట్ ఆశించి భంగపడిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షురాలు తుల ఉమ తిరిగి మాతృ సంస్థకే చేరుకున్నారు. కాషాయ జెండాను వీడుతున్న లేఖను మీడియాకు విడుదల చేసిన ఉమ బి.ఆర్.ఎస్.లో చేరేందుకు హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు. వేములవాడ టిక్కెట్టును తొలుత తుల ఉమకు కేటాయించిన బి.జె.పి. నామినేషన్ల చివరి రోజున అనూహ్యంగా బి ఫామ్ చెన్నమనేని వికాస్ రావుకు కేటాయించింది. అప్పటికే తన నామినేషన్ దాఖలు చేసిన ఉమ పార్టీ అధిష్టానం తీసుకున్న నిర్ణయంతో షాక్ కు గురయ్యారు.

దొరల గడీలకు వ్యతిరేఖంగా తాను మొదటి నుండి దొరల గడీలకు వ్యతిరేఖంగా పోరాడానని.. బి.ఆర్.ఎస్. నుండి కూడా దొరల అహంకారంతో బయటకు వచ్చానని గత రెండు రోజులుగా ఉమ సంచలన వ్యాఖ్యలు చేశారు. జీవితాంతం దొరలకు వ్యతిరేఖంగా పోరాడిన తాను వారి వద్ద చేతులు కట్టుకొని ఉండలేనని వ్యాఖ్యలు చేశారు. వేములవాడ శాసనసభ బరిలో ఖచ్చింతంగా పోటీలో ఉంటానని ప్రకటించారు. ఈ వ్యాఖ్యలు వేములవాడ శాసనసభ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున చర్చనీయాంశం అయ్యాయి. చివరి నిముషంలో బి.జె.పి. ఆమె అభ్యర్థిత్వాన్ని నిరాకరించడంతో ప్రజల్లో సానుభూతి కూడా వెల్లువెత్తింది. దీంతో ఆమె బి.సి.లతో కలిసి నడుస్తారనే అభిప్రాయలు వ్యక్తం అయ్యాయి.

మరోవైపు "అలిగి వెళ్లిన కూతురు తిరిగి తండ్రి పంచన చేరుతుందని" సామాజిక మాధ్యమాల్లో పోస్టులు వైరల్ అయ్యాయి. బి.జె.పి. టిక్కెట్టు నిరాకరించిన వెనువెంటనే కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్, ఆ పార్టీ ముఖ్య నేతలు ఉమను కలుసుకొని సానుభూతి ప్రకటించారు. దొరలపై చేసే యుద్ధంలో తమతో కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. బి.ఆర్.ఎస్. నేతలు కూడా ఉమ ఇంటికి క్యూ కట్టారు. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ ఆమెతో ఫోన్ లో మాట్లాడి పార్టీలోకి తిరిగి రావాల్సిందిగా ఆహ్వానించారు. వేములవాడ బి.ఆర్.ఎస్. అభ్యర్థి లక్ష్మీ నరసింహా రావు స్వయంగా ఆమె ఇంటికి వెళ్లి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ క్రమంలో ఉమ అధికార పార్టీలో చేరుతుందనే ప్రచారం ఊపందుకొంది. అయితే ఆదివారం వరకు ఆ వార్తలను తోసిపుచ్చిన ఉమ తన రాజకీయ భవిష్యత్తుపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, తాను బి.ఆర్.ఎస్.లో చేరుతున్నాననే ప్రచారం కూడా తప్పేనని ప్రకటించారు. రాజకీయంగా తాను ఇప్పటికే చాలా నష్టపోయానని, మళ్ళీ అలాంటి పరిస్థితులు రాకూడదనే కోరుకుంటున్నానని తెలిపారు. ప్రస్తుతం తాను తీసుకునే నిర్ణయం భవిష్యత్తులో అందరికీ ఉపయోగపడే విధంగా ఉంటుందని అన్నారు. కానీ అనూహ్యంగా సోమవారం ఆమె తన అనుచరులతో కలిసి ప్రగతి భవన్ బాట పట్టారు.

### టిక్కెట్ నిరాకరణ వెనుక కారణాలేమిటి..?

వేములవాడ టిక్కెట్టును బి.జె.పి.అధిష్టానం తొలుత తుల ఉమకు కేటాయించింది. చివరి క్షణంలో తన నిర్ణయాన్ని మార్చుకొని చెన్నమనేని విద్యాసాగర్ రావు తనయుడు వికాస్ రావుకు భీ ఫామ్ కేటాయించింది. ఉమకు టికెట్ వచ్చిన వెంటనే స్థానిక బి.జె.పి. నాయకత్వం ఆమెకు వ్యతిరేఖంగా పార్టీ రాష్ట్ర కార్యాలయం ముందు ఆందోళనలను చేపట్టింది. గతంలో జనశక్తిలో పని చేసిన తుల ఉమ తమ పార్టీ నేతలు టార్గెట్ గా వ్యవహరించిన విషయాన్ని స్థానిక నాయకత్వం రాష్ట్ర పార్టీ ముందు ఏకరువు పెట్టింది. మేడిపల్లి మండల పార్టీ అధ్యక్షుడు బాబుమియాతో పాటు మరో ఇద్దరు పార్టీ సర్పంచులను జనశక్తి హత్య చేసిందని, సిరిసిల్ల జిల్లా బి.జె.పి. ప్రస్తుత అధ్యక్షుడు రామకృష్ణపై కూడా జనశక్తి దాడులు చేసిన విషయాన్ని వారు పార్టీ నాయకత్వానికి నివేదించారు. జనశక్తిలో ఉన్నప్పుడు తమ పార్టీ నేతలే టార్గెట్ గా వ్యవహరించిన ఉమకు టిక్కెట్ ఎలా ఇస్తారని వారు ప్రశ్నించారు. ఇక విద్యాసాగర్ రావు జీవితం బి.జె.పి.తో పెనవేసుకుపోయిందని, ఆయన తనయుడు వికాస్ రావుకు టిక్కెట్ ఇస్తే తప్పేమిటని వారు పార్టీ రాష్ట్ర నేతలను నిలదీశారు. దీంతో పునరాలోచనలో పడ్డ బి.జె.పి. రాష్ట్ర నాయకత్వం చివరి క్షణంలో వికాస్ రావు అభ్యర్థిత్వం వైపు మొగ్గు చూపడానికి కారణం అయినట్లు తెలుస్తోంది.

### తిరిగి దొరల గడీలలోకే..

దొరల గడీలు బద్ధలు కొడతానని, వారికి వ్యతిరేఖంగా జీవితాంతం పోరాడానని మాట్లాడిన ఉమ అనూహ్యంగా దొరల గడీల్లోకే వెళ్లాలని నిర్ణయించడం ఆమె అనుచరవర్గానికి రుచించడం లేదు. నిన్నటి వరకు తాను ఎత్తిన గళానికి అనుగుణంగా ఆమె నిర్ణయం తీసుకుంటారని భావించిన అనుచరులకు బి.ఆర్.ఎస్.లో చేరాలన్న ఆమె నిర్ణయం మింగుడుపడటం లేదు.

# కళ్ల ముందు ఓటమితో తుమ్మల షేక్..

- నాడు, నేడు ఆయనది అధర్మపోరాటం..
- గోబెల్స్ ప్రచారం ఇకనైనా మానుకోవాలి..
- అధర్మవాది.. స్థానికేతరుడు,
- తుమ్మలను ప్రజలు తరిమికొట్టాలి..
- అన్నీ కరెక్ట్ ఫార్మెట్‌లో ఉన్నందునే
- నా నామినేషన్ యాక్సెప్ట్ అయింది..
- ఎన్నికల అధికారులు నా చుట్టాలు కారు..
- విలేకరుల సమావేశంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ హాట్ కామెంట్స్.



ఖమ్మం/తల్లాడ నవంబర్ 13 (అక్షరంన్యూస్)
ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ..నా నామినేషన్ రిజెక్ట్ చేస్తే రిటర్నింగ్ ఆఫీసర్ మంచోడా..? లేకపోతే రిటర్నింగ్ ఆఫీసర్ చెడ్డోడా..రిటర్నింగ్ ఆఫీసర్‌తో పాటు ఎలక్షన్ కమిషన్ అధికారులు కూడా అక్కడే ఉన్నారు. వాళ్లేమన్న నా చుట్టాలా..? నా నామినేషన్ సరిగా లేకపోతే స్ర్కూటినీలోగా ఫుల్‌ఫిల్ చేయండని ఈ రోజు ఉదయం 10.30 లోగా నాకు నోటీసులు ఇస్తారు. రిటర్నింగ్ ఆఫీసర్ నుంచి నాకు ఎలాంటి సమాచారం రాలేదు.నేను నామినేషన్ వేసిన రోజే వివరాలన్నీ సక్రమంగా ఉన్నాయని, ఎకనాలెడ్జ్‌మెంట్ కార్డు కూడా ఇచ్చారు. ఎలక్షన్ కమిషన్ స్ర్కూటినీ సందర్భంగా కొన్ని గైడ్‌లైన్స్ ఇచ్చింది. దీని ప్రకారం 10 గంటల నుంచి నామినేషన్ స్ర్కూటినీ ఉంటుంది. అఫిడవిట్‌లో ఏదైనా తప్పు ఉంటే సరిచేసుకుని ఉదయం 10.45లోగా రిటర్నింగ్ ఆఫీసర్‌కు అందజేయాలి. లేకపోతే నామినేషన్‌ను తిరస్కరిస్తామని ఉంది. 10.45లోగా నా నామినేషన్‌లో ఎలాంటి తప్పులు ఉన్నట్లు వాళ్లు నోటీసులు ఇవ్వలేదు. దానికి నేను సవరించుకోవాల్సిన అవసరం కూడా పడలేదు. అన్ని సక్రమంగా ఉన్నందువల్లే నోటీసులు రాలేదు. నా నామినేషన్‌కు అన్ని అర్హతలు ఉండటం వల్లే ఆర్‌వోనుంచి రిప్లై కూడా వచ్చింది. తుమ్మల నాగేశ్వరరావు ఇంత అనుభవం ఉన్న వ్యక్తి ఆయనకు సలహా ఎవరు ఇచ్చారో తెలియదు కాని.. ఎలక్షన్ కమిషన్ ఫార్మెట్‌లో నేను అఫిడవిట్ ఇవ్వలేదని ఆయన చేసిన ఆరోపణలు సుద్ద తప్పు. హెచ్‌యూఎఫ్ కాలమ్‌లో డిపెండెంట్%--%1, డిపెండెంట్%--%2, డిపెండెంట్%--%3 కాలమ్‌లో నేను మెన్షన్ చేయలేదని తుమ్మల చేసిన ఆరోపణ. డిపెండెంట్స్ అంటే నా మీద ఆధారపడే పిల్లలు.

నా మీద ఆధారపడే పిల్లలు ఇప్పుడు ఎవరూ లేరు. నాకు ఒక్కడే కొడుకు ఉంటే అతను నామీద ఆధారపడుతున్నట్లు గత ఎన్నికల అఫిడవిట్‌లో నమోదు చేశా. అతనికి ఇప్పుడు వివాహమైంది. ఆయన ఉద్యోగం చేసుకుంటున్నాడు. సొంత వేతనం వస్తోంది. నాకు డిపెండెంట్స్ లేరు. డిపెండెంట్స్ లేనందువల్లే ఆ కాలమ్స్‌లో నేను నిల్ అని పెట్టాను. డిపెండెంట్స్ లేరని మెన్షన్ చేసినప్పుడు మళ్లీ 1,2 కాలమ్‌లో ఉందకు మెన్షన్ చేస్తాం. తుమ్మల ఇంత పెద్ద వయసులో ఉండి.. చేసేది అధర్మ పోరాటం. అఫిడవిట్ అనేది ఆస్థులు, కేసులు చెప్పడానికి ఉద్దేశించింది. నాకేమన్న డిపెండెంట్స్ ఉండి నేను ఏమన్న దాస్తే దాని గురించి మాట్లాడొచ్చు. కానీ అబద్ధపు రాజకీయం తుమ్మల చేస్తుండు. ఇదే నిజమైతే పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి కొడంగల్, కామారెడ్డిలో రెండు అఫిడవిట్‌లు వేశాడు. ఈ రెండు అఫిడవిట్‌లు కూడా పోలీస్ కేసులు చెప్పాల్సిన ఫార్మెట్ మూడు బాక్స్‌ల్లో ఉంటే ఆయన ఏడు బాక్సుల్లో కేసులను మెన్షన్ చేశాడు.

ఎన్నికల కమిషన్ ఫార్మెట్ నిలువుగా ఉంటే.. ఆయన అడ్డంగా ఫార్మెట్ చేయించాడు. ఎలక్షన్ కమిషన్ నిబంధన ప్రకారం లేదని మీ పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి నామినేషన్ తిరస్కరించాలా..? అఫిడవిట్‌లో సమాచారం దాయకూడదు. సమాచారం పూర్తిగా ప్రజలకు తెలిసేలా ఇవ్వాలన్నదే అఫిడవిట్ ఉద్దేశం. అఫిడవిట్‌లో అడిగిన సమాచారాన్ని పొందుపరిచిన తర్వాత నిర్ణయం రిటర్నింగ్ ఆఫీసర్‌ది ఫైనల్‌గా ఉంటుంది. లేదంటే మీకు కోర్టుకు వెళ్లే హక్కు ఉంటుంది. రిటర్నింగ్ ఆఫీసర్‌ను బెదిరిస్తూ ప్రెస్‌మీట్‌లు పెట్టి ఎలక్షన్ కమిషన్ మీద, నా మీద బురద చల్లుతానంటే తగదు. నేను ఆస్థుల గురించి, కేసుల గురించి సమాచారం దాస్తే అనుకోవచ్చు.

ప్రిస్క్రైబ్ ఫార్మెట్‌లో డిపెండెంట్ 1,2,3 అని కొట్టలేదంటే.. నాలుగు సెట్లలో ఒక సెట్‌లో అలా కొట్టాము. దాంట్లో ఒకదాంట్లో డిపెండెంట్ 1, 2,3 నిల్ అనే పెట్టా. అసలే లేని దగ్గర ఒకటి, రెండు,మూడు అని పెట్టి నిల్‌కు నిల్ ఎలా పెడతాం. రిటర్నింగ్ ఆఫీసర్ అన్యాయం చేశామని ఢిల్లీకి పోతాం.. కోర్టుకు పోతామని అంటున్నారు. 2014లో నా మీద ఓడిపోయిన తర్వాత తుమ్మల నా ఎన్నిక చెల్లదంటూ హైకోర్టుకు వెళ్లి ఓడిపోయిండు. ఆయన ధర్మ పోరాటం చేయడు.. అధర్మ పోరాటం చేసిండు. అనేక అబద్ధపు ప్రచారాలు, గోబెల్స్ ప్రచారాలు ఈ ఎన్నికల్లో తుమ్మల నాగేశ్వరరావుకు భాగమయ్యాయి. తుమ్మల మీరు ధర్మపోరాటం చేయండి, అధర్మపోరాటం మానేయండి. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎప్పుడూ మీది అధర్మపోరాటమే. మీ రాజకీయ ప్రత్యర్థులు, సొంత పార్టీలో ఉన్న వాళ్ల మీద ఆయన వ్యవహారం ఎప్పుడూ ఇలాగే ఉంటుంది. చాలా విషయాల్లో తుమ్మల బ్యాలెన్స్ తప్పిండు. ఆయన ఓటమి కళ్ల ముందు కనపడి షేక్ అయి పోతుండు. నా నామినేషన్ తిరస్కరింపచేసి ఎన్నిక కావాలనే కుతూహలం ఆయనకు ఉండటం ఆయన భావదారిద్ర్యం.

ఎన్నిక ఓడిపోతున్నాననే ఇన్‌సెక్యూరిటీనే దీనికి కారణం. ఎన్నికల ప్రక్రియలో ధీరోదాత్తుడు ధైర్యంగా పోరాడతాడు. పిరికివాడు వెనక్కుపోయి వెన్నుపోటు పొడవాలని చూస్తుడు.తుమ్మల ఎప్పుడూ ధీరోదాత్తుడు కాదు. అందుకే అధర్మ పోరాటం చేస్తడు. పాలేరులో పోటీ చేసినప్పుడు కూడా నాటి ఆయన ప్రత్యర్థి ఉపేందర్‌రెడ్డిపై కూడా తుమ్మల అధర్మపోరాటం చేసిండు. నాడు కందాల ఉపేందర్‌రెడ్డి నామినేషన్ స్ర్కూటినీలో లేపాలని చూసి ఓడిపోయిండు. ఇవ్వాళ నా నామినేషన్ కూడా ఇలా చేయాలని చూసిండు. ఇలాంటి పిచ్చి ప్రయత్నాలు తుమ్మల మానుకుని హుందాతనాన్ని కాపాడుకోవాలి. ఆయన చేసే వికృత చేష్టలు, అరాచక ఆరోపణలు చూసి ప్రజలు ఈసడించుకుంటున్నారు

నా నామినేషన్ స్ర్కూటినీ అయ్యి.. యాక్సెప్ట్ అయింది. ఆయన ఢిల్లీకి వెళ్లినా.. అంతర్జాతీయ కోర్టుకు వెళ్లినా ధర్మమే గెలుస్తుంది.

అజయ్‌కుమార్ వైపు ఎప్పుడూ ధర్మం నిలుస్తుంది. నేను ఎప్పుడూ ధర్మపోరాటమే చేస్తా. అధర్మపోరాటం చేయను. ఇంత నీచ నికృష్టమైన రాజకీయం చేసే వ్యక్తుల్ని నేను ఎప్పుడూ చూడలేదు. ఆయన అక్కడక్కడా నోరుజారుతున్న మాటలు వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. నేను అభ్యర్థిగా ఉన్న నాకు ఎలాంటి అధికారంలేదు. నా నామినేషన్ ప్రాపర్‌గా ఉన్నప్పుడు యాక్సెప్ట్ చేసే బాధ్యత రిటర్నింగ్ అధికారికి ఉంటుంది. ప్రాపర్‌గా లేనప్పుడు రిజెక్ట్ చేస్తారు. అక్కడ రిటర్నింగ్ అధికారి ఒక్కరే లేరు. ఢిల్లీ నుంచి వచ్చిన ఎన్నికల అధికారులు కూడా ఉన్నారు. అసత్య ఆరోపణలు, గోబెల్స్ ప్రచారాన్ని మానుకోవాలని తుమ్మలను హెచ్చరిస్తున్నా. మీరు ప్రజలకు ఏం చేస్తారు, మీ పార్టీ పాలసీ ఏంటో చెప్పుకోండి.

మొన్ననే కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన నీకు ఆ పార్టీ సిద్ధాంతాలు కూడా అర్థం కావు. మీరు ఖమ్మానికి ఏం చేశారు..? ఏం చేయబోతున్నారో చెప్పే పరిస్థితుల్లో లేరు. అన్నీ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. ఇవన్నీ సాగకపోగా ప్రజలు నాకు బ్రహ్మరథం పడుతున్నారు. కేసీఆర్ సభ, నా రోడ్‌షోలు హిట్ అవుతున్నాయి. ప్రజల్లోకి వెళ్తుంటే వాళ్లు నన్ను ఆదరిస్తున్న తీరు మీరు జీర్ణించుకోలేకపోతున్నారు. మీరు ఎంత బలంగా నన్ను కిందకు కొడితే.. అంత బలంగా నేను పైకి లేస్తా. నా నామినేషన్‌పై లేనిపోని ఆరోపణలు చేసి ప్రజలను బురిడీ కొట్టించాలని తుమ్మల చూస్తుండు. ప్రజలు ఎవరూ మీ మాటలు నమ్మరు. 2014లో కోర్టుకు పోయి ఎలా విఫలమయ్యావో.. ఈసారి కూడా అలాగే కాబోతోంది. ఎలక్షన్ కమిషన్ ఫార్మెట్ ప్రకారమే నేను నామినేషన్ ఇచ్చా. ప్రస్తుతం మీరు ప్రజా కోర్టుకు రండి. ప్రజాకోర్టులో తేల్చుకుందాం. ప్రజలు నా వైపు ఉన్నారు. బడుగు, బలహీన వర్గాలు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు, అలాగే ఓసీలు, పేదలు నాతో ఉన్నారు. ఇది చూసి మీరు జీర్ణించుకోలేకపోతున్నారు. మీ పక్కన ఉన్న తప్పుడు సలహాలు ఇచ్చే కోటరీ ఇలాంటి వ్యవహారాలు చేయడం వల్ల మీరు సెల్ఫ్ గోల్ చేసుకుంటున్నారు. ఇవ్వాళ వేసుకున్నది అతిపెద్ద సెల్ఫ్ గోల్.

రాబోయే రోజుల్లో కూడా మీరు ఇలాంటి సెల్ఫ్‌గోల్స్ వేసుకుని మీ పెద్దరికాన్ని ఇంకా చిన్నబుచ్చుకోవద్దు. ముందుగా తుమ్మల ఎన్‌టీఆర్, చంద్రబాబు, ఆ తర్వాత కేసీఆర్‌ను మోసం చేసిండు. ఇవ్వాళ ఖమ్మం ప్రజలను కూడా మోసం చేయడానికే ఇలాంటి ఆరోపణలతో బురిడీ కొట్టి వాళ్లతో ఓట్లు వేయించే ఆలోచన చేస్తున్నడు. కానీ నీ నిలువెత్తు మోసాన్ని ఈ ఎన్నికల్లో ప్రజలకు సాక్షాత్కరింపచేసే కార్యక్రమం అజయ్‌కుమార్ చేస్తడు. ఖమ్మం జిల్లాకు పట్టిన 40 ఏళ్ల తుమ్మల రుగ్మతలు ప్రజలకు తెలుసు. సొంత పార్టీ వాళ్లను ఏం చేసిండు. బేగ్ లాంటి వారి జీవితాన్ని ఏ రకంగా చేశాడో బేగ్ కొడుకే చెబుతున్నడు. అధికారులను ఏ రకంగా నాశనం చేసిండో ప్రజలకు తెలుసు. ప్రజలు ధర్మం వైపు నిలబడాలి. ఇలాంటి అధర్మవాదులు, అబద్ధాలు ప్రచారం చేసే వాళ్లు గోబెల్స్ ప్రచారం చేసే వాళ్లు, స్థానికేతరులను ఇక్కడి నుంచి తరిమికొట్టే విధంగా ప్రజా తీర్పు ఇవ్వాలని ఖమ్మం నియోజకవర్గ ప్రజలను వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ దారేల్లి శ్వేత, జిల్లా నాయకులు ఆర్జెసి కృష్ణ, నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ పురస్కారాల అవార్డులు కోసం ధరఖాస్తులు చేసుకోవాలి

### జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ సంస్థ అధ్యక్షుడు అరుముల్ల రాజు

మంచిర్యాలబ్యూరో,నవంబరు13, (అక్షరం న్యూస్): జే.సి.ఐ-అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ మంచిర్యాల ఆద్వర్యంలో 2023 సంవత్సరానికి గాను వివిధ రంగాలలో ఉత్తమ సేవలు అందిస్తున్నా వారికి ప్రతిభ అవార్డ్స్ యొక్క ధరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు మంగళవారం మంచిర్యాల జెసిఐ జిల్లా అధ్యక్షుడు ఆరుముళ్ల రాజు తెలిపారు.ఆ క్రమంలో చూస్తే..సామజిక సేవ రంగం,క్రీడ రంగం,పర్యావరణ పరిరక్షణ,గ్రామీణ,పట్టణ అభివృద్ధి,సాహిత్యం ,రచన,కవులు ,కళాకారులూ,సంగీతం,నృత్యం, మిమిక్రీ,విద్య,వైద్యం, యోగ, అద్యాత్మిక రంగం,ప్రజా ప్రతినిధులు,ఇతర రంగాల్లో మంచి సేవలు అందిస్తున్న



వాల్లు ఆ పురస్కారాలకు ధరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.ఈనెల అంటే నవంబరు30 తేదీలోగా ఆ దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు వివరించారు.కాగా సంబంధిత అవార్డులకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా-ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాళ్ళు మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలని స్పష్టం చేశారు.అలాగే అవార్డుల యొక్క పురస్కార ప్రధాన కార్యక్రమం మంచిర్యాల జిల్లాలోనే నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మరిన్ని పూర్తి వివరాలకు జేసి వెంకటేష్-9676036829,9985512134 అనే ఫోన్ నెంబర్లో సంప్రదించాలని కోరారు.

# చల్మెడకు మద్దతు తెలిపిన పట్టణ స్వర్ణకార సంఘం సభ్యులు...!



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 13 (అక్షరం న్యూస్):
నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తమ పూర్తి మద్దతు బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావుకే ఉంటుందని వేములవాడ పట్టణ స్వర్ణ కార సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ప్రకటించారు. సోమవారం వేములవాడ పట్టణంలో స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో చల్మెడ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు సంఘం సభ్యులు మాట్లాడుతూ తమ సంఘంలో పలు రకాల సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. వెంటనే స్పందించిన చల్మెడ మాట్లాడుతూ కుల వృత్తులు, చేతివృత్తుల వారికి బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఇప్పటికే ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, రాబోయే రోజుల్లోను మరిన్ని పథకాలు ప్రవేశపెట్టనుందని, కారు గుర్తుకు ఓటేసి తనకు ఒక్కసారి అవకాశం ఇస్తే గెలిచిన వెంటనే స్వర్ణకారుల సమస్యలను తీర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమం అనంతరం సంఘం సభ్యులు చల్మెడను శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, గోలి మహేష్, నరాల శేఖర్, నాయకులు కట్కూరి శ్రీనివాస్, రామతీర్థపు రాజు, కొండ కనకయ్య, గూడూరి మధు, గోపు బాలరాజ్, కొండ నర్సయ్య, స్వర్ణకార సంఘం అధ్యక్షుడు గిన్నెల శ్రీనివాస చారి, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ చారిలతో పాటు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# గులాబీ కార్యకర్తల ఇంటింటి ప్రచారం...



ములుగు/నూగూరు వెంకటాపురం /నవంబర్ 13/ అక్షరం న్యూస్:-
మండల పరిధిలోని మారుమూల ప్రాంతమైనరాచపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల మల్లా పురం గ్రామంలో సోమవారం గులాబీ పార్టీ కార్య కర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి దర్ర దామోదర్ ఆధ్వర్యంలో గులాబీ శ్రేణులు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావును గెలిపించాలని కోరుతూ ఇంటింటికి ప్రచారం చేశారు.గ్రామ కూడలిలో ఏర్పాటుచేసిన సమావేశంలో దామోదర్ మాట్లాడుతూ..రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేసిఆర్ నాయకత్వంలోనే ఏజెన్సీలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి జరుగుతుందన్నారు.మన ప్రాంత అభివృద్ధికి తెల్లం వెంకటరావుకు ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను అభ్యర్థించారు.వెంకటరావును గెలిపించి మన ప్రాంత అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవ్వాలని పిలుపునిచ్చారు.సర్పంచులు పూనెం శ్రీదేవి,సొర్లం సమ్మయ్య,మండల ప్రధాన కార్య దర్శి పిల్లారిశెట్టి మురళి,బిఆర్ఎస్ పార్టీ సీని యర్ నాయకులు శాంతమూర్తి యాదవ్,రాచ పల్లి ఉపసర్పంచ్ రమేష్,కేశవరావు,పాపారావు, రాంబాబు, ఆదినారాయణ, పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్ కండువా ధరించిన బి.ఆర్. బిల్డర్స్ అధినేత బుట్టి రమేష్...!



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 13 (అక్షరం న్యూస్):
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్, బి.ఆర్. బిల్డర్స్ అధినేత బుట్టి రమేష్ బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు సమక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీలో చేరాడు. సోమవారం వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గన్నమనేని రామారావు, గూడూరి మధుల ఆధ్వర్యంలో పార్టీలో చేరిన ఆయనకు లక్ష్మీనరసింహా రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితుడినై పార్టీలో చేరానని, రాబోయే రోజుల్లో పార్టీ అభ్యున్నతికి, కారు గుర్తు గెలుపు కొరకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మారం కుమార్, గోలి మహేష్, నాయకులు కట్కూరి శ్రీనివాస్, రామతీర్థపు రాజు, కొండ కనకయ్య, రేణికింది అశోక్, గోపు బాలరాజ్, శ్రీనివాస్ యాదవ్, రైకనపేట శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత..బీసీ బందులతో లక్షలు దండుకున్న కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకులు. ..

### సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్.

ములుగు/నూగూర్ వెంకటాపురం/నవంబర్ 13/అక్షరం న్యూస్:-



పేదల సంక్షేమ పథకాలు దళిత,బీసీ బందుల్లో అధికార బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్షల రూపాయలు దండుకున్నారని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, సూడి కృష్ణారెడ్డిలు అన్నారు.సోమవారం పార్టీ కార్యాలయంలో వంకా రాములు అధ్యక్షతన జరిగిన జోన్ కన్వీనర్లు,శాఖ కార్యదర్శులు, ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లా డారు.వారు మాట్లాడుతూ...సమస్యల పరి ష్కారంకోసం పేదల పక్షాన నిరంతరం పోరా టాలుచేసే సిపిఐ(ఎం)పార్టీని అసెంబ్లీకి పంపించాలని పిలుపునిచ్చారు.పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య గెలుపుకు ప్రతి కార్య కర్త కృషి చేయాలని కోరారు.సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపికలో జరిగిన అవినీతిని, ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని సూచించారు. పేదలను,దళితులను దోచుకోవడంలో బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలు పోటీపడ్డాయని ఎద్దేవా చేశారు.దళిత కుటుంబాలకు డబ్బులు చెల్లించాకే గ్రామాల్లో పర్యటించాలని అన్నారు. ఎమ్మెల్యే పొందెం వీరయ్యతో భద్రాచలం నియో జకవర్గ అభివృద్ధి కుంటుపడిందని విమర్శిం చారు.ప్రభుత్వ పథకాల చెక్కుల పంపిణీకే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు.గతంలో కేంద్రంలో,రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏజన్సీ ప్రాంత అభివృద్ధి నిధులను మైదాన ప్రాంతాలకు తరలించగా...ఎర్రజెండా ప్రజా ప్రతినిధులు పోరాడి నిధులను వెనక్కి తీసుకు వచ్చామని గుర్తు చేశారు.భద్రాచలం ఏజెన్సీ ప్రాంతానికి బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి శూన్యమన్నారు.ఎంపీగా,ఎమ్మెల్యే పోటీ చేసి ఓడిన తెల్లం వెంకటరావు వైద్యవృత్తికే పరిమితమయ్యారని విమర్శించారు.పేదల పక్షాన ప్రశ్నించే ఎర్రజెండా గొంతులను అసెంబ్లీకి పంపించాలని కోరారు.ఈ సమావేశంలో మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను,జిల్లా కమిటీ సభ్యులు గ్యానం వాసు,గఫూర్,మండల నాయకులు కట్ల చారి,ఆదినారాయణ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి



**కొత్తగూడెం నియోజక వర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో విస్తృత పర్యటనలు నిర్వహించిన :కమల్ కిషోర్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.13/అక్షరం న్యూస్బీ ఎన్నికల సంగ నియమావళి మేరకు పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు కమల్ కిషోర్ తెలిపారు. సోమవారం కొత్తగూడెం నియోజక వర్గ పరిధిలోని 91 నుండి 99, 153 నుండి 167 పోలింగ్ కేంద్రాల్లో విస్తృత పర్యటనలు నిర్వహించి ఏర్పాట్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం సురక్షిత మంచినీరు, మరుగుదొడ్లు, విద్యుత్, దివ్యాంగులు, వయోవృద్ధుల కోసం ర్యాంపులు, దివ్యాంగుల సహాయార్థం వీల్ చైర్లు సిద్ధంగా ఉంచాలని బూత్ స్థాయి అధికారులను ఆదేశించారు. నూతన ఓటర్లకు ఓటు హక్కు వినియోగంపై సులభంగా అర్థమయ్యే విధంగా ఈవీఎం వినియోగంపై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ఏర్పాట్లు పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ బూతు స్థాయి అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో లైజన్ అధికారి జినుగు మరియన్న, డిటి అంజద్ పాషా తదితరులు, బుతుస్తాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో16 నామినేషన్లు తిరస్కరణ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.13/ అక్షరం న్యూస్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు ఈ నెల 3వ తేదీ నుండి 10వ తేదీ వరకు జరిగిన నామినేషన ప్రక్రియ ముగింపు తదుపరి సోమవారం నిర్వహించిన పరిశీలన (స్క్రూటీని) లో 16 నామినేషన్లు తిరస్కరణకు గురైనట్లు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు మొత్తం 13 మంది అభ్యర్థులు 21 సెట్లు నామినేషన్లు దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 15వ తేదీన నామినేషన ఉప సంహరణ ఉంటుందని, తదుపరి తుది జాబితాను ప్రకటించనున్నట్లు ఎన్నికల అధికారి వివరించారు.

110 పినపాక దాఖలైన నామినేషన్లు మొత్తం 25, తిరస్కరణకు గురైన నామినేషన్లు 03, అర్హత కలిగిన నామినేషన్లు 22,ఇల్లందు 111: దాఖలైన నామినేషన్లు 34, తిరస్కరణకు గురైన నామినేషన్లు 04, అర్హత కలిగిన నామినేషన్లు 30, ?కొత్తగూడెం 117: దఖలైన నామినేషన్లు 36, తిరస్కరణకు గురైన నామినేషన్లు రెండు, అర్హత కలిగిన నామినేషన్లు 34, అశ్వరావుపేట 118: దాఖలైన నామినేషన్లు 23, తిరస్కరణకు గురైన నామినేషన్లు రెండు, అర్హత కలిగిన నామినేషన్లు 21, భద్రాచలం 119: దాఖలైన నామినేషన్లు 18, తిరస్కరణకు గురైన నామినేషన్లు 5, అర్హత కలిగిన నామినేషన్లు 13.

## క్యాతనపల్లి బిఆర్ఎస్ అధ్యక్షులుగా కే.సుదర్శన్ గౌడ్

**యువత అధ్యక్షులుగా దాసరి రాకేష్**



మంచిర్యాల బ్యూరో/రామకృష్ణాపూర్ ,నవంబరు13,(అక్షరం న్యూస్): జిల్లా కేంద్రంలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ పట్టణ నూతన అధ్యక్షులుగా సీనియర్ నాయకులు,ప్రస్తుత మున్సిపాలిటీ కో-ఆప్షన్ సభ్యులు,మాజీ జడ్పీటీసీ కంబగోని సుదర్శన్ గౌడ్ ను సోమవారం ఆ పార్టీ బిఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బాల్కసుమన్ నియమించారు.అలాగే పట్టణ మున్సిపాలిటీ యువజన విభాగం నూతన అధ్యక్షులుగా దాసరి రాకేష్ ను ఆరోజు నియమించడం జరిగింది.ఆ సందర్భంగా ఆ ఇద్దరికీ బాల్కసుమన్ శుభాకాంక్షలు తెలిపారు.ఆ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ ఇంచార్జి గాండ్ల సమ్మయ్య గారు,మున్సిపల్ వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి,కౌన్సిలర్లు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బుడుబుక్కల కేటీఆర్ మాటలు నమ్మద్దు...!

- **కాంగ్రెస్,సిపిఐ లతోనే ప్రజాస్వామిక తెలంగాణ సాధ్యం.**
- **ఆదికి సిపిఐ సంపూర్ణ మద్దతు.**



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 13 (అక్షరం న్యూస్):రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రహదారిలో మహాలింగేశ్వర ఫంక్షన్ హాల్లో కరీంనగర్ ,రాజన్న సిరిసిల్ల జిల్లా, పెద్దపల్లి, జగిత్యాల, జిల్లాల సిపిఐ కార్యదర్శులతో సోమవారం ప్రత్యేక సమావేశం జరిగింది.వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆది శ్రీనివాస్ తమ పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతూ విజయానికి కృషి చేస్తామన్నారు.ఈ సందర్భంగా సిపిఐ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఆది శ్రీనివాస్ విజయం కోసం సమావేశాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో జీవితాలు మారుతాయని కలలు కన్న యువతకు సీఎం కేసీఆర్ అన్యాయం చేశారు. టీఎస్పీఎస్సీ వైఫల్యం అవినీతి ప్రభుత్వం వల్ల ప్రవళిక ఆత్మహత్య చేసుకుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం యువత భవిష్యత్తు నాశనం చేస్తూ.. ఊరూరా బెల్ట్ షాప్‌లు పెట్టి మద్యానికి బానిసలుగా మార్చిందాన్నారు. బుడుబుక్కల కేటీఆర్ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని పిలుపునిచ్చారు. ప్రలాభాలకు లొంగకుండా నిత్యమైన కళ్ళ ముందు ఉండే ఆది శ్రీనివాసుని గెలిపించుకోవాలని.. అందుకు తగ్గట్టుగా ప్రణాళికలను సిద్ధం చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.అవినీతి అరాచక నియంత కేసీఅర్ ప్రభుత్వాన్ని గద్ద దించడానికి అందరం వేగం కావాలని పిలుపునిచ్చారుకరీంనగర్ సి పి ఐ జిల్లా సెక్రెటరీ మర్రి వెంకటస్వామి, జగిత్యాల జిల్లా సెక్రెటరీ పెన్నా సురేష్, పెద్దపెల్లి జిల్లా సెక్రెటరీ తాంద్ర ఆనందం, రాజన్న సిరిసిల్ల జిల్లా సెక్రెటరీ గుంటి వేణు, వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ కడారి రాములు, కోనరావుపేట మండల కార్యదర్శి జాన్సన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ నాయకులు పుల్కం రాజు కూరగాయల శ్రీశైలం, కనికరపు రాకేష్, అరుణ్ తేజ చారి, తుమ్ మధు, వేములవాడ పట్టణ కార్యదర్శి ఎల్లా దేవరాజు, కార్యదర్శి శీలం నర్సయ్య, దేవయ్య, శాంతా తదితరులు ఉన్నారు.

## అక్రమ మద్యం రవాణా చేస్తే సమాచారం ఇవ్వండి..

ఎన్నికల నోటిఫికేషన్ రోజు నుండి 202 కేసులు నమోదు.

జిల్లా ఎక్సైజ్ అధికారి ఫయాజుద్దిన్.



నాగర్ కర్నూల్ నవంబర్ 13(అక్షరం న్యూస్)అక్రమ మద్యం రవాణా చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని జిల్లా ఎక్సైజ్ అధికారి ఫయాజుద్దిన్ తెలిపారు.ఎన్నికల కోడ్ వచ్చిన నాటి నుండి సోమవారం వరకు ఎక్సైజ్ కేసుల వివరాలు.మొత్తం గుడుంబా కేసులు 202సారా స్వాధీనం 1605 లీటర్లు,బెల్లం ఊట ధ్వంసం 87 వేల 240 లీటర్లు,బెల్లం 31 వేల 474 కిలోలు..బైండోవర్లు 156.బెల్ట్ కేసులు 104మద్యం స్వాధీనం 1030 లీటర్లువాహనాల స్వాధీనం 21మొత్తం అరెస్టులు .190.ఎక్సైజ్ శాఖ జిల్లా కంట్రోల్ రూం నంబర్ 9391151946టోల్ ఫ్రీ నెంబర్ 1809-425-2523 ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లాలో ఎవరైనా మద్యం అక్రమ రవాణాపై సమాచారం ఇవ్వదలచిన వారు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ఫయాజుద్దీన్ తెలిపారు

## ఓటు హక్కు కల్గిన ప్రతి పౌరుడు తప్పక ఓటు వెయ్యాలి...

**జిల్లా ఎన్నికల అధికారి పి.ఉదయ్ కుమార్ పిలుపు .**

నాగర్ కర్నూలు నవంబర్ 13(అక్షరం న్యూస్ )

నాగర్ కర్నూలు జిల్లాలో నాగర్ కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాలకు నవంబర్ 30వ తేదీన జరిగే అసెంబ్లీ పోలింగ్ రోజున ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు వేయాలని జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి పి ఉదయ్ కుమార్ పిలుపునిచ్చారు. స్వీప్ యాక్టివిటీ -2023 లో భాగంగా సోమవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో “నేను తప్పనిసరిగా ఓటు వేస్తాను” అనే గోడ పత్రికను ఆవిష్కరించారు. అదేవిధంగా ఓటర్ గైడ్ అనే చిన్న పుస్తకాన్ని సైతం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లాలోని నాగర్ కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాల్లో నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో ప్రతి ఒక ఓటరు తన ఓటును తప్పనిసరిగా వేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశం మాత్రమే నిలబడిందని, ప్రజాస్వామ్యం నిలబడాలంటే ప్రతి ఓటరు తన ఓటును తప్పనిసరిగా వేయాలని అదేవిధంగా ఎలాంటి ప్రలోభాలకు ఆశపడకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తనకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసుకోవాలని సూచించారు.ఓటరు తన ఓటును ఈ.వి.యం ద్వారా ఏ విధంగా ఓటు వేయాలి, ఏమైనా సమస్యలు ఉంటే ఎవరికి ఫిర్యాదు చేయాలి ఎలా ఫిర్యాదు చేయాలి అనే కరదీపికను సైతం కలెక్టర్ తన చేతుల మీదుగా ఆవిష్కరించారు. గోడపత్రికను, కరదీపిక ను 3 నియోజకవర్గంల్లో ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించే విధంగా పంచటం జరుగుతుందని తెలియజేశారు. స్వీప్ నోడల్ అధికారి పి కృష్ణ, ఎన్నికల మేనేజ్మెంట్ నోడల్ అధికారి కార్తీక్ కుమార్, సహాయ అదికారి లక్ష్మణ్ నాయక్, యం.సి.యం.సి. సిబ్బంది ఏపీఆర్ఓ తిరుపతయ్య, పాషా, సి.సెక్షన్ డిటి బాల్రాజ్, ఈ.డి.యం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారాలకు వినియోగించే వాహనాలకు సంబంధించిన అన్ని రకాల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి

**జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు భేరా రామ్ చౌదరి.**



నాగర్ కర్నూల్ నవంబర్ 13(అక్షరం న్యూస్)

అనుమతి లేకుండా ఫ్లెక్సీలు, మైకుల ను ప్రచార వాహనాలకు వినియోగిస్తే చర్యలు తప్పవని జిల్లా లోని81 నాగర్‌కర్నూల్, 82 అచ్చంపేట, 85 కొల్లాపూర్‌లోని అన్ని నియోజకవర్గాల పోటీలో ఉన్న అభ్యర్థులందరూ సమావేశాలు, ప్రచార వాహనాలు, లౌడ్‌స్పీకర్లు మరియు సోషల్ మీడియాలో ప్రచారంతో పాటు ఇతర అన్ని రకాల ప్రచారం కోసం సంబంధిత రిటర్నింగ్ అధికారుల నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు భేరా రామ్ చౌదరి అభ్యర్థులకు స్పష్టం చేశారు.

ప్రచారానికి వినియోగించే వాహనాలు, వినియోగించే సామాగ్రికి తగిన అధికారుల నుండి సరైన అనుమతి పొందకుండా వినియోగిస్తే ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951 మరియు ఇతర యాక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలకు బాధ్యత వహిస్తారని ఆయన సూచించారు. జిల్లా యంత్రాంగంతో ప్రచారానికి అనుమతి లేని ఏదైనా వాహనం, ప్రచారానికి ఉపయోగించినట్లు గుర్తించబడితే, అది అనధికార ప్రచారంగా పరిగణించబడుతుందన్నారు. ఇంకా, లౌడ్ స్పీకర్లను అమర్చడంతో సహా వాహనాల బాహ్య మార్పు, మోటార్ వాహన చట్టం యొక్క నిబంధనలకు లోబడి ఉండాలన్నారు. అటువంటి వాహనాన్ని అవసరమైన అనుమతి పొందిన తర్వాత మాత్రమే ప్రచారానికి వినియోగించుకునే నందుకు అభ్యర్థులు ఉపయోగించవచ్చున్నారు.జిల్లాలో వివిధ ప్రాంతాలలో ఆయన సోమవారం వివిధ పార్టీల ప్రచారానికి వినియోగించే వాహనాల అనుమతులను తనిఖీ చేసిన సందర్భంగా ఆయన అభ్యర్థులకు పత్రికా ప్రకటన ద్వారా ఎన్నికల నియమ నిబంధనల సూచనలు తెలియజేశారు.

## ఎంపీ నామ నాగేశ్వరరావు అవిరళ కృషి

- **స్థానిక నాయకత్వం సహకారంతో సీఎం సభ విజయవంతం..**
- **దీపావళి పండుగను సైతం పక్కకు పెట్టి, సమన్వయ పర్చిన ఎంపీ నామ..**
- **పార్టీ స్థానిక నాయకత్వానికి, పార్టీ శ్రేణులకు నామ కృతజ్ఞతలు..**
- **ఇదే స్ఫూర్తితో పని చేసి మెచ్చా నాగేశ్వరరావును భారీ మెజార్టీతో గెలిపించాలి...**
- **బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు**

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 13 (అక్షరంన్యూస్)



బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు అవిరళ కృషి, నిత్య పర్యవేక్షణ, స్థానిక నాయకత్వం, ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, ఎన్నికల ఇంచార్జి ఉప్పల వెంకటరమణ సంపూర్ణ సహకారంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీఎం కేసీఆర్ రెండో విడత ప్రజా ఆశీర్వాద సభ అద్భుతంగా విజయవంతమైంది. దీపావళి పండుగైనప్పటికీ నామ రేయింబవళ్లు స్థానిక నాయకత్వానికి, ఎమ్మెల్యే కి ఫోన్లు చేసి, వారిని సమన్వయపర్చి, సభకు సమాయత్తం చేయడం జరిగింది. అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి మండలాల నాయకులు, పార్టీ శ్రేణులు నామకు పూర్తి సహకారాన్ని అందించాయి.ఎంపీ నామ పండుగను సైతం పక్కకు పెట్టి, సీఎం సభ విజయవంతమే ఏకైక లక్ష్యంగా పని చేయడం గమనార్హం. ఎక్కడా చిన్న పొరపాటుకు కూడా ఆస్కారం లేకుండా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసి, జనసమీకరణ చేయడం విశేషం. సీఎం కేసీఆర్ ఆదేశాలతో ఎంపీ నామ నాగేశ్వరరావు అశ్వారావుపేట ప్రజా ఆశీర్వాద సభ విజయవంతానికి మొదటి నుంచి శ్రమించారు.సభా వేదిక ఏర్పాటు, జన సమీకరణ, తదితర విషయాల్లో ఎంపీ నామ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, స్థానిక నాయకత్వాన్ని సమైక్యం చేశారు. ఎంపీ నామ నాగేశ్వరరావు పడ్డ శ్రమ, కృషి సభ విజయవంతంలో స్పష్టంగా కనిపించింది. నామ కృషిని స్థానిక , రాష్ట్ర నాయకత్వం ప్రశంచించింది..నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, స్థానిక నాయకత్వం కృషితో సోమవారం జరిగిన సీఎం దమ్మపేట సభకు జనం, పార్టీ శ్రేణులు తండోపతండాలుగా గుంపులు గుంపులుగా తరలిరావడం జరిగింది.సభ విజయవంతానికి శ్రమించిన, సహకరించిన స్థానిక ఎమ్మెల్యే, నాయకత్వం, పార్టీ శ్రేణులకు ఎంపీ నామ నాగేశ్వరరావు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఇదే స్ఫూర్తితో పని చేసి, మెచ్చా నాగేశ్వరరావు ను బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించాలని నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.

## బిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దు...

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మురళి నాయక్...**

మహబూబాబాద్/కేసముద్రం/నవంబర్ 13/అక్షరం న్యూస్:-బిఆర్ఎస్ నాయకుల మాటలను నమ్మి మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మురళి నాయక్ అన్నారు.సోమవారం నాడు మండలంలోని సబ్ స్టేషన్,దన్నసరి,ఉప్పరపల్లి,అర్పణపల్లి,కాట్రపల్లి భవాని గడ్డ తండాలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెల 2500,గ్యాస్ సిలిండర్ ధర 500 రూ!లకే ఇస్తామని తెలిపారు.మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం,రైతు భరోసా పథకం కింద ప్రతి ఏటా ఎకరానికి 15వేల రూపాయలు,వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12000,వరి పంటకు 500 రూపాయలు,ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలంతో పాటు ఐదు లక్షలు,యువ వికాసం పథకం క్రింద విద్యార్థులకు 5 లక్షలు,విద్యా భరోసా చేయూత పథకం క్రింద నెలకు పింఛను 4000,పదిలక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా,గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు,ఈ పథకాలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజులలో అమలు చేస్తామని చెప్పారు.గతంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీకి రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చి కానుకగా ఇవ్వాలన్నారు.తనను ప్రజలు ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. బిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు.మండలంలో ఎవరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,దళిత బంధు,పెన్షన్లు,రేషన్ కార్డులు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో తనని గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో దస్రునాయక్,అంబటి మహేందర్ రెడ్డి,అల్లం నాగేశ్వరరావు,బండారు వెంకన్న,పోలెపాక నాగరాజు,బండారు దయాకర్,ముదిగిరి సాంబయ్య,సురేష్, వెంకన్న,నూకల వెంకన్న, తండ సంపత్ తదితరులు పాల్గొన్నారు....

## వైరా మున్సిపాలిటీ 13 వార్డు లో బీఆర్ యస్ ప్రచారం...

ఖమ్మం/ వైరా నవంబర్ 13 (అక్షరంన్యూస్)



వైరా మున్సిపాలిటీ పరిధిలోని 13 వ వార్డులో మున్సిపల్ చైర్మన్ మలపాటి సీతారాముల ఆధ్వర్యంలో ఇంటింటికి బిఆర్ఎస్ ప్రచారం ముమ్మరంగ కొనసాగింది. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్ళిన బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు శ్రేణులు కేసీఆర్ మేనిఫెస్టోని చూపిస్తూ సంక్షేమ పథకాల గురించి వివరించారు .వైరా నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలన్న కేసీఆర్ సంక్షేమలు కొనసాగాలన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బాణోత్ మదన్ లాల్ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. బీఆర్ యస్ పట్టణ అధ్యక్షుడు ,మద్దెల రవి,ముళ్ళపాటి సీత రాములు, దిశ కమిటీ సభ్యులు కట్టా క్రిష్ణార్జున రావు, వనమా విశ్వేశరావు,కాపా మురళి క్రిష్ణ, మాదినేని రామానారయణ,మిట్టపల్లి సత్యం బాబు,ముళ్ళపాటి రాంగ రావు,,మేదరమెట్ల శ్రీనివాస్ రావు, ఏదునురి శ్రీనివాస్ రావు,మాదినేని ప్రసాద్ ,ముల దుర్గా ప్రసాద్,దాసరి శ్రీనివాస్ రావు,మణీదిప్ పుప్పల అనంతరమయ్య,ఏలురి నరసింహారావు,మంచికంటి అప్పారావు,మాదినేని లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## వైరా మున్సిపాలిటీ 2 వార్డు లో 30 కుటుంబాలు బీఆర్ యస్ లో చేరిక..

- **కండవ కప్పి పార్టీలోకి ఆహ్వానిన మదన లాల్..**
- **ఆశీర్వదించి నన్ను గెలిపించండి... మదన్ లాల్**



ఖమ్మం/ వైరా నవంబర్ 13 (అక్షరంన్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలో 2 వార్డు లో బత్తుల చిన్ని, ఓర్సు పుల్లమ్మ,,గడదాసు స్వాతి. ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కి చెందిన 30 కుటుంబాలు సోమవారం వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ సమక్షంలో బీఆర్ యస్ పార్టీ లో చేరారు.ఈ సందర్భంగా బాణోత్ మదన్ లాల్ వారికి పార్టీ కండవ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మదన్ లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పెద్ద ఎత్తున పింఛన్ లు పెంచి అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ మరల రాష్ట్రంలో ముఖ్యమంత్రి కావాలి అని ప్రజలు కోరుకుంటున్నారు. కేసీఆర్ వస్తే కేసీఆర్ బీమ ప్రతి ఇంటికి దీమా 5 లక్షలు,అన్నపూర్ణ పథకం ద్వారా అందరికీ సన్న బియ్యం,అసర పెన్షన్,రైతు బందు 16000 పెంపు,నియోజకవర్గానికి ఒక గురుకులం ఏర్పాటు,15 లక్షలు తో ఆరోగ్య రక్ష,మహిళలకు సౌభాగ్య లక్ష్మి ద్వారా ప్రతి నెల 3000, గ్యాస్ సిలిండర్ 400, మహిళ సమాఖ్యలకు సొంత భవనాలు ఇవ్వాడం జరుగుతుంది.మంచి మనసుతో మీరు మమ్మల్ని ఆశీర్వాదించి కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలి అని మదన్ లాల్ అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ యస్ పట్టణ అధ్యక్షుడు మద్దెల రవి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీత రాములు, దిశ కమిటీ సభ్యులు కట్టా క్రిష్ణార్జున రావు,వర్తక సంఘం అధ్యక్షుడు కౌన్సిలర్ వనమా విశ్వేశరావు,బీఆర్ యస్ జిల్లా నాయకులు డాక్టర్ కాపా మురళి క్రిష్ణా, మాదినేని రామానారయణ,రామలయం చైర్మన్ మిట్టపల్లి సత్యం బాబు, మేదరమెట్ల శ్రీనివాస్ రావు, ఏదునురి శ్రీనివాస్ రావు,మాదినేని ప్రసాద్ బాణోత్ సక్కుబాయి,బిబా సాహెబ్,దోంతేబోయన వెంకటేశ్వర్లు,దోంతేబోయన గోపి,అదురి ప్రేమ్, వల్లేపు రాము,వేముల రవి,బత్తుల లింగరావు,దేవల్ల శ్రీను,సైదులు,ముల దుర్గా ప్రసాద్, బత్తుల వెంకటేష్,వజినేపల్లి చక్రవర్తి, గుగులోత్ శివ మాచర్ల శంకర్,గుజ్జర్లపుడి దేవ రాజు, దాసరి శ్రీనివాస్ రావు, పుప్పల అనంతరమయ్య,ఏలురి నరసింహారావు, మంచికంటి అప్పారావు,మాదినేని లక్ష్మణ్, యంద్రతి గోపాలరావు, సోమవారం వల్లేపు రాము,వాంకుడోత్ విరన్న ,మాడుపల్లి క్రిష్ణ, నల్లగొండ నాని, ముదిగొండ పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే ప్రజా సంక్షేమం...

**- ఇంటింటి ప్రచారంలో రావుల మురళి...**



మంహబూబాబాద్/కేసముద్రం/ నవంబర్13/అక్షరం న్యూస్:-తెలంగాణ రాష్ట్రంలో కొనసాగిన బిఆర్ఎస్ దుర్మార్గపు పాలనను ప్రజలు అంతం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రజా సంక్షేమం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రావుల మురళి అన్నారు.ఆదివారం నాడు పట్టణకేంద్రంలో రావుల మురళి,యువ నాయకులు తరాల వీరేష్ ఆధ్వర్యంలో ఆరు గ్యారంటీలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నీళ్లు,నిధులు నియామకాల కోసం అమరుల సాక్షిగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలను బిఆర్ఎస్ ప్రభుత్వం దగా చేస్తూ ఆర్థిక భారాన్ని ప్రజలపై మోపిందని ఆవేదన వ్యక్తం చేశారు.కేసీఆర్ సబండ వర్గాల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని,తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్తోనే ప్రజా సంక్షేమం నెరవేరుతుందన్నారు.బడుగు బలహీన వర్గాల అభివృద్ధి జరుగుతుందని,అమరులు కలలు కన్న తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే కనబడుతుందన్నారు.ప్రజలందరూ ఏకమై కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.బిఆర్ఎస్ కు ఓటు వేస్తే దొరల పాలనలలో మరో శ్రీలంకగా తెలంగాణ ఆవిర్భవిస్తుందని తెలిపారు.నిరుద్యోగులను,ప్రజలను ఇబ్బంది పెట్టిన టిఆర్ఎస్కు రానున్న అసెంబ్లీ ఎన్నికలలో అందరూ బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## తెలంగాణ ప్రజాకవి కాళోజీకి ఘన నివాళులు



రాజన్న సిరిసిల్ల జిల్లా/ ఎల్లారెడ్డిపేట/ అక్షరం న్యూస్/ సెప్టెంబర్ :13

తెలంగాణ ప్రజాకవి కాళోజీ నారాయణరావు 21 వ వర్ధంతి సందర్భంగా కాళోజీకి ఘన నివాళులు అర్పించారు. యెల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవాపథకం సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో ప్రజాకవి కాళోజీ వర్ధంతి సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలాలంకరణ చేసి నివాళులు అర్పించారు. జాతీయ సేవాపథకం ప్రోగ్రామ్ అధికారి ,రచయిత వాసరవేణి పర్శరాములు మాట్లాడుతూప్రజాకవి కాళోజీ నారాయణరావు ప్రజాసమస్యలే ఇతివృత్తంగా కవిత్వం రచించారని పేర్కొన్నారు. తెలంగాణకోసం నిరంతరం తపించారనీ గొప్ప సాహితీవేత్త అని వారు కొనియాడారు. కాళోజీ నాగొడవ, జీవనగీతిక , అణాకథలు, నా భారతదేశయాత్ర, బాపు! బాపు! బాపు! గ్రంథలాంటివి రచించారన్నారు. శాసనమండలి సభ్యులుగా , తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులుగా, రాష్ట్రసాహిత్య అకాడమీ సభ్యులుగా సేవలందించారని కొనియాడారు. పద్మవిభూషణ్ పురస్కారంతోపాటు గాడిచెర్ల ఫౌండేషన్ అవార్డు, రామినేని అవార్డు, గురజాడ అవార్డు లభించాయని శ్లాఘించారు. కాకతీయ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ అందించిందన్నారు. కాళోజీ అన్యాయం ఎదిరిస్తే నాగొడవకు సంతృప్తి- అన్యాయాన్ని ఎదిరించినవాడు నాకు ఆరాధ్యుడనీ తెలిపారని చెప్పారు. అలాగే జయప్రకాష్ నారాయణ గురించి పుటుకనీది చావు నీది, బతుకంతా దేశానిది అని రాసిన ఘనత కాళోజికే దక్కించుకుంది న్నారు. నిరంతరం తెలంగాణకోసం పరితపించిన గొప్ప వ్యక్తి అని విద్యార్థులు, యువత కాళోజీని స్ఫూర్తిగా తీసుకోవాలని పరశురాం కోరారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ క్యాతం సత్యనారాయణ, మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, నీరటి విష్ణు ప్రసాద్, ఆర్ గీత, చిలుక ప్రవళిక, కొడిముంజ సాగర్, అగోలం గౌతమి బోధనేతర సిబ్బంది కె.దేవేందర్, ఎం.డి తాజోద్దీన్ , లక్ష్మి, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## నిత్యం ప్రజాసమస్యలపై పోరాడే నన్ను ప్రజలు ఆశీర్వదించండి..

- సిపిఎం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి యర్రా.శ్రీకాంత్.
- ఖమ్మంలో ప్రశ్నించే గొంతుక సీపీఎంకే ఒట్టేయండి..
- సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రమ్ పిలుపు..
- ఖమ్మంలో కూరగాయల మెయిన్ మార్కెట్ లో,రోటరినగర్, టేకులపల్లి ప్రాంతాలలో
- సీపీఎం అభ్యర్థి విస్తృతంగా ప్రచారం, పూలమాలలతో ఘన స్వాగతం..



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 13 (అక్షరంన్యూస్)

ఖమ్మంలో నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే నన్ను ఓటువేసి ప్రజలంతా ఆశీర్వదించాలని సీపీఎం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి యర్రా శ్రీకాంత్ కోరారు.ఖమ్మంలో ప్రశ్నించే గొంతుక సీపీఎంకే ఒట్టేయండి అన్ని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రమ్ పిలుపునిచ్చారు.ఖమ్మం స్థానిక బైపాస్ రోడ్డులోని మెయిన్ కూరగాయల మార్కెట్ లో సీపీఎం టూ టౌన్, ఖానాపురం హవేలీ మండల కమిటీల ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరిగింది. సీపీఎం అభ్యర్థి యర్రా.శ్రీకాంత్ గారికి మార్కెట్ లో ఉన్న సీపీఎం నాయకులు,కార్యకర్తలు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా యర్రా.శ్రీకాంత్ మాట్లాడుతూ ఖమ్మంలో రెండు కార్పొరేట్ శక్తులు ఎన్నికలలో డబ్బుతో గెలవాలని చూస్తున్నారని, వారు ఎప్పుడైన ప్రజా సమస్యలపై పోరాడేరా అన్ని ప్రజలు ఆలోచించి నిత్యం ప్రజల కోసం కార్మికుల కోసం పనిచేస్తున్న నన్ను గెలిపించాలని కోరారు.నేను సామాన్యుడిని అన్ని గత 35 సంవత్సరాలుగా కార్మిక ఉద్యమంలో వారి సమస్యలపై పోరాడుతూ,ఎప్పుడు ఎవరికి ఏ సమస్య వచ్చినా నేను మీకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు.గత నలభై ఐదు సంవత్సరాల నుంచి సిపిఎం పార్టీలో ఉంటూనే అనేక పోరాటాలు ప్రజల సమస్యల కోసం కృషి చేశానని తెలిపారు.అందుకనే ఈ ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థిగా నేను పోటీ చేస్తున్నానని, నన్ను గెలిపిస్తే అసెంబ్లీ వేదికగా ప్రజా సమస్యలపై పోరాడుతానని,కావున మీరందరూ నాకు ఓట్లు వేసి గెలిపించగలరని ప్రజలను కోరారు.ఖమ్మంలో ప్రశ్నించే గొంతుక సీపీఎంకే ఒట్టేయండి అన్ని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల.సుదర్శన్,హవేలీ మండల కార్యదర్శి దొంగల.తిరుపతిరావు,

ఆయా మండలాల నాయకులు పిన్నిటి. రమ్య, సత్తెనపల్లి. శ్రీను, అమరావతి, నర్రా.రమేష్, జే.వెంకన్నబాబు, భూక్యా. ఉపేందర్ నాయక్, యమ్.డి.గౌస్,సి.యచ్. భద్రం, షేక్. హుస్సేన్, పకిర్ సాబ్,బి.ముత్తయ్య, వీరప్ప, స్వామి, లక్ష్మయ్య, గుమ్మడి. బిక్షం,నరపోగు. నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, తిప్పతి.నర్సింహా, నెలుట్ల.వెంకన్న, పోతురాజు. వెంకటి, జెట్ల.ఆనందరావు, తోట.నాగరాజు, కుర్రి.వెంకటస్వామి,పెద్ది.నగయ్య,దనియకుల.నాగేశ్వరరావు, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ దయాదినోత్సవంతో 200-మందికి అన్నదానం

**ఈదర స్వప్న జన్మదినోత్సవంతో సేవలు**



మంచిర్యాలబ్యూరో,నవంబరు13,(అక్షరం న్యూస్): నవంబరు-13"ప్రపంచ దయా దినోత్సవం (వరల్డ్ కిడ్నెస్ డే)పురస్కరించుకొని లైన్స్ క్లబ్ మంచిర్యాల స్వర్ణోత్సవ సంబరాల్లో ప్రారంభమైన "నిత్యాన్న ప్రసాద"కార్యక్రమం సోమవారంతో 16వ రోజుకు చేరింది.ఆ నేపథ్యంలోనే సీనియర్ లయన్ మెంబర్ ఎం.రామాంజనేయులు యొక్క కూతురు ఈదర స్వప్న బర్త్ డే సందర్భంగా ఆరోజు మాతా శిశు కేంద్రంలో 200 మందికి నిత్య అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.దాంతో నిర్వాహకులు మాట్లాడుతూ..ఆ కార్యక్రమాన్ని లైన్స్ క్లబ్ సభ్యులు ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందని అన్ని వర్గాల ప్రజలు తప్పకుండా సహాయ సహకారాలు అందించస్లని విజ్ఞప్తి చేసారు.ఆ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ ఏ బాలాజీ,కార్యదర్శి పి వెంకటేశ్వర్లు,సీనియర్ లైన్ మెంబర్స్ లయన్ రామాంజనేయులు,లయన్ వి మధుసూదన్ రెడ్డి,లయన్ ఎస్ సూర్యనారాయణ,లయన్ కె భాస్కర్ రెడ్డి,లయన్ చందూరి మహేందర్,లయన్ కొత్త సురేందర్,లయన్ గుండా శ్రీనివాస్,లయన్ ఎస్ నాగేందర్,లైన్ వెంకటేశ్వర్లు,సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,చందు,తదితరులు పాల్గొన్నారు.

## యాదవ కురుమలకు గొర్రెలు ఇప్పిస్తానన్న పొంగులేటి శీనన్నకు..

**ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న...యాదవ కురుమలకు ప్రత్యేక కృతజ్ఞ తలు పొంగులేటి ప్రధాన అనుచరుడు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్**



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 13 (అక్షరంన్యూస్)

యాదవ కురుమలకు గొర్రెలు ఇప్పిస్తానని ప్రకటన చేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పొంగులేటి శ్రీనన్న చేసిన ప్రకటనపై సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 1,20,000 మందికిపైగా డీడీలు కట్టి ఎదురుచూస్తున్న యాదవ కురుమలకు అధికారం చేపట్టిన 90 రోజులు లోపు గొర్రెలు ఇప్పిస్తానని ప్రకటించిన పొంగులేటి శ్రీనన్నకు, కూసుమంచిలో జరిగిన పాలేరు నియోజకవర్గం స్థాయి యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న యాదవ కురుమ బంధువులకు, జిల్లా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గొర్రెలు లేకుండా దళిత బంధులాగా నేరుగా అకౌంట్లోకి నగదు బదిలీ చేయాలని, ఎన్సీడీసీ రుణాలు మాఫీ చేయాలని, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరికి 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇప్పించాలని, నియోజకవర్గ స్థాయిలో గొర్రెల మార్కెట్ యార్డ్ నిర్మించాలని, యాదవ కురుమల కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, పలు డిమాండ్లను పరిష్కరిస్తామని పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ, రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని, యాదవ కురుమలంతా ఐక్యంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి గెలిపించాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎర్రబోయిన వీరభద్రం, బమ్మిడి శ్రీనివాస్, గడ్డం గంగయ్య లోడిగ వెంకటరమణ, బాలిన శ్రీశైలం పల్లె బోయిన శ్రీనివాస్ , బారి సురేష్ బుర్ర ప్రవీణ్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో జర్నలిస్ట్ పాత్ర కీలకం

ఎంపీపీ మేకల వరలక్ష్మి



జనగామ జిల్లా/రఘునాథపల్లి, /( అక్షరం న్యూస్)నవంబర్ 13:

నిత్యం సమాజంలో జరుగుతున్న మంచి చెడులను ప్రజలకు తెలియజేయుటలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్ అన్నారు. రఘునాథపల్లి మండల నూతన ప్రెస్ క్లబ్ కార్యాలయంను ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశానికి క్లబ్ అధ్యక్షుడు మేకల రవీందర్ అధ్యక్ష వహించగా ఆమె మాట్లాడుతూ అన్ని కష్టనష్టాలకు ఓర్చుకొని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యక్రమాలతో పాటు క్రైమ్, ఆక్సిడెంట్ వార్తలు కవర్ చేసి దానిని ఒక వార్తగా మలిచి ప్రజలకు చేరవేసే సిరా చుక్క లక్ష మెదళ్ల కదలిక అలాంటిదని అన్నారు. ప్రెస్ క్లబ్ రఘునాథపల్లి మండలంలోని 36గ్రామ పంచాయతీలకు సమాచార వేదిక లాంటిదని అన్నారు. సర్పంచ్ ల ఫోరం జిల్లా అధ్యక్షులు పోకల శివకుమార్, వెల్ది గ్రామ సర్పంచ్ కొయ్యడ మల్లేష్, స్థానిక ఎంపీటీసీ పేర్నె ఉషా రవి,ఐజెయూ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి సురిగెల బిక్షపతి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, గాదె మహేందర్ రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు బొక్క రామచంద్రం, యువజన కాంగ్రెస్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు నీలం యువరాజ్, గాదె మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు బాషుమియా, క్లబ్ ప్రధాన కార్యదర్శి బంద రవీందర్, కోశాధికారి సుంకరి శ్రీనివాస్, ఐజెయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ దస్తగీర్, జిల్లా కార్యవర్గ సభ్యులు రాసమల్ల రాజు, సీనియర్ పాత్రికేయులు కొలుపుల రవి, మోదుగు శ్రీనివాస్, కందుల అనిల్, చిట్యాల స్వామి, రాసమల్ల మల్లేష్, బొల్లం రంజిత్, రాసమల్ల యాకస్వామి, దుబ్బాక అజిత్ గౌడ్, చేర్కు జగన్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి 25 కిలోల బియ్యం వితరణ..



ఖమ్మం/వైరా నవంబర్ 13 (అక్షరంన్యూస్)

పండగ వేల అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అర్ధాకలితో ఎవరు ఉండరాదని ఆర్థికంగా వెనుకబడి కేవలం పింఛను డబ్బులతోనే జీవనం సాగిస్తున్న ముగ్గురు సభ్యులలో కుమారుడికి నరాల బలహీనత తల్లి వృద్ధాప్యం తో ఉన్న కేశ కోటేశ్వరి %ణ/శీ% కేశ నాగభూషణం కు వారి కుటుంబ పరిస్థితులు గమనించి లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో ఒక బస్తా బియ్యం వితరణ చేయడమైనది, అని లయన్స్ క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి లో నివాసం ఉంటున్న కేశ కోటేశ్వరి ఇంటి వద్ద లయన్స్ క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు,

కొల్లా రాంబాబు, కట్ల సురేష్, కొణతం రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి నిలయంలో ఘనంగా దీపావళి సంబరాలు..



ఖమ్మం/ వైరా నవంబర్ 13 (అక్షరంన్యూస్)

దీపావళి పండుగను పురస్కరించుకుని మానసిక వికలాంగుల శరణాలయం శాంతి నిలయం నందు మార్పు స్వచ్ఛంద అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత దీపావళి సంబరాలను ఘనంగా నిర్వహించారు. గుడిమెట్ల రజిత మానసిక వికలాంగ పిల్లలతో కలిసి క్రాకర్సు కాల్చుతూ వారికి ఆత్మవిశ్వాసాన్ని, ఆనందాన్ని కల్పించారు. అనంతరం అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుడిమెట్ల రజిత మాట్లాడుతూ శాంతి నిలయంలోని మానసిక వికలాంగుల మధ్య దీపావళి పండుగను జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని, మానవ సేవే మాధవ సేవగా భావిస్తూ పండుగలను అనాథలు, దివ్యంగులు మధ్య జరుపుకోవడం వలన వారుకూడా ఆనందంగా జీవిస్తారని, ప్రతి ఒక్కరి జీవితంలో కష్టసుఖాలు ఉంటాయని వాటిని అధిగమించి సమాజానికి ఉపయోగపడే విధంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుడిమెట్ల వెంకట రోషన్,

శాంతి నిలయం నిర్వాహకులు సిస్టర్స్ ఆల్ ఫీ, ప్రేమ, మేరి, రోసాలియా, విద్యార్థులు సోను, కావ్య, నాగమణి, మేఘన, అంబిక, వెంకటలక్ష్మి, అనూష తదితరులు పాల్గొన్నారు.

## మోడీకి వీడ్కోలు పలికిన బిజెపి నాయకులు ఆరుముల్ల పోశంకు సన్మానం



మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్, నవంబరు13,(అక్షరం న్యూస్): మాజీ రైల్వే బోర్డు మెంబర్ భారతీయ జనతా పార్టీ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,ఆసిఫాబాద్ జిల్లా ఇన్చార్జి ఆరుముళ్ళ పోశం హైదరాబాదులోని జింఖానా గ్రౌండ్స్ లో అనుగారిన వర్గాల విశ్వరూప మహాసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీని బేగంపేట విమానాశ్రయంలో వీడ్కోలు పలికారు.ఆ తరుణంలో ఆరుముల పోశం మంచిర్యాల జిల్లాలోని ఆయన సొంత నివాసం కాబడిన రామకృష్ణాపూర్ వచ్చిన సందర్భంగా సోమవారం ఆర్ ముళ్ళ పోషమును బిజెపి నాయకులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.ఆ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సోషల్ మీడియా మండల ఇన్చార్జి వేముల అశోక్,బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కోల శ్రీనివాస్,కళాధర్ రెడ్డి,పట్టణ జనరల్ సెక్రెటరీ మాస్ సత్యనారాయణ,బిసి జిల్లా ఉపాధ్యక్షులు ముద్దసాని శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.




## 46 వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన ఎన్టిపిసి రామగుండం...

**నేడు ఆవిర్భావ దినోత్సవం**

జ్యోతి నగర్ నవంబర్ 13 పెద్ద పల్లి జిల్లా అక్షర న్యూస్: దక్షణ భారతదేశానికి వెలుగులు అందించే కాంతిరేఖ ఎన్టిపిసి రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ ఆవిర్భవించి నేటికి 46 సంవత్సరాలు. 1978 నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా రామగుండం లో ఆనాటి ప్రధానమంత్రి మొరార్జీ దేశాయ్ 2100 మెగావట్ల సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణానికి పునాది రాయి వేశారు. దక్షిణ భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ తమిళనాడు కర్ణాటక కేరళ మహారాష్ట్ర రాష్ట్రాలకు విద్యుత్ అందించే లక్ష్యంతో ఈ పవర్ స్టేషన్ నిర్మించారు 200 మెగా వట్ల మూడు యూనిట్లు 500 మెగావట్ల మూడు యూనిట్లు నిర్మించాలని లక్ష్యంతో ప్రారంభించిన నిర్మాణం పనులు శరవేగంగా పూర్తయి 1983 నవంబర్లో మొదటి రెండు వందల మెగావాట్ల యూనిట్లో విధి ఉత్పత్తి జరిగింది 1989 కల్లా ఆరవ యూనిట్ కూడా విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించింది సింగరేణి బొగ్గు గనుల నుంచి నిత్యం 30 వేల టన్నుల కు పైగా బొగ్గు రవాణా జరుగుతుంది శ్రీరామ్ సాగర్ ప్రస్తుతం ఎల్లంపల్లి రిజర్వాయర్ నుంచి మూడు టీఎంసీల రిజర్వాయర్లోకి నీరు సరఫరా జరుగుతున్నది 1978 తర్వాత మళ్లీ 2004లో 500 మెగావాట్ల ఏడవ యూనిట్ నిర్మాణం పూర్తయింది. టౌన్షిప్ పక్కన గలశాలపల్లి రోడ్ లో 10 మెగావాట్ల సోలార్ పవర్ స్టేషన్ నిర్మించారు అనంతరం ఎన్టిపిసి రిజర్వాయర్లో 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ పవర్ స్టేషన్ నిర్మించి గత ఏడాది వాణిజ్య ఉత్పత్తి కార్యక్రమాలు ప్రారంభించారు మరో 70 మెగావట్ల ఫ్లోటింగ్ సోలార్ పవర్ స్టేషన్ నిర్మాణం కూడా చేపడుతున్నారు ఇందుకు సంబంధించిన టెండర్లు పూర్తయ్యాయి. ప్రస్తుతం టెంపరరీ టౌన్షిప్ ఉన్న స్థలంలో 50 మెగావాట్ల సాధారణ సోలార్ పవర్ స్టేషన్ నిర్మించడానికి కూడా టెండర్లు కేటాయించారు అంతేకాకుండా ఎన్టిపిసి వృధా చెత్తతో మరో రెండు మెగావాట్ల యూనిట్ నిర్మాణం కూడా చేపట్టడానికి నిర్ణయించారు ఎన్టిపిసి రామగుండం నిర్మాణం ప్రారంభించే సమయానికి ఈ ప్రాంతం ఒక నిర్జన ప్రదేశంగా ఉండేది. అప్పటికే సింగరేణి బొగ్గు గనుల తవ్వకం ప్రారంభమై ఉత్పత్తి జరుగుతోంది. బొగ్గు ఆధారంగా 1975లో రామగుండంలో కర్మాగారం నిర్మాణం ప్రారంభమైంది అదే సమయంలో ఎన్టిపిసి నిర్మాణం కూడా ప్రారంభం కావడంతో ఈ ప్రాంతం కార్మిక క్షేత్రంగా మారిపోయింది అన్ని రాష్ట్రాల ప్రజలు ఇక్కడ పనిచేయడంతో ఈ ప్రాంతం ఒక మాంచెస్టర్ ఆఫ్ ఇండియా గా మారిపోయింది. రామగుండం ఎన్టిపిసి లో ఆనాడు 2600 మంది ఉద్యోగులు 200 మంది అధికారులు పనిచేసేవారు కాలక్రమ నా ఉద్యోగుల భర్తీ ఆగిపోయింది ప్రైవేటీకరణ క్రమంగా జరగడంతో ప్రస్తుతం 3000 మంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారు ఉద్యోగుల సంఖ్య బాగా తగ్గిపోయి 2600 నుంచి 400కు పడిపోయింది. రామగుండం ఎన్టిపిసి అనేక ఉత్పత్తి రక్షణ లో అవార్డులు సాధించింది. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమాల కింద ప్రతి ఏటా కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ సమీప గ్రామ ప్రజలకు విద్య వైద్యంలో సహకార కార్యక్రమాలు చేపట్టింది ప్రతి ఏటా ఇరవై ఒక్కవేల మిలియన్ యూనిట్లకు పైగా విద్యుత్పత్తి చేస్తూ దక్షిణాది రాష్ట్రాలకు విద్యుత్ ప్రసార పంపిణీ చేస్తుంది ఐఎస్ఓ 14001 మొట్టమొదటి అవార్డు సాధించిన రామగుండం ఎన్టిపిసి పర్యావరణానికి పెద్ద పీట వేసింది వేలాది వృక్షాలు పెంచి ఈ ప్రాంత వాతావరణ సమతుల్యతకు దోహదపడింది ప్రస్తుతం రామగుండం ఎన్టిపిసి పక్కన తెలంగాణ రాష్ట్రం కోసం 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ రెండు యూనిట్లు పూర్తయ్యాయి. మరో మూడు ఎనిమిది వందల మెగావాట్ల యూనిట్ల నిర్మాణం ఇక్కడ జరగదు ఈ నిర్మాణాలు పూర్తయితే భారతదేశం లోనే అత్యధిక మెగావాట్ల సామర్థ్యం కలిగిన ప్రాంతంగా ప్రసిద్ధికి ఎక్కనున్నది. 2029 నాటికి ఈ ప్రాంతంలో ఎన్ టి పి సి 6950 మెగావాట్ల స్థాపిత సామర్థ్యానికి చేరుకొనున్నది. ఈ ప్రాంతం కార్బన్ మోనాక్సైడ్ విషవాయువులు తగ్గించడానికి ఫ్లూ గ్యాస్ డీసెల్ఫరైజేషన్ సిస్టం ఏర్పాటు చేసింది. 1978లో నిర్మించిన మొదటి దశ 200 మెగావాట్ల మూడుయూనిట్లు ఆధునికరణపూర్తిచేసుకుని ప్రస్తుతం సామర్థ్యానికి మించి విద్యుత్పత్తి చేస్తున్నాయి

## పాటను ఆవిష్కరణ చేసిన కడియం

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) నవంబర్ 13 :

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి మీద అభిమానంతో రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామానికి చెందిన గాయకుడు జీడికంటి శ్రీనివాస్ పాట రాసి పాడిన పాటను బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి చేతుల మీదుగా పాటను ఆవిష్కరించడం జరిగింది. ఈసందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో కవులు, కళాకారుల కృషి మరువలేనిదని అన్నారు. రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక గుర్తింపు తీసుకురావడం జరిగింది. మూడో సారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ గెలుపు కోసం కృషి చేయాలనీ అన్నారు. అలాగే హనుమకొండ తన నివాసంలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు మారుజోడు రాంబాబు మర్యాదపూర్వకము కలవడం జరిగింది. కార్యక్రమంలో మార్కెట్ మాజీ డైరెక్టర్ చెంచు రమేష్, మాజీ సర్పంచ్ పెద్దగొని ఉప్పలయ్య, వార్డు సభ్యులు పెద్దగొని రాజు, పెండ్లి భూపాల్, సీనియర్ నాయకులు రాసమల్ల కోమురయ్య, సింగపురం రవి తదితరులు పాల్గొనడం జరిగింది.

## వైరా 14వ వార్డులో ప్రచారం చేస్తున్న బూత్ కమిటీ సభ్యులు..

ఖమ్మం/వైరా నవంబర్ 13 (అక్షరంన్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలో 14వ వార్డులో కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ

కారు గుర్తుపై ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి భానోత్ మదన్ లాల్ ని అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏలూరి నరసింహారావు, ముదిగొండ పుల్లయ్య, భానోత్ కృష్ణ , ఆదూరి ప్రేమ్ కుమార్, వాంకుడోత్ వీరన్న గుగులోత్ శివ, మాచర్ల శంకర్ , దేవరపల్లి కాంతారావు, సొమ్లు, పాల్గొన్నారు.

## కారు పోవాలి.. చేయి రావాలి..

- ప్రజల సంతోషాన్ని నేను చూడాలి...!
- అందుబాటులో ఉండే ఆది శీనన్న ను భారీ మెజారిటీతో గెలిపించుకుందాం.
- పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్.
- వేములవాడ పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘ సమావేశంలో ఓటు అభ్యర్థించిన పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు.

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 13 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ భగవంతు నగర్ లో విశ్వబ్రాహ్మణ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అందుబాటులో ఉండే వ్యక్తి అది శీనన్నకు ఒక అవకాశం ఇచ్చి చేతి గుర్తుకు ఓటు వేయాలని పేరుపేరునా కోరడం జరుగుతుందని వారన్నారు. బీసీ బిడ్డ నాలుగు సార్లు ఓడిన ప్రజల మధ్యలో ఉంటూ ప్రజలకు సేవ చేసిన వ్యక్తి ఆది శ్రీనివాస్ ని ఒక్కసారి చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు ఒక్కసారి గమనిస్తే ఈ ప్రాంతానికి సంబంధం లేని వ్యక్తులు ఈ ప్రాంతానికి ఎలాంటి ఆపద సంపదలో రాని వ్యక్తులు ఇప్పుడు పోటీ చేస్తున్న వ్యక్తులు ఈ ప్రాంతం కాదు వీరు కరీంనగర్ హైదరాబాదులో ఉండే వ్యక్తులు ఇక్కడ పోటీ చేస్తున్నారు కాబట్టి మనకు ఆపద సంపదలో అందుబాటులో ఉండే వ్యక్తి ఆది శీనన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు పుల్కం రాజు, చిలక రమేష్ కనికరపు రాకేష్, బైరి సతీష్, అరుణ్ తేజ చారి, బోనాల శివ, ఎడ్ల కమలాకర్, ఎర్ర శ్రావణ్, గంగిశెట్టి మహేష్, మండే రాజు ఎడ్ల శ్రీను,మరియు విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609